Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 292 Issue No : 292 | బుధవారం Wednesday | సెప్టెంబర్ 9, 2026 9 SEPTEMBER 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## నష్టాల్లో కొనసాగుతున్న స్టాక్‌మార్కెట్

న్యూఢిల్లీ : స్టాక్ మార్కెట్ వరుసగా రెండవ రోజు నష్టాల్లో కొనసాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. ప్రస్తుత సెషన్‌లో సెన్సెక్స్ 450 పాయింట్లు క్షీణించి, రూ.75,676వద్ద కొనసాగుతుండగా, నిఫ్టీ రూ.23,657 వద్ద కొనసాగుతోంది. కేవలం రెండు సెషన్లలోనే సెన్సెక్స్ 800 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ కూడా ఒక్కశాతం నష్టపోయింది.

2 లో



## ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే కఠిన చర్యలు..

- వాణిజ్యంపై నిషేధం
- వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై యూకే వాణిజ్య నిషేధం
- పాలస్తీనియన్లపై జాతి నిర్మూలన జరుగుతోందన్న బ్రిటన్ విదేశాంగ మంత్రి
- యూకే నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా మద్దతు.. పలు యూరప్ దేశాలూ ఇదే బాటలో
- నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఇజ్రాయెల్, అమెరికా

2 లో



## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్


- ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు పడిపోతాయన్న ట్రంప్
- గ్యాలన్ పెట్రోల్ ధర 2 డాలర్ల కంటే తక్కువకు వస్తుందని జోస్యం
- ట్రూత్ సోషల్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన అధ్యక్షుడు
- ఇరాన్ ఇంధన వనరులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ హెచ్చరిక
- ప్రస్తుతం అమెరికాలో గ్యాలన్ పెట్రోల్ ధర 4.15 డాలర్లుగా ఉంది

2 పేజీలో..

# కోనసీమ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

- 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ
- రైతులతో ముఖాముఖి.. గ్రామసభలో పాల్గొననున్న సీఎం
- 22-ఎ నిషేధిత జాబితా నుంచి గ్రౌండ్ రెంట్ స్థలాల విముక్తికి కీలక అడుగు
- 1,416 కుటుంబాలకు లబ్ధి కలిగించే ప్రతిపాదనలు సిద్ధం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రజల మధ్యే పాలన సాగిస్తూ ప్రతి నెలా వివిధ ప్రజా కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూ హక్కులకు భరోసా కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా పి. గన్నవరం నియోజకవర్గంలో జరిగే గ్రామసభలో పాల్గొని పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయనున్నారు. పర్యటనలో భాగంగా రైతులతో ముఖాముఖి నిర్వహించడంతో పాటు, గ్రామసభలో పాల్గొని భూ హక్కుల పరిరక్షణ, రెవెన్యూ సంస్కరణలపై ప్రజలకు వివరించనున్నారు. అనంతరం బుడుంగపేటలో నిర్వహించే కేడర్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.



**ప్రజల మధ్యే పాలన..**

పాలన అంటే సచివాలయంలో కూర్చోవడం మాత్రమే కాదని, ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే నిజమైన పాలన అనే విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి నెలా ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన 'పేదల సేవలో', మూడో శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర', నాలుగో శనివారం 'సంజీవని', ప్రతి నెలా 9వ తేదీన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటున్నారు.

వివరాలు 2లో..

# క్లస్టర్లవారీగా కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు దిశగా అడుగులు

- పార్వతీపురం మన్యంలో స్థల సేకరణ పూర్తి, నిర్మాణ పనులు ప్రారంభం
- మదనపల్లి, అనంతపురం, పెడనల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి
- ఎంపీ ల్యాడ్స్‌తో ఉదయగిరి కమ్యూనిటీ సెంటర్‌కు మరమ్మత్తులు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంతో ఏటికొప్పాక ఆరోగ్య కేంద్రం పనులు పునఃప్రారంభం
- హస్తకళాకారుల సర్వతోముఖాభివృద్ధి దిశగా చర్యలు వేగవంతం

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : మన సంప్రదాయ హస్తకళల వారసత్వ పరిరక్షణ, హస్తకళాకారులకు చేయూత ఇచ్చేందుకు చేపట్టిన కార్యక్రమాలను వేగవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.



హస్తకళాకారుల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, మెరుగైన మార్కెటింగ్ వసతుల కల్పన ద్వారా మెరుగైన జీవనోపాధి, ఆరోగ్య రక్షణ తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతా క్రమంలో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా క్లస్టర్లవారీగా నిర్మించ తలపెట్టిన కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు వివరాలు అధికారుల నుంచి పొందారు.

- మిగతా 2లో..

# సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్‌గా వాడుతున్నారు?

- టీడీపీ నేతలను ప్రశ్నించిన లోకేశ్
- సోషల్ మీడియా వినియోగంపై టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని సోషల్ మీడియాలో తిప్పికొట్టాలని పిలుపు
- ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం
- అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు.

2 పేజీలో..



## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..

- కేటీఆర్
- కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం
- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్
- దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్

2 పేజీలో..

# నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి



- విజయసాయిరెడ్డి
- దసరా మరుసటి రోజే కొత్త పార్టీ ప్రకటిస్తానన్న మాజీ ఎంపీ
- టీడీపీ, వైసీపీ కుటుంబ పార్టీలంటూ విజయసాయిరెడ్డి విమర్శ
- నమ్మకద్రోహి అంటే నిజాలు బయటపెడతానంటూ వైసీపీకి హెచ్చరిక
- బొత్స, సత్యకుమార్ ఆరోపణలను తిప్పికొట్టిన సాయిరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. దసరా పండుగ ముగిసిన మరుసటి రోజే తన కొత్త పార్టీని ప్రకటి స్తానని వెల్లడించారు. సోమ వారం విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయంగా తన పార్టీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు రెండూ కుటుంబ పార్టీలేనని విజయసాయిరెడ్డి విమర్శించారు. ఒకరు అధికారం కోల్పోతే మరొకరు అధికారంలో ఉండాలని చూస్తున్నారని, ఈ నేపథ్యంలోనే రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నా యం అవసరమని తాను భావిస్తున్నానని అన్నారు. తన వెనుక ఎంతమంది ఉన్నారనేది రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిలోపు అందరికీ తెలుస్తుందని చెప్పారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

- మిగతా 2లో..

# మండపాల్లో విద్యుత్ భద్రతే ప్రధానం!

- గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా
- 500 వాట్లకు రూ.1,000.. 1,000 వాట్లకు రూ.2,250
- ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల్లో విద్యుత్ భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ శ్రీ పి. పుల్లారెడ్డి సూచించారు. భక్తితో పూజిద్దాం.. భద్రతతో పండుగ జరుపుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. మండపాల్లో విద్యుత్ అలంకరణలు, తాత్కాలిక విద్యుత్ వినియోగం విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.గణేష్ మండపాలను విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలకు తగినంత దూరంలో ఏర్పాటు చేయాలని సీఎండీ సూచించారు. మండపాల పైనుంచి విద్యుత్ తీగలు వెళ్లకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

2 పేజీలో..



# కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయల

## మంత్రి నాదెండ్ల మనోహర్

- సామాన్యులకు ఊరట కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు
- కిలో ఉల్లిపాయలు రాయితీపై రూ.32కే అందించాలని నిర్ణయం
- వచ్చే వారం నుంచి 115 రైతు బజార్లలో విక్రయాలు
- చౌకడిపోల్లో కందిపప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి
- బహిరంగ మార్కెట్ కన్నా 30 శాతం తక్కువ ధరకే సరుకులు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసరాల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలకు కూటమి ప్రభుత్వం ఊరట కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. వంటింటి భారాన్ని తగ్గించే లక్ష్యంతో, కిలో ఉల్లిపాయలను కేవలం

2 పేజీలో..

ప్రజాభూమి

బుధవారం, సెప్టెంబర్ 9, 2026



## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని కేటీఆర్ అన్నారు.

## కిలో ఉల్లిగడ్డలు 32 రూపాయల

రూ.32కే రాయితీపై అందించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం సోషల్ మీడియా ద్వారా వివరాలు వెల్లడించారు. వచ్చే వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్లు, ప్రత్యేక మొబైల్ కౌంటర్ల ద్వారా ఈ రాయితీ ఉల్లిపాయల విక్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఉల్లితో పాటు, చౌకధరల దుకాణాల (రేషన్ డిపోలు) ద్వారా రాయితీపై కందిపప్పు, పామాయిల్ కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన పేర్కొన్నారు.బహిరంగ మార్కెట్ ధరలతో పోలిస్తే దాదాపు 30 శాతం తక్కువ ధరకే నాణ్యమైన సరుకులను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

## నష్టాల్లో కొనసాగుతున్న స్టాక్‌మార్కెట్

చమురు ధరల పెరుగుదల మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసినట్లు విశ్లేషకులు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తలతో మంగళవారం బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 100డాలర్లకు చేరువలో ఉంది.

## సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్‌గా వాడుతున్నారు?

ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

"సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన్' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి

ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఆయన పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీలోని కోటరీ మళ్లీ తనను నమ్మకద్రోహి అంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, తన దగ్గర ఉన్న అనేక నిజాలను బయటపెట్టాల్సి వస్తుందని అన్నారు.తన పార్టీ కేఏ పాల్ పార్టీలా ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై సాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. అసలు బొత్స ఎన్ని పార్టీలు మారారో, వైఎస్ మరణం తర్వాత ఎలా మాట్లాడారో గుర్తుచేసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని పార్టీ పెడుతున్నారని మంత్రి సత్యకుమార్ చేసిన ఆరోపణలపై బదులిస్తూ.. "నేను ప్రజాధనం దోచుకుంటే నాపై కేసులు పెట్టి అరెస్టు చేయమనండి" అని సవాల్ విసిరారు. తనకు బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని, ఆ విషయం బహుశా మంత్రికి తెలియదేమోనని వ్యాఖ్యానించారు. తన కొత్త పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోనని, సమర్థులైన వ్యక్తినే ఆ స్థానంలో నిలబెడతామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆసక్తితో 'రెడ్డి' సామాజిక వర్గం ఆవిర్భావం, రెడ్డి రాజుల పాలనపై 350 పేజీల పుస్తకం రాసినట్లు ఆయన వెల్లడించారు.

## కోనసీమ జిల్లాలో ముఖ్యమంత్రి
# చంద్రబాబు పర్యటన

మొదటి పేజీ తరువాయి

**ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్:** ఉదయం 9.45 గంటలకు...ఉండవల్లి నివాసం నుంచి డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి బయలుదేరుతారు. ఉదయం 10.30 గంటలకు...అంబాజీపేట మండలం ఇరుసుమండ చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులతో సమావేశమవుతారు. ఉదయం 10.45 గంటలకు....ఇరుసుమండ నుంచి రోడ్డు మార్గంలో మాచవరం గ్రామంలోని జయంతి నగర్‌కు బయలుదేరుతారు. ఉదయం 10.55 నుంచి 11.35 గంటల వరకు...మాచవరం గ్రామంలోని జయంతి నగర్‌లో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి చేరుకుంటారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకుంటారు. వ్యవసాయం, సాగునీరు, భూ హక్కులు, భూ రికార్డులు తదితర అంశాలపై రైతులతో సంభాషిస్తారు. ఉదయం 11.35 గంటలకు...జయంతి నగర్ నుంచి బయలుదేరి పండువారిపేట గ్రామంలోని గ్రామసభ వేదికకు చేరుకుంటారు. ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 1.55 గంటల వరకు... ప్రతిష్ఠాత్మక 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులు, లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, రీ-సర్వే సమస్యల పరిష్కారం, రెవెన్యూ సంస్కరణలు, అత్యాధునిక సాంకేతికతతో భూ రికార్డుల భద్రత వంటి అంశాలను ప్రజలకు వివరించనున్నారు. మధ్యాహ్నం 3.15 గంటలకు....బుడుంగపేటలో ఏర్పాటు చేసిన కేడర్ సమావేశ వేదికకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.15 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు...కేడర్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 4.50 గంటలకు...ఇరుసుమండ నుంచి బయలుదేరి సాయంత్రం 5.40 గంటలకు...ఉండవల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

**'మీ భూమి--మీ హక్కు'..కేవలం రెవెన్యూ కార్యక్రమం కాదు :** 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమాన్ని ప్రభుత్వం కేవలం పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంగా చూడటం లేదు. రైతు గౌరవాన్ని, ప్రతి పౌరుడి ఆస్తి హక్కును కాపాడే ప్రజా ఉద్యమంగా అమలు చేస్తోంది. గత ప్రభుత్వంలో రీ-సర్వే ప్రక్రియలో తలెత్తిన సమస్యలను పరిష్కరించి, భూ రికార్డులను సరిచేసి, ప్రతి భూ యజమానికి స్పష్టమైన హక్కును కల్పించేందుకు ప్రభుత్వం రీ-సర్వే 2.0 కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా భూ రికార్డుల ప్రక్షాళనతో పాటు, నిర్దిష్ట కాలపరిమితిలో ప్రతి అర్హుడికి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకం అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

**పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ లక్ష్యం :** భూ హక్కులకు శాశ్వత భరోసా కల్పించేం దుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్దిష్ట కార్యాచరణతో కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేపట్టింది. ఇప్పటివరకు.. ఈ ఏడాది జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా 8,234 గ్రామాల్లో 36 లక్షలకు పైగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ చేపట్టింది. ఈ నెలలో... మరో 783 గ్రామాల్లో దాదాపు 4 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీకి సిద్ధం చేసింది. వచ్చే మార్చి నాటికి...రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 8,582 గ్రామాల్లో 56 లక్షలకు పైగా పట్టాదారు పాస్‌పుస్తకాలను అందించి కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది.

**గ్రౌండ్ రెంట్ భూముల సమస్యకు పరిష్కారం :** ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న గ్రౌండ్ రెంట్ స్థలాల సమస్య పరిష్కారానికి కీలక అడుగు పడనుంది. అమలాపురం, అంబాజీపేట, ముమ్మిడివరం, రామచంద్రాపురం ప్రాంతాల్లోని కొన్ని నివాస గ్రౌండ్ రెంట్ స్థలాలు పాత రెవెన్యూ వర్గీకరణ కారణంగా రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22=ా(1)(ఎ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో కొనసాగుతున్నాయి. వాస్తవానికి ఈ స్థలాలు దీర్ఘకాలంగా నివాసాలుగా ఉన్నాయి. అనేక చోట్ల శాశ్వత నిర్మాణాలు ఉన్నాయి. 1984 నుంచే గ్రౌండ్ రెంట్ వ్యవస్థ నిలిచిపోయినప్పటికీ, పాత రెవెన్యూ రికార్డుల్లోని వర్గీకరణ కారణంగా ఆయా కుటుంబాలు ఆస్తి లావాదేవీలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.

**1,416 కుటుంబాలకు లబ్ధి... 56.37 ఎకరాలకు విముక్తి :** క్షేత్రస్థాయి విచారణలు, పాత రెవెన్యూ రికార్డులు, సర్వే వివరాలు, గత రిజిస్ట్రేషన్ లావాదేవీలను పరిశీలించిన అనంతరం, నివాస గ్రౌండ్ రెంట్ స్థలాలను గ్రామకంఠం భూములతో సమానంగా పరిగణించి 22=ా నిషేధిత జాబితా నుంచి ప్రత్యేక కేటగిరీగా తొలగించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

**ఈ నిర్ణయం అమలైతే :**

1,416 మంది నివాసితులకు ప్రయోజనం

56.37 ఎకరాల భూమికి ఆంక్షల నుంచి విముక్తి

1,281 సర్వే నంబర్లకు సంబంధించి సమస్య పరిష్కారం

అంబాజీపేట, అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం ప్రాంతాల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. మాచవరం గ్రామంలోని జయంతినగర్‌కు ప్రత్యేక చారిత్రక నేపథ్యం ఉండగా, అక్కడ గుర్తించిన 32 మంది అర్హులైన నివాసితులకు కూడా ఈ చర్య ద్వారా ప్రయోజనం కలగనుంది.

**రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలకు పరిష్కారం :** రాష్ట్రవ్యాప్తంగా దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతోంది. గత నెలలో ఏలూరు జిల్లాలో కలిదిండి మండలం గురవాయిపాలెం, ముదినేపల్లి మండలం వైవాక, మండవల్లి మండలం ఉనికిలిలో నిషేధిత జాబితాలో ఉన్న భూములకు 22=ా నుంచి విముక్తి కల్పించారు. అదేవిధంగా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ దీర్ఘకాలంగా వివాదాల్లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరిస్తూ వేలాది కుటుంబాలకు ప్రభుత్వం ఉపశమనం కల్పిస్తోంది.

**నీరు జీవం... భూమి జీవితం :** వ్యవసాయానికి సాగునీరు ఎంత ముఖ్యమో, రైతు జీవితానికి భూమిపై స్పష్టమైన హక్కు కూడా అంతే ముఖ్యమనే భావనతో ప్రభుత్వం పనిచేస్తోంది. పంటకు నీటి భరోసా... ఆస్తికి హక్కు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. కోనసీమలో రేపటి ముఖ్యమంత్రి పర్యటనలో రైతులతో ముఖాముఖి, గ్రామసభలో పాల్గొనడం, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీతో పాటు భూ సమస్యలకు పరిష్కారం దిశగా కీలక చర్యలు తీసుకోనున్నారు. ప్రజల మధ్య పాలన... భూమిపై హక్కుకు రాజముద్ర... సమస్యలకు శాశ్వత పరిష్కారం అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోనసీమ పర్యటన సాగనుంది.

# క్లస్టర్లవారీగా కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటు దిశగా అడుగులు

ఇటీవల విజయవాడలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ హస్తకళా మహోత్సవ ప్రారంభోత్సవం కార్యక్రమంలో విభిన్న హస్తకళలను వారసత్వంగా ముందుకు తీసుకువెళ్తున్న కళాకారులతో మమేకమయ్యారు. స్వయంగా వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించి, స్వీయ పర్యవేక్షణలో ముందుకు తీసుకువెళ్తున్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థతోపాటు జిల్లా యంత్రాంగంతో నిరంతరం సమీక్షిస్తూ హస్తకళాకారులకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నారు. వీబీ-జీ రామ్ జీ నిధులతో సవర కళాకారులకు సిద్ధమవుతున్న కామన్ ఫెసిలిటీ సెంటర్ క్లస్టర్ల వారీగా హస్తకళాకారులకు శిక్షణ, వారు రూపొందించిన కళాఖండాలను భద్రపరుచుకోవడం, ప్రదర్శనకు ఉంచడం, మార్కెటింగ్ తదితర కార్యకలాపాల నిమిత్తం కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేయాలని హస్తకళా మహోత్సవంలో పలువురు కళాకారులు అడగగా, ఏర్పాటుకు ఉప ముఖ్యమంత్రివర్యులు హామీ ఇచ్చారు. తక్షణం అందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఇప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు, లేపాక్షి అధికారులకు స్థల సేకరణ, నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సవర గిరిజన చిత్రకారుల కోసం పార్వతీపురం మన్యం జిల్లా, సీతంపేట మండలంలో కామన్ ఫెసిలిటీ కోసం స్థల సేకరణ పూర్తి చేయడంతో పాటు వీబీ-జీ రామ్ జీ నిధులతో నిర్మాణ పనులు కూడా ప్రారంభించారు. దీంతో పాటు అన్నమయ్య జిల్లా మదనపల్లి బంజారా బ్యాగ్ కళాకారులు, అనంతపురం జిల్లా కురుగుంట్ల అరటినారు కళాకారులు, పెడన పెన్ కలంకారీ కళాకారుల కోసం ఏర్పాటు చేయనున్న కమ్యూనిటీ సెంటర్ స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేశారు. నిర్మాణ అనుమతులు, ఇతర ప్రక్రియలు పూర్తి చేసి త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్టు అధికారులు వివరించారు. లింగమనేని రమేష్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఉదయగిరి కమ్యూనిటీ సెంటర్ మరమ్మత్తులు

నెల్లూరు జిల్లాకు చెందిన ఉదయగిరి సంప్రదాయ చెక్క పాత్రల తయారీ కళాకారుల కోసం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సెంటర్‌ను అభివృద్ధి చేయాలన్న కళాకారుల విజ్ఞప్తి మేరకు అక్కడ మరమ్మత్తులు చేపట్టారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేష్ ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ. 12 లక్షలు నిధులు కేటాయించారు. ఆ నిధులతో ఈ పనులు చేపట్టానున్నారు. వీటితో ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్ తదితర సదుపాయాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ముందుకు తీసుకువెళ్లనున్నారు. అనకాపల్లి జిల్లా, ఎలమంచిలి మండలం, ఏటికొప్పాక కళాకారుల కోసం ఎంతో కాలంగా పనులు నిలిచిపోయిన స్థితిలో ఉన్న ఆరోగ్య కేంద్రం నిర్మాణాన్ని స్థానిక కళాకారుల వినతి మేరకు పునఃప్రారంభించేందుకు పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ ఆరోగ్య కేంద్రం త్వరలో హస్తకళాకారులకు అందుబాటులోకి రానుంది. కళకు రూపం ఇచ్చిన కళాకారులకు వారి శ్రమకు తగిన గుర్తింపు దక్కాలన్న ఉద్దేశంతో ప్రతి హస్తకళా ఉత్పత్తిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి, అందులో దానికి రూపం ఇచ్చిన కళాకారుడి వివరాలు, పడిన శ్రమ తదితర వివరాలు పొందుపరిచే ఏర్పాటు చేశారు. ఎన్ని ప్రాంతాల్లో ఈ క్యూఆర్ కోడ్ ఏర్పాటు ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు. సాంకేతికత సాయంతో నేటి తరం వినియోగదారులకు మన వారసత్వ సంప్రదాయ హస్తకళలను చేరువ చేయడంతోపాటు గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానించేందుకు వీలుగా క్యూఆర్ కోడ్ అమలులో వేగం పెంచాలని సూచనలు చేశారు. క్యూఆర్ కోడ్ ఏర్పాటును అమలు చేస్తున్న అధికారులను అభినందించారు.

కళాకారుల ఆరోగ్య పరిరక్షణ బాధ్యతను తీసుకున్న పవన్ కళ్యాణ్ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్లవారీగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఆరు ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించి, అత్యాధునిక సాంకేతికతతో 1,708 మందికి పరీక్షలు నిర్వహించారు. సుమారు 93 మందికి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తున్నారు. 1,253 మందికి పైగా ఉచిత కళ్లద్దాలు అందించే ఏర్పాటు చేశారు. హస్తకళాకారులు పస్తులు ఉండకూడదు, వారి పనికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# మండపాల్లో విద్యుత్ భద్రతే ప్రధానం!


విద్యుత్ అలంకరణలకు నాణ్యమైన వైర్లు, స్విచ్‌లు, ప్లగ్‌లు మాత్రమే వినియోగించాలని తెలిపారు.మండపాలకు అనధికారికంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని స్పష్టం చేశారు. విద్యుత్ వైరింగ్, ఇతర పనులను అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్లతోనే చేయించుకోవాలని సూచించారు. అధిక లోడ్ కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన సామర్థ్యం కలిగిన వైరింగ్, రక్షణ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.వర్షాల సమయంలో విద్యుత్ పరికరాలు, వైర్లు తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పుల్లారెడ్డి సూచించారు. తడిసిన విద్యుత్ పరికరాలను చేతితో తాకరాదని హెచ్చరించారు. విద్యుత్ తీగలు తెగిపడినా, వేలాడుతున్నా వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని లేదా 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని కోరారు.మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేసే సమయంలో భక్తులు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. అత్యవసర వాహనాలు, సేవలకు ఆటంకం కలగకుండా మండపాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీ వరకు గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ సరఫరా అందించనున్నట్లు సీఎండీ పి. పుల్లారెడ్డి తెలిపారు.

**500 వాట్లకు రూ.1,000 1,000 వాట్లకు రూ.2,250**

చొప్పున తాత్కాలిక విద్యుత్ సరఫరా రుసుము ఉంటుందని వెల్లడించారు. దరఖాస్తు రుసుము రూ.100గా నిర్ణయించినట్లు తెలిపారు.గణేష్ మండపాలకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కోసం స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయాలు, APCPDCL వెబ్‌సైట్ (apcpdcl.in), మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సీఎండీ తెలిపారు. మండపాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టవిరుద్ధంగా విద్యుత్‌ను వినియోగించరాదని సీఎండీ హెచ్చరించారు. అనధికారిక కనెక్షన్లు తీసుకోవడం లేదా అక్రమంగా విద్యుత్ వినియోగించడం గుర్తిస్తే నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పాటు విద్యుత్ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సురక్షితంగా జరుపుకోవాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఆకాంక్షించారు.

## ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లపై
# యూకే కఠిన చర్యలు..

**బ్రిటన్ :** అంతర్జాతీయ వేదికపై ఇజ్రాయెల్‌కు భారీ దౌత్యపరమైన ఎదురుదెబ్బ తగిలింది. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఇజ్రాయెల్ సెటిల్‌మెంట్లతో వాణిజ్య సంబంధాలపై బ్రిటన్ (యూకే) ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ సెటిల్‌మెంట్ల నుంచి వచ్చే అన్ని రకాల వస్తువుల దిగుమతితో పాటు ఫైనాన్సింగ్, నిర్మాణ రంగం వంటి సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. బ్రిటన్ తీసుకున్న ఈ కీలక నిర్ణయానికి ఫ్రాన్స్, కెనడా సైతం మద్దతు ప్రకటించడమే కాకుండా, తాము కూడా ఈ నిషేధంలో భాగస్వామ్యం పంచుకోనున్నట్లు వెల్లడించాయి. వెస్ట్ బ్యాంక్‌లోని పలు ప్రాంతాల్లో 'సెటిలర్ టెర్రరిస్టులు' పాలస్తీనియన్లపై జాతి నిర్మూలనకు పాల్పడుతున్నారని బ్రిటన్ విదేశాంగ మంత్రి ఎడ్ మిలిబాండ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలస్తీనా ప్రజల ఇళ్లను కూల్చివేయడం, రహదారులు, మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ సమాజం కళ్లముందే పాలస్తీనాలో జరుగుతున్న ఈ పరిణామాల పట్ల తాను సిగ్గుపడుతున్నానని ఆయన పేర్కొన్నారు.ప్రధాని ఆండీ బర్న్‌హమ్ నేతృత్వంలోని లేబర్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇజ్రాయెల్ విషయంలో యూకే తన విదేశాంగ విధానంలో తీసుకొచ్చిన అతిపెద్ద మార్పుగా దీనిని విశ్లేషకులు భావిస్తున్నారు. గత ఏడాది బ్రిటన్ ప్రభుత్వం పాలస్తీనాను ఒక స్వతంత్ర దేశంగా గుర్తించిన విషయం



ఈ సందర్భంగా గమనార్హం.బ్రిటన్ నిర్ణయంపై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు తీవ్రంగా స్పందించాయి. ఇది 'తీవ్రమైన తప్పుడు అంచనా' అని, తమ ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకోవడమేనని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ మండిపడ్డారు. "బ్రిటన్ మాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే, మేము కూడా బ్రిటన్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లోని అమెరికా రాయబారి మైక్ హకబీ ఈ చర్యను 'యూదు ప్రజలపై చూపిస్తున్న వివక్ష'గా అభివర్ణించారు. దీనికి ప్రతిగా అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండవచ్చని ఆయన సంకేతాలిచ్చారు. ఈ ఉద్రిక్త పరిణామాల నేపథ్యంలో, బ్రిటన్ ప్రధాని ఆండీ బర్న్‌హామ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సోమవారం ఫోన్లో మాట్లాడినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది.

## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే

**అమెరికా :** ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు భారీగా పడిపోతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్యాసోలిన్ ధర గ్యాలన్‌కు 2 డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్‌తో యుద్ధంలో మనం గెలిచినప్పుడు, మిగతావన్నీ పడిపోతున్నట్లే చమురు ధరలు కూడా వేగంగా పడిపోతాయి. మొదట గ్యాలన్ ధర మూడు డాలర్లకు, ఆ తర్వాత రెండు డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుంది. ఇదంతా చాలా వేగంగా జరిగిపోతుంది. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు చేయలేదు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (ఎంఏజీఏ)!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.ప్రస్తుతం అమెరికాలో గ్యాసోలిన్ సగటు ధర గ్యాలన్‌కు సుమారు 4.15 డాలర్లుగా ఉంది. లేబర్ డే సమయంలో ఇది రికార్డు స్థాయి కావడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 97 డాలర్ల వద్ద, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) 92 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ కూడా ఘాటుగా స్పందించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ మాట్లాడుతూ.. తమ దేశ ఇంధన వనరులపై దాడి చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి వ్యవస్థలు బహిరంగంగానే ఉన్నాయని, అయితే అమెరికా ఆస్తులు కూడా అదే విధమైన బలహీనతను పంచుకుంటాయని ఆయన గుర్తుచేశారు. గతంలో ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ల విషయంలో అమెరికా చేసిన వ్యాఖ్యలను, దానికి తాము ఇచ్చిన సమాధానాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదిలా ఉంటే.. ఇరాన్‌కు చెందిన నౌకలపై దాడులకు సంబంధించి అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) అధికారులు చర్చలు జరుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో, ప్రపంచ ఇంధన మార్కెట్లపై దాని ప్రభావం కచ్చితంగా ఎలా ఉంటుందో అనే దానిపై ట్రంప్ వ్యాఖ్యలు మినహా స్వతంత్రంగా ఎలాంటి ధ్రువీకరణ లేదు.

# అక్షరమే ఆయుధం

## అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దుతాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: జిల్లాను నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించిన జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ, సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ కె.బి.ఎన్. కళాశాలలో 60వ అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామూహిక వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడమే కాకుండా వ్యక్తి సామాజిక, ఆర్థిక, సాంకేతిక అభివృద్ధికి కీలకమైన సాధనమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత అందేలా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. 'అక్షరాంధ్ర' కార్యక్రమంలో భాగంగా 2025–26 సంవత్సరానికి 97,047 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యాన్ని నిర్దేశించగా, 96,686 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది 99 శాతం అక్షరాస్యతను సాధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. 2026–27 సంవత్సరానికి సంబంధించి 88,890 మంది నమోదు లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మిగిలిన వారిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను శతశాతం అక్షరాస్యత దిశగా తీసుకెళ్లేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్షరాస్యత కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయి సిబ్బంది, విద్యాశాఖ, వయోజన విద్యా విభాగం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, సమాజంలోని వివిధ వర్గాల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని కలెక్టర్ అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో సాధారణ అక్షరాస్యతతో పాటు డిజిటల్ అక్షరాస్యత కూడా ప్రతి ఒక్కరికీ అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ లావాదేవీలు, సమాచార సాంకేతికతను సద్వినియోగం చేసుకునేందుకు డిజిటల్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు డిజిటల్ పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. "అక్షరాస్యత ప్రాముఖ్యత – ప్రతి ఒక్కరి బాధ్యత" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు, అలాగే "డిజిటల్ యుగంలో డిజిటల్ అక్షరాస్యత" అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేత విద్యార్థులను అభినందించిన కలెక్టర్, అక్షరాస్యత ప్రాము ఖ్యతను సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయడంలో విద్యార్థులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఇతరులు అక్షరాస్యత ఉద్యమ ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి, వారికి అక్షరాస్యత అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్. చంద్రకళ, ఐసీడీఎస్ పి.డి ఎస్.కె రుక్సానా, వయోజన విద్యాశాఖ డి.డి జి.ప్రభాకర్, ఏ.డి. హాజీ బేగ్, సీడీఓ శ్రీకాంత్, హెచ్ఎం హనుమంతరావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.ప్రసాదరావు, ఎం.సింగయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**కూటమి ప్రభుత్వ అరాచకాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పనున్నారు**

**నియోజకవర్గస్థాయి వైసిపి సంస్థగత సమావేశంలో దేవినేని అవినాష్, తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట , ప్రజా భూమి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్ కాం గ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ పిలుపునిచ్చారు. గ్రామం నుంచి పట్టణం వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎన్నికల కార్యాచరణలో నిమగ్నం కావాలని సూచిం చారు. జగ్గయ్యపేట పట్టణం, పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ సంస్థాగత సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహ న్‌రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు ఆళ్ళ చల్లారావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జనసేనకు షాక్.. వైఎస్సార్‌సీపీలోకి కాపు సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులుఈ సమావేశంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.చిల్లకల్లు గ్రామానికి చెందిన కాపు సామాజిక వర్గ నాయకులు, జనసేన నాయకులు సుంకర వేణు, సుంకర ఆంజనేయులు, సంపత్ సైదేశ్వరరావు వారితో పాటుగా 8 కుటుంబాలు గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల సింహాద్రి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.అదేవిధంగా వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన జనసేన నాయకులు శరణం కృష్ణారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం కిరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.తన్నీరు నాగేశ్వరరావు నాయకత్వంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో దేవినేని అవినాష్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వ అరాచకాలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత_ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడు తూ.. రెండున్నర సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అరాచక పాలన సాగిస్తోందని, దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని






అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్నాయని గ్రహించిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోని సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు హడావుడిగా ప్రారంభిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎన్నికల సమయంలో తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగుతుందిడీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే ప్రశ్నిస్తోందని, కానీ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని నాయకులు మండిపడ్డారు.యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా, నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా మాటలతో కాలం వెళ్లదీస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.గడప గడపకు ప్రజా పోరుబాట'కు ప్రజల నుంచి మంచి స్పందనజగ్గయ్యపేట పట్టణంలో గత రెండు రోజులుగా ప్రారంభమైన 'గడప గడపకు ప్రజా పోరుబాట' కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ తదితర ప్రజా సమస్యలను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకుంటున్నామని, సమస్యలపై ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఐదు అంశాల తో పార్టీ సంస్థాగత కార్యాచరణ_స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత సమావేశా లు, ఇంటింటా ప్రచారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు నాయకులు తెలిపారు.పార్టీ కార్యక్రమాల్లో ప్రధానంగా ఐదు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నా ట్లూ ప్రకటించారుచంద్రబాబు పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించడం. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమం, సంస్కరణలు, ప్రజలకు చేసిన మేలును వివరించడం._క్యాడర్‌ను మోటివేట్ చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేయడం._పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ._ మండల, గ్రామ, వార్డు స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం._సెప్టెంబర్ 5 నుంచి 22 వరకు సంస్థాగత సమావేశాలు నిర్వహించడంతో పాటు, సెప్టెంబర్ 12 నుంచి 22 వరకు మండల, వార్డు స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు.సెప్టెంబర్ 23 నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించి, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, విలేజ్ కమిటీ సభ్యులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమవుతారని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' బుక్‌లెట్‌ను ప్రజలకు అందజేయనున్నట్లు వెల్లడించారు.జగ్గయ్యపేటలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయం._రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జగ్గయ్యపేటలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలోనూ వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారుఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉందని, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.జగ్గయ్యపేటలో మున్సిపల్ ఎన్నికలైనా, గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలైనా.. వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళల్లో దాగిఉన్న కళాత్మక ప్రతిభను గుర్తించాలి

**❖ శిక్షణ పూర్తిచేసుకున్న ఏఐ 4 అష్యూర్ తొలి బ్యాచ్ ❖ 31 మందిలో కొందరికి ఫుల్‌టైమ్ ఉద్యోగ అవకాశాలు ❖ మిగిలిన వారికి వర్క్ ఫ్రమ్ హోమ్, ఫ్రీలాన్స్ ఉపాధి ❖ సత్తా చాటిన మన స్వయం సహాయక సంఘాల మహిళలు ❖ సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లు అందజేసిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ❖ ఆరెంజ్ ఎకానమీలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తున్నట్లు వెల్లడి**




ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళల్లో దాగిఉన్న కళాత్మక ప్రతిభకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వారిని విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో గుంటు పల్లిలోని రైజ్ కేంద్రంలో ఏఐ 4 అష్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. దీనిద్వారా తొలి విడతగా 31 మంది విజయవంతంగా శిక్షణ పూర్తిచేసుకున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తితో మార్గదర్శిగా ముందుకొచ్చిన సింటిల్లా డిజిటల్ అకాడమీ సీఈవో కెంబూరు సతీష్ కుమార్ సహకారంతో 45 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్న 31 మందికి మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి రైజ్ కేంద్రంలో సర్టిఫికెట్లు, ఆఫర్ లెటర్లను అందించే కార్యక్రమం జరిగింది. ఆన్‌లైన్ విధానంతో పాటు హైదరాబాద్‌లో ఆఫ్‌లైన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల్లో నలుగురికి సినిమాటిక్ ఏఐ విభాగంలో హైదరాబాద్‌లో ఫుల్‌టైమ్ ఉద్యోగాలు లభించగా మిగిలిన వారికి ఫ్రీలాన్స్, వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు లభించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతిని కలెక్టర్ అభినందిస్తూ, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త లక్ష్యానికి అనుగు ణంగా మహిళల్లో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు రైజ్ ద్వారా నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏఐ కంటెంట్ క్రియేషన్, ఏఐ ఇమేజ్ జనరేషన్, ఏఐ వీడియో క్రియేషన్, ఏఐ వాయిస్ అండ్ ఆడియో, సోషల్ మీడియా మార్కెటింగ్, ప్రాంప్ట్ ఇంజనీరింగ్ తదితర నైపుణ్యాలను శిక్షణలో నేర్పించ డం జరిగిందన్నారు. ఓ అంచనా ప్రకారం ఇ లాంటి నైపుణ్యాలు అవసరమైన ఉద్యోగాలకు సంబం ధించి లక్షలాది ఖాళీలు ప్రస్తుతం భారత్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొ న్నారు. వీటిని అందిపుచ్చుకోవాలంటే ఎప్పటి కప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలన్నారు. సృజనాత్మకత, ఆలోచన లు, నైపుణ్యాలు, కళలు, డిజిటల్ కంటెంట్ ద్వారా ఆర్థిక విలువను సృష్టించే ఆరెంజ్ ఎకానమీలో ఎన్టీఆర్ జిల్లాను నెం.1గా నిలి పేందుకు చేస్తున్న కృషిలో భాగంగా రైజ్ కేంద్రం ద్వారా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంటెంట్ క్రియేట్ ల్యాబ్‌ను కూడా అందుబాటులో ఉంచా మని.. దీన్ని ఔత్సాహికు లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా సమష్టిగా అడుగులు వేస్తున్నామని.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా చొరవ చూపుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వాములైన సింటిల్లా డిజిటల్ అకాడమీ సతీష్ కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆశల ఉషోదయానికి సరైన వేదిక రైజ్: కె.సతీష్ కుమార్, సింటిల్లా డిజిటల్ అకాడమీగ్రామీణ మహిళల్లో ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, ఆలోచనలకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను జోడించి, వాటిని ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు రైజ్ ఎంతగానో దోహదపడుతోందని సింటిల్లా సీఈవో కె.సతీష్ కుమార్ అన్నారు. జీవితంలో ఆశలు ఉదయించడానికి.. వాటిని నెరవేర్చుకునేందుకు ఇది వీలుక ల్పిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, నిబద్ధత కార్యక్రమం విజయవంతానికి ముఖ్య కారణమన్నారు. ముఖ్యంగా గ్రామీణ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఏఐ, డిజిటల్ కంటెంట్ క్రియేషన్, బ్రాండింగ్, సోషల్ మీడియా మార్కెటింగ్, డిజైన్, వీడియో ప్రొడక్షన్ వంటి నైపుణ్యాల్లో శిక్షణ అందించడం ద్వారా వారి ఆలోచనలకు కొత్త రూపం, వారి ఉత్పత్తులకు కొత్త మార్కెట్, వారి జీవితాలకు కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, రైజ్ మేనేజర్ బి.తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# శవయాత్రకు దారిలేదు దారి చూపండి ...వసుమట్ల గ్రామస్తులు

**చనిపోయినోడి స్వర్గప్రాప్తి ఏమోగాని కాటికి మోసేవాడికి నరకం కనిపిస్తుందని ఆవేదన**

**జాతీయ నేతలు పుట్టిన అవనిగడ్డ నియోజకవర్గంలో ఈ దుస్థితి రాష్ట్రంలో ఎక్కడ ఉండదు**



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ అవనిగడ్డ మండలం పులిగడ్డ గ్రామ పంచాయతీ వసుమట్ల గ్రామం దళితుల దుస్థితి ఇది. జీవితమంతా ఎలా బతికినా కాటికి నడిచే నాలుగు అడుగుల దారైనా సవ్యంగా ఉండేలా చెయ్యమని నియోజకవర్గ పాలకులను వసుమట్ల గ్రామస్తులు వేడుకుంటున్నారు.వసుమట్ల గ్రామస్తులకు స్మశానానికి వెళ్ళే దారిలేక కృష్ణా నదిపై నిర్మించిన వంతెన కరకట్టపైనుండి తాడిచెట్టంత లోతు కిందకు నిలువుగా పాడె మోస్తూ కిందకు దిగడం అంటే నరకం చూస్తున్నారు. వర్షం పడితే ఇక చెప్పడానికి మాటలు సరిపోవు.ఎన్నికల సమయంలో ఇరువురు నేతలు చేసిన వాగ్దానం నీటిమేద రాతలుగా మాయమైపోయాయని ఆవేదన చెందుతున్నారు.75 వృద్ధుడు చనిపోవడంతో అతని శవయాత్రతో ఈ విషయం మరోసారి వెలుగులోకి వచ్చింది.జిల్లా కలెక్టర్ వారైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



# మచిలీపట్నం సాహితీ మణిహారం డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి.!

**రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సాహితీ మిత్రుల అభినందన.!**



ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న పురిటిగడ్డ జిల్లా పరిషత్ ప్లస్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, సాహితీవేత్త డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ సభ్యురాలిగా ఉండటం నగరానికే గర్వకారణమని సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు.మంగళవారం నగరంలో డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతిని సాహితీ మిత్రుల సంస్థ తరఫున బాలాజీ, కార్యదర్శి మేడిశెట్టి యోగేశ్వరరావు తదితరులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తితో పాటు సాహిత్య రంగంలోనూ డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.సాహితీ మిత్రుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రావి రంగారావు మార్గదర్శకత్వంలో 'పద్య కవితలు – ఒక పరిశీలన' అనే అంశంపై ఎం.ఫిల్ పూర్తి చేసిన ఆమె, 'రావూరి భరద్వాజ – పాకుడు రాళ్లు ఒక పరిశీలన' అనే అంశంపై పీహెచ్‌డీ పొందా రని తెలిపారు. ఇప్పటికే నాలుగు పుస్తకాలను రచించి సాహితీ రంగానికి తనదైన ముద్రను వేసుకున్నారని అన్నారు.సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలోని 'కృష్ణా తరంగాలు' పిల్లల మాసపత్రిక సంపా దక వర్గంలో పనిచేసిన డాక్టర్ ఓలేటి, మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ ఆధ్వర్యంలో 'కొత్త పూలు' కవితా సంకలనం, 'పద్య పుష్పకం' పద్య కవితా సంకలనం, 'తేనె చినుకులు' బడి పిల్లల కవితా సంకలనాలకు సంపాదకత్వం వహించారని బాలాజీ తెలిపారు. సాహిత్యాన్ని విద్యార్థులకు చేరువ చేయడంలో ఆమె చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి 2019, 2022 సంవత్సరాల్లో కృష్ణాజిల్లా విద్యాశాఖ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందుకున్నారని తెలిపారు. రాష్ట్రస్థాయి పద్య, కవితా పోటీల్లో అనేక బహుమతులు, ప్రశంసాపత్రాలు పొందారని పేర్కొన్నారు. 'కవన కిరణాలు' సాహిత్య సంస్థ ద్వారా 'కవిరత్న', 'వాగ్దేవి కళాపీఠం' ద్వారా 'కవికోకిల' బిరుదులను అందుకున్నారని తెలిపారు. 2023లో 'మహిళా రత్న', 2024లో 'గిడుగు పురస్కారం', గుంటూరు సాహితీ మిత్రుల సంస్థ ద్వారా 'జీవన సాఫల్య పురస్కారం' అందుకున్నారని పేర్కొన్నారు.తాజాగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం సంతోషంగా ఉందని బాలాజీ, యోగేశ్వరరావు అన్నారు. భవి ష్యత్తులో జాతీయస్థాయిలోనూ మరిన్ని పురస్కారాలు అందుకుని సాహితీ ఖ్యాతిని మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉమా సరస్వతి మాట్లాడుతూ సాహిత్య రంగంలో తనను ప్రోత్సహించి, ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సహకరించిన మచిలీపట్నం సాహితీ మిత్రుల సంస్థ సభ్యుల సహకారం, ప్రోత్సాహం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. ఉపాధ్యాయ వృత్తితో పాటు సాహిత్య సేవను కొనసాగిస్తూ సమాజానికి, భావితరాలకు తన వంతు సేవ అందిస్తానని తెలిపారు.

# ఇంటింటికీ కూటమి ప్రభుత్వ అభివృద్ధి–సంక్షేమ ప్రచారం.!

**పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు బందరు మండలంలోని కొత్తపూడి, పొట్లపాలెం, పోతేపల్లి గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 17, 18, 27వ బూత్‌ల పరిధిలో జరిగిన ఈ ప్రచారంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి ప్రాంతానికి అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి తలారి సోమశేఖర్, కాటం మధు, కాగిత సుబ్రహ్మణ్యం, కాగిత శేషు శివాజీ, కమ్మిల మధు, పామర్తి చిన్ని, కాగిత శ్రీరామ్, శేఖర్, కొక్కు అంజనేయులు, పామర్తి వీరబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి




బుధవారం 9 సెప్టెంబరు 2026

## ఏలూరు పార్లమెంట్ జనసేన సమన్వయ కమిటీ సభ్యునిగా నారా శేషు.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ జనసేన సమన్వయ కమిటీ సభ్యునిగా నారా శేషు నియామకం పట్ల కాపుసంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అద్యక్షులు పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు.మెగా ఫ్యామిలి అభిమానిగా, చిరకాలంగా పలుసేవా కార్యమాలు నిర్వహించిన నిస్వార్థ పరుడైన నారా శేషు తన పదవికి న్యాయం చేస్తారని ,ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ భావజాలం నింపుకుని కూటమి పార్టీల మధ్య సమన్వయం సాధిస్తారని పులి శ్రీరాములు పేర్కొన్నారు.అబ్దుల్ కలాం"అంతర్జాతీయ పురస్కారగ్రహీత అయిన నారా శేషును మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పులి శ్రీరాములు అభిలషించారు.

## జర్నలిస్టుల అరెస్టులను ఖండిస్తూ ఏలూరులో భారీ నిరసన




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నంద్యాలలో ఐన్యూస్ రిపోర్టర్లపై అక్రమ కేసులు నమోదు చేసి,అర్ధరాత్రి వేళ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఏలూరు ప్రెస్ ఫోరమ్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్ వద్ద భారీ నిరసన నిర్వహించారు.అనంతరం కలెక్టరేట్ గేట్ వద్దకు వెళ్లేందుకు జర్నలిస్టులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.ఈ సందర్భంగా ఏలూ రు ప్రెస్ ఫోరమ్ అధ్యక్షులు ద్రోణంరాజు వెంకటరమణ, సీనియర్ జర్నలిస్ట్ శివశ్రీ మాట్లాడుతూ జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలు దారుణమన్నారు.ఐన్యూస్ రిపోర్టర్లపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేసి, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు.అనంతరం జర్నలిస్టుల ప్రతినిధి బృందం డిఆర్ఓకు వినతిపత్రం సమర్పించింది.కార్యక్రమంలో జర్నలిస్టులు సంజయ్,వై.వి. హరీష్, మిల్టన్,ఆలపాటి మురళి, కడవకొల్లు సాగర్, అప్పలభక్తుల భార్గవ్, పోతురాజు,వినయ్, దుర్గాప్రసాద్,రాజీవ్,వాసు, హరీష్,దాస్,చంటి,సురేష్ పాల్గొన్నారు.వామపక్ష నాయకులు లింగరాజు, రవికుమార్,విద్యార్థి సంఘ నాయకులు కాకి నాని తదితరులు మద్దతు తెలిపారు. వివిధ దినపత్రికలు,వారపత్రికలు, శాటిలైట్ న్యూస్ ఛానెళ్లు, డిజిటల్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాలు,ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పింఛన్ల దరఖాస్తులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు

### ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో PGRS, కలెక్టరేట్,గ్రామ/వార్డు సచివాలయాలు,ఎమ్మెల్యే కార్యాలయాల్లో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ధ్రువపత్రాలతో మళ్లీ ఆన్‌లైన్‌లో అప్లికేషన్ అప్‌లోడ్ చేయాలని సూచించారు.సాంకేతిక సమ స్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నామని తెలిపారు.సచివాలయ సిబ్బంది ప్రజలకు ఓర్పుతో అవగాహన కల్పించి, అర్హుల వివరాలను సక్రమంగా అప్‌లోడ్ చేయాలని సూచించా రు.అక్టోబర్ 2 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.సహాయం కోసం: 9030300627, 7337375880

## మనం మారితేనే ప్రజలు మారుతారు

### హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే పోలీస్ సిబ్బందికి కౌన్సిలింగ్.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

పోలీసులే రోల్ మోడల్‌గా ఉండాలి రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యానికి లేదని ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప శివ కిషోర్ అన్నారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న పోలీస్ సిబ్బందిపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్‌లో జిల్లా ఎస్పీ ముఖ్య సూచనలు చేశారు.హెల్మెట్ ధరించడం ప్రతి ద్విచక్ర వాహనదారుడి ప్రాథమిక భద్రతా బాధ్యత అని సూచించారు.పోలీస్ సిబ్బంది చట్టాలను అమలు చేసే వారిగా మాత్రమే కాకుండా, ప్రజలకు ఆదర్శంగా నిలిచే విధంగా ట్రాఫిక్ నిబంధనలను స్వయంగా పాటించాలని తెలిపారు.హెల్మెట్ లేకుండా వాహనం నడపడం వల్ల ప్రమాదం జరిగినప్పుడు తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని వివరించారు.విధి నిర్వహణకు వెళ్లే సమయంలోనే కాకుండా, వ్యక్తిగత ప్రయాణాల్లో కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలిపారు.అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనం నడపడం, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉల్లంఘించడం వంటి ప్రమాదకర చర్యలకు సిబ్బంది దూరంగా ఉండాలని సూచించారు.పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే, ప్రజలకు నిబంధనలు అందరికీ సమానమే అనే సందేశం వెళ్లేలా శాఖాపరమైన క్రమశిక్షణను కూడా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని, ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగిల్చే అవకాశం ఉందని సిబ్బందికి అవగాహన కల్పించారు.

# ఏలూరు కాలువలో పెరికిడు వంతెన వద్ద త్రాగు నీరు కలుషితం

### గ్రామాల్లో ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలు అన్ని కాలువలోకే.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

లక్షలాదిమంది ప్రజలకు త్రాగునీరు అందించే ఏలూరు కాలువ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గ్రామాల్లో ఇళ్ల దగ్గర నుంచి సేకరించిన అనేక రకమైన వ్యర్థాలు ఏలూరు కాలవలోని పారపోస్తులు వైనం చోటుచేసుకుంది.ప్రజలు తాగే మీరు కలుషితమవుతున్న పట్టించుకోని ఇరిగేషన్ శాఖ అధికారులు. ఇరిగేషన్ బంగ్లాకి కొద్దిపాటి దూరంలో జరుగుతున్న ఈ తంతు కాన రాకపోవడం గమనార్హం. కృష్ణా జిల్లా నుంచి ఏలూరు జిల్లాకి త్రాగునీటిని సరఫరా చేసే కాలువ నేడు కాలుష్యానికి గురవుతుంది. వివరాలు ప్రకారంఏలూరు జిల్లా, కృష్ణాజిల్లా సరిహద్దు ప్రాంతమైన వద్ద పెరికిడు గ్రామం వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది, పెరికిడు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి డంపింగ్ యార్డ్ కి తరలించాల్సిన నానా రకాల వ్యర్థాలను పెరికిడు వంతెన పక్కన ఏలూరు కాలంలో కుమ్మరిస్తున్నారు. ఇది జరుగుతున్న ప్రాంతానికి కొద్దిపాటు దూరంలో ఉన్న ఇరిగేషన్ శాఖ కార్యాలయం కలదు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులు పట్టనట్టు వ్యవహరించడంతో పంచాయతీ సిబ్బంది వారు ఇష్టానుసారంగా ప్రతిరోజు సేకరించిన వ్యర్థాలను కాలంలోనే పారబోస్తున్నారు. ఈ కాలువ ద్వారా సరఫరా అయ్యే నీరు పెదపాడు మండలం, ఏలూరు చుట్టుపక్కల ప్రాంతాలలో గల లక్షలాదిమంది ప్రజలు త్రాగునీరుగా ఉపయోగిస్తారు. ఇటువంటి కలుషితమైన నీటిని తాగితే ప్రజలు అనేక



రకాల వ్యాధుల బారిన పడే అవకాశం లేకపోలేదు. ఈ కుళ్లిన వ్యర్థాలు ద్వారా అనేక రకాల చెడు బ్యాక్టీరియా త్రాగునీటిలో కలిసి మంచినీరు కలుషితం అవుతున్నాయి. ప్రతిరోజు కాలువ నీటి ప్రవాహాలను పర్యవేక్షించే ఇరిగేషన్ శాఖ సిబ్బంది ఇటువంటి సంఘటన జరుగుతున్నప్పుడు ఎందుకు తగిన చర్యలు



తీసుకోలేదు అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. లక్షలాది మీద తాగే నీరు కనిష్టమవుతున్నప్పుడు ప్రధాన రహదారికి ప్రక్కనే జరుగుతున్న సంఘటనలు అధికారులు గమనించకపోవడం వారు ఉద్యోగ బాధ్యతలు ఎ స్థాయిలో నిర్వహిస్తున్నారు అర్థమవుతుంది. ప్రతిరోజు ప్రజలకి స్వచ్ఛమైన తాగలేరు అందించాలన్న అధికారులు ఇటువంటి సంఘటన జరుగుతున్న విషయాన్ని గుర్తించి తగర చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# రైతులు సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలి.

### రాష్ట్ర సర్వే, సెటిల్మెంటు, ల్యాండు రికార్డ్ డైరెక్టరు రోణశికి కుర్మనాథ్.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.

భూముల్లో నిర్వహిస్తున్న రీసర్వేల్లో రైతులను భాగస్వాములను చేసేలా ముందుగానే సమాచారం అందించి వారి సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలని, ఈ కేవైసీ తప్పనిసరిగా నమోదు చెయ్యాలని రాష్ట్ర సర్వే, సెటిల్మెంటు అండ్ లాండు రికార్డ్స్ డైరెక్టరు రోణంకి కూర్మనాథ్ అన్నారు. మంగళవారం పెదపాడు మండలం తాళ్లముడి గ్రామంలో నిర్వహిస్తున్న రీ-సర్వే కార్యక్రమాన్ని ఆయన జిల్లా రెవిన్యూ, సర్వే అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు సమక్షంలో సర్వే జరగడంతో అయన హర్షం వ్యక్తం చేశారు. రీసర్వేలో తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకత ఉండేందుకు రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వే మొదలు పెట్టేరోజున తప్పనిసరిగా సంబంధిత రైతులు లేదా కుటుంబ సభ్యులు క్షేత్ర స్థాయిలో తప్పక ఉండాలని, సర్వే పూర్తయిన తరువాత డాక్యుమెంటు వెరిఫికేషన్ ద్వారా సరిహద్దులు నిర్ణయం రైతు సమక్షంలోనే నిర్వహించాలన్నారు. రైతులు



చేతికి సరైన కొలతలతో కూడిన పట్టాదారు పాసుపుస్తకం అందజేసే వరకూ సమాచారం తప్పనిసరిగా అందించేలా చూడాలని జిల్లా సర్వే సహాయ సంచాలకులను షేక్ అన్సారీను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రీసర్వేలో తప్పులు పునరావృతం కాకూడదనే ఉద్దేశంతో భూ సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రైతులు సమక్షంలోనే రీసర్వే నిర్వహించే విధంగా రీసర్వే 2.0 నిర్వహిస్తున్నామని అన్నారు. రీసర్వే నిర్వహించిన తరువాత నోటీసు రూపంలో రైతులకు చూపించిన భూహద్దులు ప్రకారం భూవివరాలను తెలియజేయడం, డాక్యుమెంట్లతో సరిపోల్చుకుని నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కేవైసీ చేయించడం ద్వారా రైతులు సమక్షంలో సర్వే నిర్వహించడంతో పాటు రైతులకు అన్ని విధాలా సమాచారం అందిస్తూ ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రీసర్వేల్లో ఫేజ్-1లో 628, ఫేజ్-2 లో 748, ఫేజ్-3 లో 729, ఫేజ్-4 లో 1645 గ్రామాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,800 బృందాలతో అత్యాధునిక రోవర్స్ తో సర్వే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. క్షేత్ర స్థాయిలో భూవివరాలు, డాక్యుమెంటు పరంగా గల వివరాలను రైతులు సమక్షంలోనే సరిపోల్చుతూ ఇకముందు ఎటువంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులు సంతృప్తి చెందే విధంగా రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఫేజ్-5 లో రాష్ట్ర వ్యాప్తంగా 1,343 గ్రామాలలో రైతులతో కలిసిమెలిసి క్షేత్రస్థాయిలో రీసర్వే నిర్వహిస్తున్నామన్నామని, రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలెదురైతే తక్షణ పరిష్కారం చేసే విధంగా కార్యాచరణ రూపొందించినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ విధానాలు పరంగా 2027 మార్చి నాటికి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు తమ అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే సహాయ సంచాలకులు షేక్ అన్సారీ, ఏలూరు డివిజన్ సర్వే ఇన్స్పెక్టర్ కె.యస్.మూర్తి, రీసర్వే డిప్యూటీ తహశీల్దారు కె.దుర్గారావు, మండల సర్వేయరు సాయికృష్ణ, రెవెన్యూ, సర్వే సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో వైఎస్సార్‌సీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

### స్థానిక ఎన్నికలకు శ్రేణులు సిద్ధం కావాలి: బొత్స సత్యనారాయణ.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రావులపాలెం సీఆర్‌సీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, కోనసీమలో వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే వెన్నెముక అని అన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**'వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన' కార్యక్రమం**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని సమావేశంలో




విమర్శించారు. ఈ నేపథ్యంలో 'వెన్నుపోటు పార్టీ, వెన్నుపోటు పాలన' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ హామీలు, ప్రస్తుత పాలన మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

**స్థానిక ఎన్నికలపై దృష్టి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని బొత్స సూచించారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలను సమీకరించి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

**ఐడెంటిటీ కార్డుల పంపిణీ**

సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులకు బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా వైఎస్సార్‌సీపీ ఐడెంటిటీ కార్డులను అందజేశారు. పార్టీ కార్యక్రమాల్లో ప్రతి స్థాయి నాయకుడు చురుకుగా పాల్గొనేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**చిర్ల జగ్గిరెడ్డి పిలుపు**

జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ,



కోనసీమ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా పనిచేయాలని కోరారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అమలాపురం పార్లమెంటరీ పరిశీలకులు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణుల భారీ హాజరుతో రావులపాలెం సీఆర్‌సీ ప్రాంగణం నినాదాలతో మార్మోగింది. సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# రూ.1.70 కోట్ల గ్రామ పంచాయతీ నిధులు పక్కదారి

- పేరూరు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్.
- కొత్తపేటలో ఇంటి పన్నుల సొమ్ము స్వాహా
- విచారణలో అక్రమాలు వాస్తవమేనని తేల్చిన అధికారులు.
- చర్యలు తీసుకున్న పంచాయతీరాజ్ కమిషనర్

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట గ్రామ పంచాయతీలో సుమారు రూ.1.70 కోట్ల ఇంటి పన్నుల సొమ్ము పక్కదారి పట్టిన వ్యవహారంలో అప్పటి పంచాయతీ కార్యదర్శి వేగుళ్ల వెంకట రామన్‌పై రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఎం.కృష్ణతేజ సస్పెన్షన్ వేటు వేశారు. ప్రస్తుతం ఆయన అమలాపురం మండలం



పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నేపథ్యంలో ఈ మేరకు జారీ చేసిన ఉత్తర్వులు సోమవారం అమలాపురం ఎంపీడీఓ కార్యాలయానికి చేరాయి. వెంకట రామన్ 2016-17 నుంచి 2023-24 వరకు కొత్తపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఆయన హయాంలో ఇంటి పన్నుల వసూళ్లకు సంబంధించిన భారీ మొత్తంలో సొమ్ము దుర్వినియోగమైనట్లు ఆరోపణలు రావడంతో స్థానికులు ఆందోళనకు దిగారు. ఈ వ్యవహారంపై గత ఏడాది సెప్టెంబరులో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ)కు ఫిర్యాదు చేశారు.

**విచారణలో అక్రమాలు వెలుగులోకి :**

ఫిర్యాదులపై రామచంద్రపురం డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యాలయ రికార్డులను పరిశీలించగా, ప్రభుత్వ ఖజానాకు జమ కావాల్సిన సుమారు రూ.1.70 కోట్ల నిధులు జమ కాలేదని విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ నిధులు పక్కదారి పట్టినట్లు నివేదికలో పేర్కొన్నారు. అలాగే భవన నిర్మాణాల లే అవుట్ ఫైళ్లు, పారిశుధ్య సామగ్రి కొనుగోలుకు సంబంధించిన రికార్డులు మాయమైనట్లు కూడా విచారణలో గుర్తించినట్లు సమాచారం. డివిజనల్ పంచాయతీ అధికారి సమర్పించిన విచారణ నివేదిక ఆధారంగా పంచాయతీరాజ్ కమిషనర్ వెంకట రామన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వెంకట రామన్ ప్రస్తుతం అమలాపురం మండలం పేరూరు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆయనకు అమలాపురం ఎంపీడీఓ ఉండ్రు బాజ్జీరాజు సోమవారం తన కార్యాలయంలో సస్పెన్షన్ ఉత్తర్వులు అందజేశారు.



## పత్తిపైరులో చీడపీడలపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి

చాట్రాయి మండలంలోని నరసింహారావు పాలెం, బూరుగూడెం,చనుబండ గ్రామాలలో 300 ఎకరాల వరకు ప్రత్తి పంటను సాగు చేయడం జరిగినదని పత్తిపైరులో చీడపీడల పై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి శివశంకర్ అన్నారు. నరసింహారావు పాలెం, బూరుగుగూడెం , చనుబండ గ్రామాలలోని పత్తిపైరులు మంగళవారం పరిశీలించడం జరిగిందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో నీటి నివారణ నీటి ఎద్దడి లేకుండా చూసుకోవడం చాలా ముఖ్యం . పత్తి పంటలో పూతదశ (45 –50 రోజులు) కాయలు ఊరేదశ (70 - 80 రోజులు) నీటి అవసరం చాలా కీలకమైనవి నేల స్వభావాన్ని బట్టి 15 నుండి 20 రోజులు వ్యవధిలో తేలికపాటి తడులు ఇవ్వాలి.బిందు సేద్యం ద్వారా నీటి ఆదాతో పాటు కలుపు సమస్య తగ్గుతుందని అన్నారు. ప్రధానంగా ఆకు మచ్చ తెగుళ్ల లేదా వేరు కుళ్ళు తెగుళు వచ్చినప్పుడు ఒక లీటర్ నీటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బన్డిజం 1–3 గ్రాములు లేదా మంకోజెబ్ 2.5 గ్రాములు కలిపి చెట్టు తడిచేలా స్ప్రే చేయవలెను. రసం పీల్చే పురుగులు ఉన్నట్లయితే తయోమి తాక్సమ్ అనే మందును 60 గ్రాములు ఎకరానికి 150 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయవలెను (లేదా) ఇమిడాక్లోప్రిడ్ మందు 50 ఎ.శ్రీను 150 లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయవలెను. ప్రత్తి పంట పై ప్రస్తుత పరిస్థితుల్లో 13.0.45 మందును (లేదా) 19.19.19 ఎకరానికి ఒక 1కేజీ స్ప్రే చేసిన యెడల మంచి దిగుబడి సాధించవచ్చు అని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ దరఖాస్తుల స్వీకరణలో క్రమబద్ధత పాటించాలి

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం కొత్త ఈదర గ్రామ సచివాలయంలో నూతన వృద్ధాప్య పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా మంగళవారం కొంతసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న నూజివీడు సబ్‌కలెక్టర్ వినూత్న ఆదేశాల మేరకు ఆగిరిపల్లి ఎంపీడీవో అబ్దుల్ సలాం సచివాలయానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్ది సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చిన వారికి ముందుగా వరుస క్రమంలో టోకెన్లు జారీ చేసి, టోకెన్ నంబర్ ఆధారంగానే దరఖాస్తులను స్వీకరించి పరిశీలించాలని సూచించారు. ప్రతి దరఖాస్తుదారుడు పింఛన్‌కు సంబంధించిన అర్హతను నిర్ధారించే తగిన ఆధారాలను తప్పనిసరిగా దరఖాస్తుతో పాటు సమర్పించేలా అవగాహన కల్పించాలని గ్రామ ఎంఎస్‌కే, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తును నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించాలని, దరఖాస్తుల స్వీకరణ సమయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని ఎంపీడీవో సూచించారు.

## రామచంద్రపురం పట్టణంలో గణపతి ఉత్సవ కమిటీ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం




రామచంద్రపురం పట్టణంలో శివాలయ ప్రాంగణంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజకవర్గ గణపతి ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు . కాకినాడ ఖండ కార్యదర్శి తుమ్మలపల్లి నాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామచంద్రపురం డి.ఎస్.పి శేషు, ఎస్ఐ నాగేశ్వర రావు పాల్గొన్నారు. ఈనెల 14వ తేది నుంచి జరగనున్న గణపతి నవరాత్రి మహోత్సవములకు గణపతి ఆలయములు, మండప నిర్వహకులు తప్పనిసరిగా సింగిల్ విండో పథకం ఆన్లైన్ ద్వారా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు .భక్తి భావనతో సాంప్రదాయ గణపతి విగ్రహాలు ఏర్పాటు చేయాలని పందిరి వద్ద సినిమా పాటలు, డీజేలు, పెట్టి హిందూ ధర్మాన్ని అవహేళన చేయవద్దని, కేవలం భక్తి భావనతో మాత్రమే గణపతి నవరాత్రులు నిర్వహించుకోవాలని, సాంప్రదాయ పద్ధతుల్లో కోలాటం భజన కార్యక్రమంతో ఊరేగించి నిమజ్జనం చేయాలని నిర్వాహకులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్టు చైర్మన్ చెరుకుపల్లి గణేష్ శర్మ, బాల భక్త సమాజం, రైస్ పేట లక్ష్మి గణపతి ఆలయం, వివిధ మండప నిర్వహకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వం ప్రత్యేకత

### ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఫిజియోథెరపీ డే వేడుకలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం హాజరై కేక్ కట్ చేసి వైద్యులు, ఫిజియోథెరపిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ ఆధునిక వైద్య రంగంలో ఫిజియోథెరపీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అనేక రకాల కండరాలు, నరాలు, కీళ్ల సంబంధిత సమస్యలను ఎలాంటి మందులు వినియోగించకుండా ఫిజియోథెరపీ ద్వారా సమర్థవంతంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రమాదాలు, పక్షవాతం, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు వంటి సమస్యల నుంచి రోగులు త్వరగా కోలుకునేందుకు ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలోని ఫిజియోథెరపీ యూనిట్‌కు అవసరమైన పరికరాలను సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా సమకూరుస్తామని ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే రూ.16 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డయాలసిస్ యూనిట్‌ను త్వరలోనే ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబురావు, డాక్టర్ కె. హేమంత్ చక్రధర్, డాక్టర్ ఓ. ప్రసన్న, డాక్టర్ ఎం.బి. లోకనాథ్, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ మౌనిక, డాక్టర్ సుష్మిత, నర్సింగ్ సూపరింటెండెంట్ జయప్రద, ఎం. చంద్రావతి , బి. మేఘన, ఎం. సాయి లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సీఎం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం అంబాజీపేట మండలం, ఇరుసుమండ గ్రామంలో భూ పరిపాలన కమిషనర్ జయలక్ష్మి,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ వై.ఖోమ్. నైడియా దేవి తో కలిసి సభా స్థలి, హెలిప్యాడ్, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ వంటి అంశాలపై అంబాజీపేట పేట మండలం జయంతి నగర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారుల కుటుంబాలకు స్వయంగా వెళ్లి పట్టాదారు పాసు పుస్తకాల వివరాలు పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ అమలాపురం కె. సరళావతి, కొత్తపేట ఆర్డీఓ జి.వి.వి సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్స్ కె. ప్రభాకర్,తహసీల్దార్ చిన బాబు, రాజోలు తహసిల్దార్ భాస్కర్ రావు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవయవం కోల్పోయినా.. ఆత్మవిశ్వాసం కోల్పోనివ్వని హీల్

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



పుట్టుకతో లేదా ప్రమాదాల కారణంగా అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందిస్తూ వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్న హీల్ సంస్థ సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ కార్యదర్శి వి. రామస్వామి అన్నారు. తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో విశ్రాంత ఏపీ జెన్‌కో ఇంజినీర్ల ఆర్థిక సహకారంతో విజయవాడకు చెందిన దివ్యాంగుడు కె. అప్పల నాయుడికి కృత్రిమ కాలును రామస్వామి అందజేశారు. నిరుపేద పిల్లలకు ఉచిత విద్య, వసతి కల్పించడంతో పాటు అంధ బాలల కోసం పాఠశాలలను నిర్వహిస్తూ, అవయవాలు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలను అందిస్తున్న హీల్ సంస్థ సేవలు ఎందరో దివ్యాంగులకు తోడ్పాటుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశాఖపట్నం పారా స్పోర్ట్స్ అధ్యక్షుడు డా. షీతల్ మదన్, హీల్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణాభివృద్ధికి మంత్రి నిమ్మల కృషి ఆదర్శం

### రూ.1.62 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాల, పాలమూరు గ్రామాల్లో రూ.1.62 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులు మంగళవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్నిమ్మలరామానాయుడు ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేయడంతో ఈ పనులు పూర్తయిప్రారంభోత్సవం జరుపుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలను గుర్తించి రహదారులు, డ్రైనేజీలు, కమ్యూనిటీ భవనాలు తదితర అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తున్నారని తెలిపారు. ప్రజల ఆశయాలే అభివృద్ధి అజెండాగా తీసుకుని ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు అందేలా మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ గ్రామాల రూపురేఖలు మార్చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో శివదేవుని చిక్కాల గ్రామంలో కూటమి నాయకులుపాముల రజిని , కామిశెట్టి అయ్యప్ప నాయుడు ,ఇంటి శ్రీరాముడు, కలిదిండి రామచంద్ర రాజు ,నీలం నారాయణమూర్తి (తాతాజీ),సాధనాల ఉదయభాస్కర్ ,కోటిపల్లి సత్యనారాయణ స్వామి( చినబాబు ),ఈదర సత్యనారాయణ( చౌదరి)మాజీ సర్పంచ్ దిడ్ల మణి వజ్రం, దిడ్ల కృష్ణమూర్తి పాలమూరు లో పనుతులసూర్యచంద్రరావు, పంతుల మణిబాబు ,బొంగ జ్ఞాన ప్రకాష్ ,పంచదార స్వామి నాయుడు ,కొక్రిమెట్ట నాగేశ్వరరావు,అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి.

ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి

వినాయక చవితి పండుగనుపురస్కరించుకొని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు, పూజా కార్యక్రమాలు , నిమజ్జన కార్యక్రమాలకు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చాట్రాయి ఎస్.ఐ. డి రామకృష్ణ మంగళవారం తెలిపారు.విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రదేశం ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా రోడ్లకు అడ్డంగా, విద్యుత్ తీగలకు సమీపంలో విగ్రహాలను ఏర్పాటు చేయరాదని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలను ఏర్పాటు చేసే మండపాల వద్ద జజ కామెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు. వినాయక చవితి వేడుకల్లో మైకులు, డీజేలు మరియు ఇతర సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి కూడా సంబంధిత అనుమతులు తీసుకోవాలని, నిర్ణయించిన సమయాల్లోనే శబ్ద పరికరాలను వినియోగిస్తూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సందర్భంగా పోలీసుల సూచనలు, నిర్దేశించిన మార్గాలను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సెప్టెంబర్ 14 వ తేదీ నుండి వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక మంటపాల ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అమలు చేస్తోందని, అనుమతుల కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పూర్తిగా ఉచితమని తెలిపారు.

వినాయక చవితి మరియు నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు పోలీసు శాఖకు సహకరించాలని ఎస్.ఐ. డి రామకృష్ణ కోరారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కొత్త పెన్షన్ దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.




ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సచివాలయ సిబ్బంది, అధికారులు స్పందించి పనిచేయాలని ఎంపీపీ కారం లక్ష్మి సూచించారు. మండలంలోని రేకపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రూములో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి మాట్లాడుతూ దరఖాస్తుదారులను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పకుండా అవసరమైన పత్రాలు, ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, పీసా కమిటీ సభ్యులు వేటగాని సూరి తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడి మండల తుది ఓటర్ల జాబితా ప్రకటన

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి




జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో తాళ్లపూడి మండలం లో ఓటర్ల జాబితా సిద్ధమైందని, కులాలవారి ఓట్ల లెక్కింపు కూడా పూర్తయినట్లు తాళ్లపూడి ఎంపీడీఓ ఎస్. వేణు గోపాల రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఫైనల్ ఓటర్ల జాబితా ప్రకటించినట్లు తెలిపారు. తాళ్లపూడి ఓటర్లు మొత్తం 41881 మంది ఉండగా, పురుషులు 20506, మహిళలు 21375, బి. సి ఓటర్లు 11097, ఎస్సి ఓటర్లు 13636, ఎస్టీ ఓటర్లు 558 మంది ఓటర్లున్నట్లు వెల్లడించారు. ఓటర్ జాబితాలను ఏ గ్రామానికి ఆ గ్రామం సచివాలయాల వద్ద తుది జాభితాలు ప్రకటించినట్లు తెలిపారు. మండల స్థాయిలో తుది జాబితా ప్రకటన చేసారు.

## మేము వదిలి పెట్టేది ఊరిని కాదు మా జీవితాలను

(పోలవరం నిర్వాసితుల ఆవేదన)




ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం

పోలవరం ముంపులో ఉన్న వడ్డిగూడెం గ్రామస్తుల ఆవేదన నను అధికారులు పట్టించుకోవాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితులవుతున్న మేము వదిలి పెట్టేది ఊరిని కాదు మా జీవితాలను అని నిర్వాసిత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పోలవరం ముంపులో ఉన్న వడ్డిగూడెం గ్రామస్తులు శబరీ గోదావరి సంగమ తీరంలో కొత్తపల్లిలో పునరావసం మాకు వద్దు అంటూ నినాదాలు తీస్తూ జలదీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసిత ప్రజలు మాట్లాడుతూ మా బంధు వర్గాలు చుట్టుపక్కల గ్రామ ప్రజలు, మాకు తెలిసిన మా కుటుంబాలతో పరిచయాలు, అనుబంధాలు, బంధాలతో ఉన్న నిర్వాసితులందరూ తాడువాయి, కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల్లో ఇళ్ల కేటాయింపులు చేయగా, మమ్మల్ని కొత్తపల్లి పంపించి మమ్మల్ని ఒంటరి వారీని చేయవద్దని, కొత్తపల్లి వెళ్లడం తమకు ఇష్టం లేదని పోలవరం ప్రాజెక్టులు నీటిలో జల సమాధి అవుతాము గాని కొత్తపల్లి మాత్రం వెళ్లమని వడ్డీగూడెం గ్రామస్తులు ముక్తకంఠంతో తమ గోడును వ్యక్తం చేశారు.

## కోలంకలో కైలాస భూమి కోసం 20 సెంట్లు భూదానం

–దాతలను అభినందించిన వాశంశెట్టి సత్యం.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు.

కాజులూరు మండలం కోలంక గ్రామంలో కైలాస భూమి ఏర్పాటుకు 20 సెంట్లు భూమిని విరాళంగా అందించిన బొండా శ్రీరామమూర్తి మనవడు గోపాలరావు, ఉదయగిరి ముత్యాలు పిండిప్రోలు భీమశంకరంలను కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కైలాస భూమి కోసం భూదానం చేయడం గొప్ప సామాజిక సేవ అని కొనియాడారు. వ్యక్తిగత ఆస్తిని సమాజ ప్రయోజనాల కోసం త్యాగం చేయడం అరుదైన విషయం అని, దాతల సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కైలాస భూమి ఏర్పాటుతో గ్రామ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి చరిత్రలో ఈ దాతల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. గ్రామ సంక్షేమం కోసం ముందుకు వచ్చిన దాతలను గ్రామస్తుల తరఫున అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. ప్రజా ప్రయోజనాల కోసం సహకరించే ఇటువంటి మహోన్నత కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. సమాజ హితం కోసం భూదానం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సేవలను ఎప్పటికీ గ్రామ ప్రజలు గుర్తుంచుకుంటారని సత్యం అన్నారు. ఈసందర్భంగా పెట్టా గోపాలరావు నామ సూరిబాబు ,బూరెల పెద్దకాపు, బొండా కృష్ణ, నందికొల్ల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 6

బుధవారం 9 సెప్టెంబరు 2026


## శ్రీ మాతమ్మ తిరునాళ్లకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సారె సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని సికె పల్లి పంచాయతీ చిట్టతూరు గ్రామం లోని ఆది ఆంధ్రవాడ లో నిర్వహిస్తున్న మాతమ్మ తిరునాళ్లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మంగళవారం హాజరయ్యారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి మాతమ్మకు తెచ్చిన సారెను భక్తి శ్రద్ధలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత మాతమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం సూరావారిపల్లిలో పార్టీ సీనియర్ నేత బిక్కిరెడ్డిని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పరామర్శించారు. అమ్మవారికి సారె సమర్పణలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సిద్ధమునిరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి మొగిలిరెడ్డి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు కేశవులురెడ్డి, మండల కల్చరల్ వింగ్ అధ్యక్షులు భాస్కరయ్యలతో పాటు గ్రామస్తులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఐ.టి.ఐలో సెప్టెంబర్ 15న 'ప్రైమ్‌మినిస్టర్ నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా



ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి

ప్రభుత్వ మరియు ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ.టి.ఐ) లలో ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం తిరుపతి జిల్లాలోని ప్రముఖ, గుర్తింపు పొందిన పరిశ్రమలలో అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ తిరుపతి ప్రిన్సిపాల్/కన్వీనర్ పి. గణేష్ తెలిపారు.

గౌరవనీయులైన ప్రధానమంత్రి గారి పిలుపు మేరకు 'స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్ షిప్' వారి ఆధ్వర్యంలో 'ప్రైమ్‌మినిస్టర్ నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా' ను 15-09-2026 న ఉదయం 10:00 గంటలకు తిరుపతి ప్రభుత్వ ఐ.టి.ఐ నందు నిర్వహించనున్నారు.

**ముఖ్య వివరాలు:**

విభాగం: వివిధ రకాల బహుళ జాతీయ కంపెనీల మరియు టిటిడి తిరుపతి వారు ఈ అప్రెంటిస్‌షిప్ మేళాలో పాల్గొననున్నారు.అర్హత: ఐ.టి.ఐ పాస్ అయిన విద్యార్థి/విద్యార్థినులు. కార్యక్రమ ఉద్దేశం.స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా పిలుపు మేరకు అభ్యర్థులకు పారిశ్రామిక శిక్షణ/అప్రెంటిస్‌షిప్ కల్పించడం.ఐ.టి.ఐ పూర్తి చేసిన అర్హులైన విద్యార్థి, విద్యార్థినులందరూ ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ పి. గణేష్ గారు కోరారు.మరిన్ని వివరాలు మరియు సమాచారం కొరకు అప్రెంటిస్‌షిప్ అడ్వైజర్ పి. జనార్ధన (ఫోన్: 9533717170, 9441647174) సంప్రదించగలరు.

## బాలసుబ్రమణ్యం ని అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి

ప్రజా భూమి ప్రతినిధి-తొట్టంబేడు



దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యంని ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనను విజయవంతం ముగించుకుని రావడంతో తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.యన్.కుమార్ అభినందించారు. ఫిన్లాండ్‌లో ఒత్తిడి లేదనీ విద్యా బోధన,మరియు ఆనంద అభ్యసనం పరిశీలించిన విష యాలను బాలు డి.ఇ.ఓ.కి వివరించారు.అలాగే ఈ సంవత్సరం మహారాష్ట్ర ప్రభుత్వం తాను రాసిన గేయాలు పాఠ్యాంశాలుగా వచ్చిన పుస్తకాలను చూపించారు. ఆయన పుస్తకాల్లో బాలు గేయాలను చదివి ముఖ్యం గా "ఆటంటే మా కిష్టం" గేయం లో పాత తరం ఆటలను గుర్తుకు తెస్తూ నేటి తరానికి పరిచయం చేయడం అభినందనీయమని జిల్లా ఖ్యాతిని మరింత ముందుకు తీసుకుని వెళ్ళాలని ఆకాంక్షించారు.

## తిరుమల శ్రీవారి ఆలయ గోపురంపై ఉన్న శ్రీకృష్ణుడి విగ్రహం దెబ్బతిన్న విషయాన్ని టీటీడీ సిబ్బంది ముందుగానే గుర్తించడం జరిగింది.

ఈ ఘటనలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోలేదు.



ప్రజా భూమి ప్రతినిధి-తిరుమల

శ్రీవారి ఆలయ మహా గోపురంపై వందలాది విగ్రహాలు ఉన్న విషయం తెలిసిందే. దీర్ఘకాలంగా ఎండ, వర్షాలకు గురికావడంతో కొన్ని విగ్రహాలకు మరమ్మతులు అవసరం అయ్యే అవకాశం ఉంటుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ గోపురానికి పెయింటింగ్, మరమ్మతుల పనులు చేపడుతున్న సమయంలో విగ్రహాల పరిస్థితిని పరిశీలించి, అవసరాన్ని బట్టి విగ్రహాలకు మరమ్మతులు చేయడంగానీ లేదా వాటి స్థానంలో కొత్త విగ్రహాలను ఏర్పాటు చేయడం టీటీడీ చేపడుతోంది.ఇదే క్రమంలో గోపురానికి పెయింటింగ్, మర మ్మతుల పనులు చేపడుతున్న సమయంలో శ్రీకృష్ణుడి విగ్రహానికి మరమ్మతులు అవసరమైన విషయాన్ని టీటీడీ గుర్తించింది. వెంటనే సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టా రు.ఈ ఘటనపై వాస్తవాలను తెలుసుకోకుండా దురుద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం సరికాదని టీటీడీ స్పష్టం చేస్తుంది.ఆలయ పవిత్రతకు సంబంధించిన అంశాలపై భక్తుల్లో అపోహలు, ఆందోళనలు కలిగించేలా దుష్ప్రచారం చేయవద్దని టీటీడీ హితవు పలికింది.

### మట్టి వినాయకుడిని పూజిద్దాం..

# పీఓపీ వినాయకుల పూజలను రద్దు చేద్దాం

- పర్యావరణ పరిరక్షణతో పాటు కుమ్మరి కుటుంబాలకు అండగా నిలవాలి
- అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలి
- కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు తరతరాలుగా విగ్రహాల తయారీని జీవనోపాధిగా చేసుకుంటున్న కుమ్మరి కుటుంబాలను ఆదుకోవాలని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ పిలుపునిచ్చారు. మట్టి వినాయకుడిని పూజించడం అనేది కేవలం సంప్రదాయాన్ని పాటించడం మాత్రమే కాకుండా ప్రకృతిని కాపాడటం, స్థానిక కళాకారులను ప్రోత్సహించడం, భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని అందించడం వంటి అనేక ప్రయోజనాలను కలిగి ఉందని ఆయన అన్నారు.మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలు సహజసిద్ధమైనవని, నీటిలో నిమజ్జనం చేసినప్పుడు సులభంగా కరిగిపోయి మట్టిలో కలిసిపోతాయని తెలిపారు. మట్టిలో సహజంగా లభించే పదార్థాలతో తయారు చేయడం వల్ల పర్యావరణంపై పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. అంతేకాకుండా మట్టి వినాయక విగ్రహాల తయారీ ద్వారా కుమ్మరులకు ఉపాధి లభిస్తుందని, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితికి కొంతమేర అండగా నిలిచినట్లవుతుందని పేర్కొన్నారు.

**పీఓపీ విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు.**

ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారు చేసే వినాయక విగ్రహాల వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందని పొన్నా రవికుమార్ అన్నారు. పీఓపీ నీటిలో సులభంగా కరగకపోవడంతో నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటలు, నదులు, ఇతర జలవనరుల్లో అవశేషాలు పేరుకుపోయే అవకాశం ఉందన్నారు. విగ్రహాలకు ఉపయోగించే రంగులు, పెయింట్లు, ఇతర రసాయన పదార్థాలు కూడా నీటి నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.పీఓపీ విగ్రహాలు నిమజ్జనం అనంతరం పూర్తిగా కరిగిపోకుండా నీటిలో మిగిలిపోయి జలవనరుల్లో వ్యర్థాల సమస్యను పెంచుతున్నాయని, దీనివల్ల నీటి జీవవ్యవస్థకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పండుగల అనంతరం చెరువులు, కుంటలు, కాలువల్లో పేరుకుపోయే విగ్రహాల అవశేషాలను తొలగించడం అధికారులకు అదనపు భారంగా మారుతోందని పేర్కొన్నారు.



అధికారులు కఠినంగా వ్యవహరించాలి.ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, కాలుష్య నియంత్రణ శాఖలు, సంబంధిత అధికార యంత్రాంగం విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పొన్నా రవికుమార్ కోరారు.పీఓపీ వినాయక విగ్రహాల తయారీ, విక్రయాలు, వినియోగంపై ఉన్న నిబంధనలను క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో మట్టి వినాయక విగ్రహాలు అందుబాటులో ఉండేలా కుమ్మరి కుటుంబాలకు ప్రత్యేక స్థలాలు, అవసరమైన మట్టి, ఆర్థిక సహాయం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు."మట్టి వినాయకుడిని పూజిద్దాం.. మన సంస్కృతిని కాపాడుకుందాం.. మన చెరువులను, నదులను, ప్రకృతిని రక్షిద్దాం.. కుమ్మరి కుటుంబాలను ఆదుకుందాం" అని పొన్నా రవికుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వినాయక చవితి సందర్భంగా ప్రతి కుటుంబం ఒక మట్టి వినాయక విగ్రహాన్ని పూజించేలా ప్రజలు ముందుకు రావాలని, పర్యావరణహిత పండుగ నిర్వహణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# సీఎం చేతుల మీదుగా ఎస్వీ మ్యూజియం ప్రారంభానికి ఏర్పాట్లు

## బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మొబైల్ సిగ్నల్ వ్యవస్థ పటిష్ఠానికి చర్యలు

ప్రజా భూమి ప్రతినిధి-తిరుమల

తిరుమలలో భక్తులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఎస్వీ మ్యూజియం ప్రారంభోత్సవానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా మ్యూజియాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకున్న మ్యూజియం పనులను టీటీడీ అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.మ్యూజియంలోని అన్ని విభాగాల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను అదనపు ఈవో ఆదేశించారు. భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మ్యూజియం నిర్వహణకు సంబంధించి టీసీఎస్ బృందానికి అవసరమైన సూచనలు అందిస్తూ, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

**బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష**

మరోవైపు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై కూడా అదనపు ఈవో సమీక్షించారు. బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా తిరుమల, ఘాట్ రోడ్లు, కాలిబాట మార్గాల్లో మొబైల్ నెట్‌వర్క్ వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవా ల్లో అత్యంత కీలకమైన గరుడసేవ రోజున భారీగా భక్తుల రాక ఉండనున్న నేపథ్యంలో మొబైల్ సిగ్నల్, కమ్యూనికేషన్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్ టవర్ల పనితీరును సంబంధిత సర్వీస్ ప్రొవైడర్లతో కలిసి సమీక్షించారు. భక్తుల రద్దీకి అనుగుణం గా నెట్‌వర్క్ సామర్థ్యాన్ని పెంచి, ఎలాంటి అంతరాయం లేకుండా కమ్యూనికేషన్ సేవలు అందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు అందించేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది.



# శ్రీవారి సేవలో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్





ప్రజాభూమి ప్రతినిధి-తిరుమల

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. తిరుమల విచ్చేసిన యోగి ఆదిత్యనాథ్ వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలను యూపీ సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు అవతారమైన శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించి యావత్ దేశ ప్రజలకు స్వామివారి కృపాకటాక్షాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు.తిరుమలలో టీటీడీ చేపడుతున్న సమర్థవంతమైన క్యూ లైన్ల నిర్వహణ, పరిశుభ్రత, ఆధ్యాత్మిక వాతావరణ పరిరక్షణను ఆయన అభినందించారు. పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీవారి ఆలయంలో కొలువైన శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రస్వామివారి ఉత్సవమూర్తులను కూడా యూపీ సీఎం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గురు శ్రీ రామానుజాచార్య సుమారు 1000 సంవత్సరాల క్రిందట తిరుమలలో ఏర్పాటు చేసిన వ్యవస్థ లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామితో పాటు శ్రీరాముల వారి దివ్య రూపాన్ని కూడా తిరుమలలో నేడు దర్శించుకోవడం ఆనందదాయకమన్నారు. తిరుమల పెద్ద జియ్యంగారు మరియు చిన్న జియ్యంగారు , ప్రధాన అర్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు కూడా ఈ ఉన్నరు.

కాగా ఏపీ మంత్రి నారా యణ, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి తదితరులు యూపీ సీఎం తిరుమల దర్శనంలో పాల్గొన్నారు.అదేవిధంగా టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, ఎస్వీ సుబ్బరాయుడు, డిప్యూటీ ఈవో భాస్కర్ తదితరులు కూడా ఉన్నారు.

## పింఛన్‌కు సర్టిఫికెట్ చిక్కు.....?

### నెల్లూరు జిల్లాలో డప్పు, చర్మ కళాకారుల ఆవేదన

ప్రజా భూమి ప్రతినిధి-గూడూరు

సామాజిక పింఛన్లకు అర్హులైన డప్పు కళాకారులు, చర్మ కళాకారులు దరఖాస్తు చేసుకునే విషయంలో అధికారుల మధ్య స్పష్టత లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సామాజిక పింఛన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు సాంఘిక సంక్షేమ శాఖ జారీ చేసిన కళాకారుల సర్టిఫికెట్ తప్పనిసరి అని అధికారులు చెబుతున్నట్లు కళాకారులు పేర్కొంటున్నారు. అయితే నెల్లూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించగా, కళాకారుల సర్టిఫికెట్ల జారీపై తమకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందిన వెంటనే అర్హులైన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని తెలిపారని సమాచారం.

దీంతో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న వందలాది మంది డప్పు, చర్మ కళాకారులు సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పింఛన్లు అందిస్తామని ప్రకటించినప్పటికీ, దరఖాస్తుకు అవసరమైన ధ్రువపత్రాల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో అర్హులైన వారు నష్టపోయే పరిస్థితి నెలకొందని వారు అంటున్నారు.

**కళాకారుల డిమాండ్**

ప్రభుత్వం వెంటనే స్పందించి సాంఘిక సంక్షేమ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కళాకారులు కోరుతున్నారు. అర్హులైన డప్పు, చర్మ కళాకారులను గుర్తించి వారికి అవసరమైన సర్టిఫికెట్లు తక్షణమే మంజూరు చేయడంతో పాటు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను సులభతరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఎస్వీ రత్నం చారిటబుల్ ట్రస్ట్

ప్రజా భూమి ప్రతినిధి-గూడూరు



గూడూరు పట్టణంలో ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ సీఏ రామ్మోహనరావు కార్యాలయంలో పేద విద్యార్థుల చదువుకు అండగా నిలవడం అభినందనీయమని ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ కొనియాడారు.విద్య, వైద్య రంగాల్లో పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు సీఏ రామ్మోహనరావు తెలిపారు. ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో, కుప్పంలో ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతూ కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన అల్తాఫ్ కుమార్తె ఆయేషా విద్యాభ్యాసానికి ఆయన ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా రామ్మో హనరావు మాట్లాడుతూ... తమ తండ్రి స్థాపించిన 'ఎం. రత్నం ఛారిటీస్' ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్నామని, రాబోయే రోజుల్లోనూ పేద విద్యార్థులకు తమ సహాయ సహకా రాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆయేషా భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి గూడూరు పట్టణ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ... దైవభక్తితో పాటు ప్రజాసేవను ఒక బాధ్యతగా భావించి విద్యార్థులకు చేయూతనందిస్తున్న రామ్మోహనరావు సేవలు ప్రశంసనీయ మని కొనియాడారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా కుటుంబ సభ్యులు వాచి షాపు రాము కుమార్ నాయుడు పయ్యావుల మురళి నాయుడు సందేపూడి రవికుమార్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దయాకర్ కృష్ణారెడ్డి సోనాలి సిల్వర్ ప్యారిస్ మల్లికార్జునరావు విజయ్ నాగేంద్ర మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 7

బుధవారం 9 సెప్టెంబరు 2026


# జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి–చిత్తూరు

చిత్తూరు జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి, పర్యాటకులను ఆకర్షించే విధంగా అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు పెట్టుబడులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా పర్యాటక మండలి సమావేశం మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నరేంద్ర కుమార్ జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలు, వాటి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అందుబాటులో ఉన్న అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని మొత్తం ఆరు పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి వాటి వివరాలను సమావేశంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పులిగుండు ఆలయం వద్దకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాల వంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే అర్ధగిరి అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. భూమిరెడ్డిపల్లి చెరువులో బోటింగ్ సదుపాయాలను అభివృద్ధి చేయడంతో పాటు, గతంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ మరియు ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు, పునరుద్ధరణ పనులను చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గంగినేని చెరువులో బోటింగ్‌కు ఇప్పటికే అనుమతులు ఇచ్చినప్పటికీ కార్యకలాపాలు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలను గుర్తించి, సమస్యలను వెంటనే పరిష్కరించి బోటింగ్‌ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

అదేవిధంగా బుడితిరెడ్డిపల్లి చెరువు వద్ద బోటింగ్ అభివృద్ధికి ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులు ముందుకు వస్తే వారికి అవసరమైన సహకారం అందించి అవకాశాలను కల్పించాలని సూచించారు. ముసలిమడుగు ప్రాంతంలో ఎలిఫెంట్ క్యాంప్, నగరవనం, డెస్టినేషన్ వెడ్డింగ్ సెంటర్ వంటి పర్యాటక అభివృద్ధి అవకాశాలను కూడా పరిశీలించాలని



తెలిపారు. జిల్లాలోని మొగిలి కైగల్ తదితర ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన, ఎలాంటి వివాదాలు లేదా అభ్యంతరాలు లేని భూములను గుర్తించాలని సూచించారు. సంబంధిత భూముల ల్యాండ్ డాక్యుమెంట్లను స్పష్టంగా సిద్ధం చేసి అందుబాటులో ఉంచాలని తెలిపారు. పర్యాటక అభివృద్ధికి అనుకూలంగా ఉన్న భూములు, ప్రాంతాల వివరాలను పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షించవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న పెట్టుబడిదారులను గుర్తించిన అనంతరం వారితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి జిల్లాలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో గుర్తించిన అన్ని పర్యాటక ప్రాంతాలను ఒకేసారి అభివృద్ధి చేయడం కంటే, మొదటి దశలో రెండు లేదా మూడు ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతగా ఎంపిక చేసి, వాటి అభివృద్ధి పనులను పూర్తిగా పూర్తి చేసేందుకు నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆ పనులు పూర్తయిన అనంతరం తదుపరి పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. డీడీసీ ఫండ్ నుంచి సుమారు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు నిధులను వినియోగించి, ముఖ్యంగా అర్ధగిరి ఆలయం, పులిగుండు ఆలయం వంటి ముఖ్యమైన పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి భూమి సమస్యలను పరిష్కరించడం, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం, పెట్టుబడిదారులను ఆకర్షించడం వంటి చర్యలను సమన్వయంతో చేపట్టి చిత్తూరు జిల్లాను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా పర్యాటక శాఖ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి, జిల్లా దేవాదాయ శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఈవో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## 85 రోజుల పోరాటం తర్వాత ఇచ్చిన హామీలకు మూడు నెలలు గడిచినా జాప్యం ఎందుకు?

ప్రజా భూమి ప్రతినిధి–తిరుపతి

స్విమ్స్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం 85 రోజుల పాటు పోరాటం చేసిన అనంతరం అధికారులు ఇచ్చిన రాతపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని స్విమ్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్–సీఐటీయూ డిమాండ్ చేసింది. రేపు జరిగే టీటీడీ పాలకమండలి సమావేశంలో స్విమ్స్ కార్మికుల సమస్యలను చర్చించి పరిష్కారం చూపాలని కోరింది.

సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. వేణుగోపాల్, కార్యదర్శి జి.




రవి, అధ్యక్షులు వి. సూరి తదితరులు మాటాడుతూ.. 2026 ఫిబ్రవరి 27 నుంచి 85 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించామని తెలిపారు. కార్మికులు ఆమరణ దీక్షకు సిద్ధమవుతున్న సమయంలో టీటీడీ ఈవో జోక్యం చేసుకుని సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 2026 మే 22న స్విమ్స్ డైరెక్టర్ మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చారని, ఆ గడువు ఆగస్టు 22తో ముగిసినా సెప్టెంబర్ 8 నాటికి పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. 33 ఏళ్లుగా పనిచేస్తున్న వార్డు బాయ్‌లను శానిటేషన్ విభాగంలో చూపకుండా వారి వాస్తవ విధులకు అనుగుణంగా గుర్తించాలని, వేతనాలు, బకాయిలు, అరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులను నేరుగా స్విమ్స్‌లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని, వార్డు బాయ్‌లకు యూనిఫాంలు, గుర్తింపు బ్యాడ్జీలు అందించాలని కోరారు. రాతపూర్వక హామీల అమలులో మరింత జాప్యం జరిగితే మరో దశ పోరాటానికి సిద్ధమవుతామని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. సమావేశంలో స్విమ్స్ నాయకులు గోపి, జయచంద్ర, వెంకటేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి–గూడూరు

నెల్లూరులో ఈ నెల 10, 11, 12 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మి నారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం గూడూరులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుండి 12 వ తేదీ వరకూ మూడు రోజులపాటు నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏఐటీయూసీ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తేదీ ఉదయం మార్క్సిస్టు తత్వశాస్త్రం అంటే ఏమిటి అనే అంశంపై చలసాని రామారావు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్నం రాజకీయ అర్థశాస్త్రం అంటే ఏమిటి అనే అంశంపై రాధాకృష్ణమూర్తి, సాయంత్రం 4.30 గంటలకు కులం..వర్గం, వర్గ పోరాటాలు సామాజిక న్యాయం అనే అంశంపై కే. రాజశేఖర్ ప్రసంగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 11వ తేదీన ఉదయం భారతదేశ చరిత్ర– సంస్కృతి, నేటి పాలకుల వక్రీకరణ, భారతదేశ కార్మిక కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర ను డీ. సోమసుందర్, ఆర్. రవీంద్రనాద్ లు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు విప్లవ పార్టీ నిర్మాణ ఆవశ్యకత, కార్మిక రంగంలో పార్టీ నిర్మాణం ఎలా అనే అంశంపై జీవీఎస్. సత్యనారాయణ మూర్తి, సాయంత్రం అసంఘటిత రంగ సమస్యలు, సామాజిక భద్రత చట్టాలు– వాటి అమలు తీరుతన్నులు అంశంపై ఎస్. వెంకట సుబ్బయ్య అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు



వాటి అమలు, ఏఐటీయూసీ సంఘాల నిర్మాణం మన కర్తవ్యం అంశాలపై ఎల్. నాగ సుబ్బారెడ్డి, 12వ తేదీ ఉదయం 9.30 గంటలకు కార్మిక చట్టాల రద్దు లేబర్ కోడ్ అమలు, కార్మికుల సామాజిక భద్రతా ఆవశ్యకత పై బీవీవీ. కొండల్ రావు, 11.30 గంటలకు నేటి జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, మన కర్తవ్యాలు అనే అంశంపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య, మధ్యాహ్నం కార్మిక సమస్యలు, న్యాయపోరాటాలు.. పరిష్కార మార్గాలు అనే అంశంపై జే. రాజా రెడ్డి, సాయంత్రం నేటి పరిస్థితులలో బలమైన కార్మిక సంఘం (ఏఐటీయూసీ) నిర్మాణం – పని విధానం –భవిష్యత్తు కార్యక్రమాలపై వెంకట సుబ్బయ్య ప్రసంగిస్తారు. సాయంత్రం 4.30 గంటలకు చర్చలతో రాజకీయ శిక్షణా తరగతులు ముగిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయ, సామాజిక అవగాహనను పెంపొందించుకునేందుకు తప్పనిసరిగా శిక్షణా తరగతులకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు సీవీఆర్. కుమార్, నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం... పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములమవుదాం.

–కమిషనర్ ఎం.జయకృష్ణ పిలుపు.



ప్రజా భూమి ప్రతినిధి–తిరుపతి

తిరుపతి నగర ప్రజలందరూ మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణలో ఇతోదికంగా భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇందిరామైదానం లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మంటపాల అనుమతుల మంజూరు హెల్ప్ లైన్ సెంటర్ ను మంగళవారం కమిషనర్ సందర్శించారు. వినాయక చవితికి మంటపాల అనుమతుల ధ్రువపత్రాలను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిమజ్జన ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలుపారు. నగరంలో వినాయక చవితి వేడుకలు భక్తిబావంతో జరుపుకునేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. చవితి వేడుకలు నిర్వహించే వారు మంటపాల ఏర్పాటుకు అన్ని విభాగాల అధికారుల కార్యాలయాలకు వెళ్లకుండా ఒకే చోట అన్ని అనుమతులు ఇచ్చేలా ఈ సింగిల్ విండో కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిర్వాహకులు అందరూ ఇక్కడ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. నగరంలో చవితి వేడుకల నిర్వహణపై ఇప్పటికే పలు సూచనలు, నిబంధనలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అందరూ వాటిని తప్పకుండా పాటించాలని, భక్తి భావంతో ఆనందంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం రోజు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటించాలని, ఉత్సవ కమిటీ నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఉత్సవ కమిటి కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు ఆర్.సి.మునికృష్ణ, నవీన్ కుమార్ రెడ్డి, గుండాల గోపినాథ్, మాంగాటి గోపాల్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

## రజకులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

–వైసీపీ నాయకుడు బొమ్మగుంట రవి ఆరోపణ



ప్రజా భూమి ప్రతినిధి–తిరుపతి

రాష్ట్రంలో సుమారు నాలుగు శాతం జనాభా ఉన్న రజకులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుంటోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొమ్మగుంట రవి ఆరోపించారు. అధికారంలోకి రాకముందు రజకులకు అనేక హామీలు ఇచ్చి, ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని ఇతర కులవృత్తులకు 50 ఏళ్లకే పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం, రజక వృత్తిదారులకు మాత్రం పింఛన్ అందించకపోవడం అన్యాయమన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడం, దేవాలయ కమిటీల్లో సభ్యులుగా అవకాశం కల్పించడం, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వడం, జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కూటమిలో ఉన్న రజక నాయకులు ఇప్పటికైనా తమ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాలని బొమ్మగుంట రవి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులంతా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తమ అసంతృప్తిని తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- కౌంటింగ్ కేంద్రాలను కూడా ముందుగానే గుర్తించి అవసరమైన మౌలిక వసతులు సమకూర్చాలి
- ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించడంతో పాటు మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, పోలింగ్, పోలింగ్ అనంతరం కౌంటింగ్ వంటి ప్రతి దశకు ప్రత్యేక స్థాయిలో భద్రతా ప్రణాళిక
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాభూమి ప్రతినిధి–చిత్తూరు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మోహన్ కుమార్, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, డీపీవో సుధాకర్ , ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎండీవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రక్రియ దాదాపు 99.9 శాతం పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మండల స్థాయి బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అవసరమైన పరిశీలనలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందు పూర్తి చేయాల్సిన ముఖ్యమైన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎన్నికల సామగ్రి తుది జాబితా, ముద్రణ, నిల్వ, రవాణా తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారుఎన్నికల సామగ్రిని భద్రపరిచే భవనాలు అనుకూలంగా ఉన్నాయా, భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, సామగ్రి ఎక్కడి నుంచి ఎక్కడికి తరలించాలి తదితర అంశాలను అధికారులు ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను కూడా ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన మౌలిక వసతులు, కౌంటింగ్ సిబ్బందికి అనుకూలమైన స్థలం, భద్రత, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లను పరిశీలించాలని ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉన్నందున నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

ఆన్‌లైన్ నామినేషన్ల ప్రక్రియకు అవసరమైన ఇంటర్నెట్, కంప్యూటర్లు, విద్యుత్ తదితర సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట మొబైల్ హాట్‌స్పాట్ వంటి ప్రత్యామ్నాయ ఇంటర్నెట్ సదుపాయాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో శిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి సమగ్ర శిక్షణ



అందించడంతో పాటు మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, పోలింగ్, కౌంటింగ్ వంటి కీలక దశల్లో అధికారులు నిబంధనలపై పూర్తి అవగాహనతో వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ అనేది ఒక్క అధికారి బాధ్యత కాదని, జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందించాలని, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పంచాయతీ, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఎన్నికలతో పాటు పండుగల సీజన్ కూడా ఉన్నందున శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవడం అవసరమని తెలిపారు. గతంలో సమస్యలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్న ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సున్నిత ప్రాంతాల గుర్తింపు పూర్తిగా నిష్పక్షపాతంగా, నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఉండాలని, ఎలాంటి ప్రభావాలకు లోనుకాకుండా చర్యలు చేపడుతామని సూచించారు. నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, పోలింగ్, పోలింగ్ అనంతరం కౌంటింగ్ వంటి ప్రతి దశకు ప్రత్యేక స్థాయిలో భద్రతా ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో నేరాలు, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు శాఖకు చెందిన డీఎస్పీలు, ఇతర అధికారులు తమ పరిధిలోని సిబ్బందికి సమగ్ర మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో తొలిసారిగా పాల్గొంటున్న శిక్షణలో ఉన్న ఎస్ఐలకు కూడా అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందేలా చూస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులు, న్యాయపరమైన అంశాలు, కోర్టు వ్యవహారాలు తదితర అంశాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ప్రతి దశలో అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అయితే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం, అనవసర జాప్యం లేదా ఎవరి ప్రభావానికైనా లోనై చర్యలు తీసుకోవడం వంటి అంశాలను ఏమాత్రం ఉపేక్షించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా, చట్టబద్ధంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు.

# తెనాలిలో మెరిసిన చిన్నారుల తైక్వాండో ప్రతిభ

ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట

తెనాలిలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో నిర్వహించిన 5వ ఏపీ స్టేట్ సబ్-జూనియర్ మరియు 3వ ఏపీ స్టేట్ కిడ్స్ తైక్వాండో చాంపియన్షిప్-2026లో పలువురు చిన్నారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. జె ఎం జె మహిళా కళాశాల, తెనాలి వేదికగా బాలబాలికల విభాగాల్లో పోటీలు జరిగాయి . అందులో తిరుపతి మరియు చిత్తూరు జిల్లాల నుంచి ముగ్గురు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ మాసంలో పూణేలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో ఈ క్రీడాకారులు తలపడనున్నారు. చాంపియన్ షిప్‌లో సబ్-జూనియర్ విభాగంలో ఎస్. వెన్నెల సాయి అండర్--35 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించారు. కె. రిత్విక్ అండర్-25 కేజీల విభాగంలో వెండి




పతకం గెలుచుకున్నారు.అలాగే ఎస్. ప్రణవ సాయి అండర్-29 కేజీలు, టి. హాసిని అండర్-29 కేజీలు, ఎం. శ్రీ అభిషేక్ అండర్-32 కేజీల విభాగాల్లో కాంస్య పతకాలు సాధించారు.కిడ్స్ విభాగంలో ఐ. మేఘశ్యామ్ అండర్-20 కేజీల విభాగంలో వెండి పతకం సాధించి సత్తా చాటారు.చిన్నారుల ఈ విజయాలపై వారి తల్లిదండ్రులు, కోచ్‌లు, నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తైక్వాండో వంటి క్రీడల ద్వారా చిన్నారుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం పట్ల అమేచ్యూర్ తైక్వాండో అసోసియేషన్, చిత్తూరు జిల్లా కార్యదర్శి కె. గంగానగర్ మరియు తైక్వాండో కోచ్ డి. ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. విజేతలైన విద్యార్థులను వారు అభి.నందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు నిరంతరం శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తూ వారి ప్రతిభను వెలికితీస్తున్న కె. గంగానగర్, డి. ప్రదీప్‌లను పలువురు అభినందించారు. వారి ప్రోత్సాహం, శిక్షణతోనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటారని పేర్కొన్నారు.విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందించిన గురువులైన కె. గంగానగర్, డి. ప్రదీప్‌లకు కూడా అభినందనలు వెల్లువెత్తాయి.

**విజేతల వివరాలు:**

ఎస్. వెన్నెల సాయి - అండర్-35 కేజీలు - గోల్డ్ మెడల్ ,కె. రిత్విక్ - అండర్-25 కేజీలు- సిల్వర్ ,ఎస్. ప్రణవ సాయి - అండర్-29 కేజీలు - బ్రాంజ్, టి. హాసిని -- అండర్-29 కేజీలు - బ్రాంజ్,,ఎం. శ్రీ అభిషేక్ -- అండర్-32 కేజీలు - బ్రాంజ్, ఐ. మేఘశ్యామ్ - అండర్-20 కేజీలు - సిల్వర్ పథకాలు గెలుచుకున్నారు.

# రహదారి నియమాలను పాటించండి




ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్

మనిషి జీవితంలో ప్రయాణం ఒక అనివార్యమైనటువంటి భాగమని, కాబట్టి ప్రయాణంలో భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ దామోదర్ నాయుడు అన్నారు. ఎస్ వి ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శ్రీకాళహస్తిలో మంగళవారం పట్టణంలోని రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అనే అంశం పైన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అతివేగంగా ప్రయాణించడం, హెల్మెట్ సీట్ బెల్టు లేకపోవడం, మద్యపానం చేసి డ్రైవ్ చేయడం, వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సెల్ ఫోన్ వాడడం, అపసవ్య దిశలో ప్రయాణించడం, దూర ప్రయాణాలు నిద్రలేకుండా డ్రైవ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి మైనర్లు డ్రైవ్ చేయడం,రహదారి నియమాలు పాటించకపోవడం మొదలైన కారణాలవల్ల ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని విచారం వ్యక్తం చేశారు.. ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యులను గుర్తించుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని, మన కోసం ఇంట్లో తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారనే విషయాన్ని మరువరాదని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విద్యార్థులను హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ రహదారి నియమాలను విద్యార్థిని విద్యార్థులు అవగాహన చేసుకుని తమ బంధువులకు, మిత్రులకు తెలియ చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణంలోని రోటరీ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో జరిగింది . తదనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దామోదర్ నాయుడు ను కళాశాల అధ్యాపకులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రమీల,ప్రధాన కార్యదర్శి మ్యాగీ క్లారా, సభ్యులు జంగారెడ్డి, కంద్రిక ఉమా, అధ్యాపకులు డాక్టర్ బాపనయ్య, డాక్టర్ వి. వాసవి, డాక్టర్ పి. గాయత్రి, డాక్టర్ పి. వేణుగోపాల్, టి. నరసింహులు, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ జి.హెన్నా తదితరలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

## ప్రతి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి-శ్రీ కాళహస్తి టౌన్

మార్చి 2027 లో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన అవగాహన కల్పించి వారి వారి సబ్జెక్టులలో మెరుగైన మార్కుల కోసం కృషి చేయాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ అన్నారు.మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వారీగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో వరదయ్యపాలెం, బి.ఎన్. కండ్రిగ, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, కె.వి.బి.పురం మండలాల ఉపాధ్యాయులకు బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి మెరుగైన మార్కుల సాధన కోసం మెలకువలు, బ్లూ ప్రింట్, మిషన్ మార్చి 2027 వాటిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి విద్యాశాఖ అధికారి బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





# హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన.



ప్రజా భూమి ప్రతినిధి-నాయుడుపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు దిశా విభాగం సహకారంతో మంగళవారం నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి-పి.యు ప్రాజెక్టు ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" లో భాగంగా ఆరోగ్య ప్రచార రథం మరియు ర్యాలీ ల ద్వారా నాయుడుపేట లోని ప్రభుత్వ హాస్పిటల్, బిరదవాడ లోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం హైస్కూల్ మరియు కాలేజీ, పుదూరు గ్రామంలోని జడ్.పి.హైస్కూల్ నందు హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖవ్యాధులు మరియు చికిత్స గురించి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. తదుపరి పుదూరు గ్రామంలో విద్యార్థులుతో ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్. సాయి లక్ష్మి, పి. ధనలక్ష్మి, ఆర్. భువనేశ్వరి, ఎ.యన్.యమ్ జి.శ్రీలత, పి.ఇ లు, 550 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు 200 మంది సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో,మనోధైర్యంతో క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలించవచ్చు

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. వెంకటరత్నం సూచనల మేరకు రామచంద్రపురం మండల గంగిరెడ్డి పల్లి పంచాయతీ ఆఫీసు నందు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన టాటా ట్రస్ట్ క్యాంపు కో ఆర్డినేటర్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ మహిళల కోసం రాస్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. క్యాన్సర్ బారిన పడ్డారన్న సంగతి తెలియగానే చాలామంది గుండె నిబ్బరాన్ని కోల్పోతారు. క్యాన్సర్ కంటే వారిని భయమే మానసికంగా కుంగదీసి చంపేస్తుంది. క్యాన్సర్ వ్యాధి సోకినవారికి జీవితం మీద ఆశలు కల్పించే విధంగా వారిలో మనోధైర్యాన్ని నింపే



విధంగా రాస్ కృషి చేస్తుంది తెలిపారు. 50% మందుల వల్ల నయం అవుతాయి మరో 50% సంకల్పబలం వల్లే సాధ్యమవుతుంది. అనంతరం డాక్టర్ వెంకయ్య బాబు మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల మందిని పొట్టన పెట్టుకుంటున్నది. ధూమపానం, మద్యపానం, పురుగుల మందులు అవశేషాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వంటివి క్యాన్సర్ కు ప్రధాన కారణాలుగా వైద్యులు చెబుతున్నారు. కొన్ని సందర్భాలలో చిన్నారులు మహిళలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. క్యాన్సర్ ప్రాణాలను హరించే ప్రాణాంతకర వ్యాదే కానీ ప్రాథమిక దశలో గుర్తిస్తే ఈ మహమ్మారిని జయించవచ్చు అని తెలిపారు. అనంతరం 100 మందికి బిపి, షుగర్, హెపటైటిస్ మరియు క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ ఆసుపత్రి సిబ్బందితోపాటు గిరిప్రసాద్ ,మంజునాద్ ,ఉమా మహేశ్వర,సుజిత.క్లస్టర్ లీడర్లు శశికళ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన గాలి.మురళి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి-తొట్టంబేడు

తొట్టంబేడు మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళినాయుడు మంగళవారం తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సాయి పూజతో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలో రోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలు, మందుల లభ్యత, పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై



డాక్టర్‌తో చర్చించారు.అలాగే ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, రోగుల సంరక్షణ కోసం చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు.అనంతరం స్టాఫ్ నర్స్ రేఖ ఆయనకు బీపీ చెక్ చేసి, పాటించాల్సిన ఆరోగ్య నియమాల గురించి తెలియపరిచారు. ఈ సందర్భంగా గాలి.మురళి నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో మీ వంతు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. స్టాఫ్ నర్స్ రేఖ ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ గాలి.మురళినాయుడు కొనియాడారు. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రధానమని, వైద్య సేవలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# ఆర్.సి పురంలో 93% సర్ ప్రక్రియ పూర్తి

ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రాపురం



మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 విచారణ ప్రక్రియ 93% పూర్తయిందని మం డల సహాయ ఎన్నికల అధికారి యు మధుసూదన్ రావు తెలిపారు. మంగళవారం ఏఈఆర్ఓ పులిరాం సింగ్ సికె పల్లి, అనుపల్లి పోలింగ్ కేంద్రాలలో బిఎల్ఓ ల ద్వారా నోటీసులు అందు కున్న ఓటర్లు ఒరిజినల్ ధృవపత్రాలతో విచారణకు హాజరైనట్లు తెలిపారు. మండలంలోని 33 పోలింగ్ కేంద్రాలలో 4225 మంది ఓటర్లకు విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశామన్నారు. 3929 ఓటర్లకు విచారణ పూర్తి చేసామని మిగిలిన 7 శాతం 295 ఓటర్ల విచా రణ చేయాల్సి ఉందన్నారు. రెండు రోజుల్లో విచారణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. నోటీసులు తీసుకుని విచారణకు హాజరు కాని ఓటర్లు తప్పకుండా రెండు రోజుల్లో విచారణకు హాజరు కావాలన్నారు. ఈ విచారణ కార్యక్రమంలో సూపర్వైజర్ తరుణ్, బిఎల్వోలు సాహిజా, బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానానికి వెండి కడ్డీ విరాళం

ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి



తిరుచానూరు వాస్తవ్యులు భీమవరం అంజలి చంద్రశేఖర్ దంపతులు తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానానికి రూ.1,34,400 విలువైన 500 గ్రాముల వెండి కడ్డీని (సిల్వర్ బార్) విరాళంగా అందజేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ వెండి కడ్డీని ఆలయ పాలకమండలి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, కార్యనిర్వహణాధికారి ఎ. జయకుమార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు దాతలను అభినందించారు. భక్తులు ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సంస్థాగతం పర్వంలో మండల కార్యవర్గ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి-చిత్తూరు

భారతీయ జనతా పార్టీ సంస్థాగతం పర్వంలో భాగంగా ఈరోజు చిత్తూరు సెంట్రల్ మండల కార్యవర్గ సమావేశం సెంటర్ మండల అధ్యక్షులు జి షణ్ముగం ఆధ్వర్యంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీమతి దుర్గా రామకృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, సేవా సంకల్ప అభియాన్ చిత్తూరు జిల్లా ఇంచార్జ్ అట్లూరి శ్రీనివాసులు, కడప జిల్లా ఇన్చార్జి కొల్లా చిట్టిబాబు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఏపీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సెంట్రల్ మండల ఇంచార్జ్ బాబు పాల్గొని రానున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పుష్కరించుకుని సేవా సంకల్పం అభియాన్ ఉత్సవాలు పెద్ద ఎత్తున సెంట్రల్ మండలంలో నిర్వహించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండలంలోని వివిధ మోర్చాల కమిటీలను, బూత్ కమిటీలను ఏర్పాటుపై దృష్టి సారించాలని ముఖ్య అతిథులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రెడ్డి మస్తాన్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఢిల్లీ రాణి, యువ మోర్చా నాయకులు హేమంత్ చౌదరి మండల ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసులు, ఈ ప్రసన్న కుమార్, మండల ఉపాధ్యక్షులు ఓంకార్, గుణశేఖర్, మధు మండల కార్యదర్శులు కలయివాని, శేఖర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కట్ట పుట్టాలమ్మ నీ దర్శించుకున్న దండి నరేంద్ర

కరకంబాడిలో వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కట్ట పుట్టాలమ్మ జాతర - విశ్వ శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన దండి నరేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్

కరకంబాడి జనసేన నాయకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ కట్ట పుట్టాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి దండి నరేంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో జరుగుతున్న జాతర సందర్భంగా జనసేనాని పవన్ కళ్యాణ్, రైతులు, సామాన్య ప్రజలు, పక్షులు, జంతువులు మరియు పర్యావరణం క్షేమం కోసం అమ్మవారిని ప్రార్థించి ఆశీస్సులు పొందారు.జాతర ఏర్పాట్లు, భక్తులకు స్వాగతం పలుకుతున్న తీరు, ఆలయ పుష్పాలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని దండి నరేంద్ర ప్రశంసించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చిన్నతోటి నాగరాజు, రేణిగుంట టౌన్ అధ్యక్షురాలు ఆకుల భాగ్యలక్ష్మి, మాజీ వార్డు సభ్యులు భాషా, ఐటీ కోఆర్డినేటర్ దీనదయాల్, నియోజకవర్గ నాయకులు శ్రీనివాసమూర్తి, త్యాగరాజు, సతీష్, మురగ, తిలక్, వెంకటేష్, సలీం, మునికృష్ణ, లోకేష్, చంద్ర, మధు, నవీన్, సుబ్బు, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వప్న క్రీడాకారిణి కీ శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ చే సత్కారం

ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్



బాల్ బాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అయినా స్వప్న క్రీడాకారిణి కీ శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ చే సత్కారం ఆంధ్రప్రదేశ్ 12వ సీనియర్ స్త్రీ మరియు పురుషుల అంతర జిల్లాల బాల్ బాడ్మింటన్ చంపిన్షిప్ 2026 అంతర జిల్లా బాల్ బాడ్మింటన్ క్రీడా పోటీల లొ మంచి ప్రతిభను కనుపరాచిన స్వప్న ని బాల్ బాడ్మింటన్ సెలక్షన్ కమిటీ వారు జాతీయస్థాయి పోటీలలో పాల్గొనుటకు ఎంపిక చేయండి జరిగింది ఈ సందర్భంగా స్వప్న ని శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ సత్కా రించి అభినందించారు యువత క్రీడలు పట్ల ఆసక్తి కలిగి ఉండాలి, అని స్పోర్ట్స్ కోట లొ ఉద్యోగ అవకాశాలు పొందాలి అని క్రీడలు వల్ల కలిగే ఉపయోగాలు ఉద్యోగ అవకాశలు గురించి తెలియచేసారు.

## టీబీ నిర్మూలనలో ఎఎన్ఎంలు, ఆశాలదే ప్రధాన పాత్ర .

ప్రజాభూమి ప్రతినిధి-రేణిగుంట




టీబీ నిర్మూలనలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని హెల్త్ సూపర్వైజర్ కామరాజు సూచించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారిణి డాక్టర్ శైలజ ఆదేశాల మేరకు ఎంఆర్‌పల్లె పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆశా డే, జాతీయ పోషకాహార మాసం, టీబీ, నషా ముక్త్ భారత్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీబీ లక్షణాలను తొలిదశలో గుర్తించి అనుమానితులను పరీక్షలకు పంపడం, బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడడం, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. హ్యాండ్‌హెల్డ్ ఎక్స్‌రే ద్వారా టీబీ అనుమానితులను త్వరగా గుర్తించి తదుపరి వైద్య పరీక్షలకు పంపాలని సూచించారు.సెప్టెంబర్‌ను జాతీయ పోషకాహార మాసంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సమతుల్య, పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నషా ముక్త్ భారత్‌లో భాగంగా పొగాకు, మాదక పదార్థాలు, మద్యం వల్ల కలిగే అనర్థాలను యువతకు వివరించాలని సూచించారు. ఈ-ఆశా యాప్‌లో సేవల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు.అనంతరం ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేష్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి



గురువారం 09 సెప్టెంబర్ 2026

## అంధులకు, వృద్ధులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని గవర్నమెంట్ ఆసుపత్రి సమీపంలో ఉన్న సమస్త ఆశ్రమంలో దేవిరెడ్డి చైతన్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్టేట్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ కొంగనపల్లివిజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంధులకు, వృద్ధులకు, వికలాంగులకు, పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, కొంగనపల్లి మురళి, అరకట వేముల దేని లు హాజరై విజయ్ ఏర్పాటుచేసిన కేకులు కట్ చేసి, వృద్ధులకు, వికలాంగులకు, అందులకు, పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన పండ్లు బ్రెడ్డు వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి రెడ్డిచైతన్య రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, హరి తదితరులు పాల్గొన్నారు.పివిఎల్ అందులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ చైర్మన్ తదితరులు.

## శస్త్రచికిత్స లేకుండానే ఫిజియోథెరపీతో ఉపశమనం

**– మెడ, నడుము, మోకాళ్ల నొప్పులకు ఫిజియోథెరపీతో ఉపశమనం**

**– డాక్టర్ ఆవుల యోగీశ్వర బాబు**

ప్రజాభూమి, వేంపల్లె



పలు రకాల శారీరక సమస్యలకు శస్త్రచికిత్స అవసరం లేకుండానే సరైన ఫిజియోథెరపీ, వ్యాయామాలతో ఉపశమనం పొందవచ్చని ఫిజియోథెరపీ వైద్యులు ఆవుల యోగీశ్వర బాబు తెలిపారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం, శ్రీహరి ఫిజియోథెరపీ వైద్యశాల 16వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పట్టణంలోని పులివెందుల రోడ్డులోని ఆయన వైద్యశాలలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. యోగీశ్వర బాబు మాట్లాడుతూ.. ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, వ్యాయామం లేకపోవడం, జీవనశైలిలో మార్పుల కారణంగా మెడ, నడుము, వెన్ను, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు. సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదించాలని సూచించారు. గత 16 సంవత్సరాలుగా వేంపల్లె, పరిసర ప్రాంతాల ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందించడం సంతృప్తిగా ఉందన్నారు. వెన్ను, మెడ, భుజాలు, మోకాళ్లు, కీళ్ల నొప్పులు, క్రీడా గాయాలు, ప్రమాదాల అనంతరం ఏర్పడే శారీరక సమస్యలకు ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. సరైన చికిత్స, వ్యాయామాలతో నొప్పుల నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉందన్నారు. క్లినిక్‌కు రాలేని వారికి ఇంటి వద్దే సేవలు అందిస్తున్నామని, అవసరమైన వారు 9849804120 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. అనంతరం రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాయలసీమ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఓబుళరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షుడు కేపి వెంకటరమణ, కేపి హరి, దొంతు సతీష్, నాగమల్లికార్జున తదితరులు పాల్గొని డాక్టర్ యోగీశ్వర బాబును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లినిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**– రోడ్డుపై గుంతలు పూడ్చిన పోలీసులు.. వాహనదారుల ప్రశంసలు**

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పలుచోట్ల గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోంది. సమస్యను గుర్తించిన పోలీసులు తాత్కాలిక చర్యలు చేపట్టారు. సీఐ టి. నరసింహులు సూచనల మేరకు పోలీస్ సిబ్బంది రఘునాథ రెడ్డి, నజీర్, జమాల్‌లు జేసీబీ సహాయంతో గుంతల్లో మట్టి తోలించి పూడ్చివేయడంతో పాటు రహదారిని చదును చేయించారు. దీంతో వాహనాల రాకపోకలు కొంతమేర సాఫీగా సాగుతున్నాయి. రోడ్డు పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించడంపై వాహనదారులు, పాదచారులు పోలీసులను అభినందించారు. శభాష్ పోలీస్ అంటూ వాహనదారులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

## వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

**– నిమజ్జనంలో డీజేలు, అర్కెస్ట్రాలకు అనుమతి లేదు**

**– సీఐ సి. శంకర్ రెడ్డి**

ప్రజాభూమి, వేముల



వినాయక చవితి పండుగను ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధితో పాటు వేముల, చక్రాయపేట మండలాల్లో ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సీఐ సి. శంకర్ రెడ్డి ప్రజలకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వినాయక నిమజ్జనం సందర్భంగా పలు నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. నిమజ్జనం రోజున డీజేలు, అర్కెస్ట్రాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఊరేగింపులో ట్రాక్టర్, లారీ, ఆటో తదితర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలకు తావులేకుండా చూడాలని సూచించారు. విగ్రహాల వద్ద భద్రతా చర్యల్లో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు, వాలంటీర్లు అక్కడే ఉండి భద్రతా చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సోదరభావంతో వేడుకలు నిర్వహించాలి పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ సి. శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కోతి సమాధి వద్ద కొలువైన అభయాంజనేయ స్వామి దేవస్థానము లో శ్రావణ మాస సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన శ్రావణమాసాన్ని పురస్కరించుకొని అభయాంజనేయ స్వామి ఆలయం లో స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకుల అభిషేకాలు, ఆకు పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో అభయాంజనేయ స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారంతో ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అర్హులందరికీ అందించడమే లక్ష్యం

**– సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**– టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సామాజిక పెన్షన్ అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి మహమ్మద్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్, నాయకులు పసుపులేటి బాబు, బాలకృష్ణా రెడ్డి, గంగాధర్ రెడ్డి, జబీబుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ విజయంపై జీజీహెచ్‌లో వేడుక

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న థలసేమియా బాధిత చిన్నారులు విజయవంతంగా బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకోవడంతో ఆసుపత్రిలో ఆనందోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతపురానికి చెందిన చిన్న కుమార్ (8 సంవత్సరాలు), తల్లి స్వాతి, తండ్రి విజయ్ కుమార్ దంపతుల కుమారుడు. చిన్న కుమార్‌కు 15-05-2026న బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతంగా జరిగింది. అదేవిధంగా కనేకల్‌కు చెందిన పూజ (10.8 సంవత్సరాలు), తల్లి గద్యమ్మ, తండ్రి భాస్కర రాజు దంపతుల కుమార్తె. పూజకు 30-03-2026న బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతంగా పూర్తయింది. ఈ ఇద్దరు చిన్నారుల బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతం కావడం సందర్భంగా వారి తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలకు విజయవంతమైన చికిత్స అందినందుకు వైద్యులు, వైద్య సిబ్బంది, సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ++ఎ సూపరింటెండెంట్ డా. మల్లేశ్వరి మేడం, ఆర్ఎంఓ డా. హేమలత మేడం,పెడియాట్రిక్ విభాగాధిపతి డా. రవికుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. ప్రవీణ్ దీన్ కుమార్ అలాగే డా. సంజీవప్ప,డా. శ్రీనివాస్ డా. మమత, డా. ప్రత్యూష, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న థలసేమియా రోగులు వారి కుటుంబ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా థలసేమియాను జయించిన చిన్నారులను చూసి వారు స్ఫూర్తి పొందారు. థలసేమియా బాధిత చిన్నారులకు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా మెరుగైన భవిష్యత్తును అందించేందుకు చిన్న పిల్లల వైద్య సిబ్బంది, సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ అందిస్తున్న సహకారం, సేవలను ఈ సందర్భంగా అభినందించారు. చిన్నారుల బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్‌కు అవసరమైన సహాయం అందిస్తూ, ఇప్పటి వరకు 1000 బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్స్ చేసి వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న సంకల్ప్ ఇండియా ఫౌండేషన్ సేవలను కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ప్రతి సంక్షేమ పథకము ప్రజలకు అందేలా ఇంటింటికి తెలుగుదేశం

**టిడిపి నాయకులు**

ప్రజా భూమి శింగనమల



శింగనమల మండలం పరిధిలోని జూలా కాలువ గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశానుసారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. శింగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గంజే నాగరాజు ఆధ్వర్యంలో జూలా కాలువ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ప్రజల గడపకు తెలుగుదేశం -- ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి గ్రామానికి అభివృద్ధి" అనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ ఈశ్వర్ రెడ్డి సింగల్ గుండా చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయ మాజీ ఎంపీటీసీ మాజీ ఓబులేసు చంద్రాయుడు బ్యాళ్ల నాగేంద్ర క్లస్టర్ పరశురామ్ సుధీర్ నాయుడు మంకెన నాగేంద్ర కొయ్యగుర పెద్దన్న చిన్న ఓబులేసు రామ బయన్న శ్రీనివాస్ నాయుడు మాజీ సర్పంచ్ రాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జులు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సచివాలయం ఎదుట ఏఐవైఎఫ్ ధర్నా

**–వృద్ధులు, సిబ్బందికి మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలి**

**–అంగన్వాడీ ఆవరణలో చెత్త తొలగించాలని డిమాండ్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని అఖిలభారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) సత్యసాయి జిల్లా కార్యదర్శి సకల రాజా డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని రహమత్‌పూర్ ప్రాంతంలో ఉన్న 15, 16వ వార్డు సచివాలయాల వద్ద మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు. సత్యసాయి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సకల రాజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సచివాలయాలకు ప్రతిరోజూ వివిధ సమస్యల పరిష్కారం కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా వయోవృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, సచివాలయంలో విధులు నిర్వహించే సిబ్బంది మరుగుదొడ్డి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా సచివాలయ ఆవరణలో తక్షణమే మరుగుదొడ్డి సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సచివాలయం పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం ఆవరణలో చెత్తాచెదారాన్ని కుప్పలుగా వేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త కారణంగా దుర్వాసన వ్యాపించడంతో పాటు చిన్నారులకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అంగన్వాడీ ఆవరణలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. సచివాలయం, అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో ఎవరూ చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు తగిన నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, వృద్ధుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ధర్నా అనంతరం ఏఐవైఎఫ్ నాయకులు హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్, పట్టణ కార్యదర్శి నూరు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బాలయ్య సతీమణి వసుంధరాదేవి పర్యటన...

**–పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి బుధవారం హిందూపురం పట్టణంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు మంగళవారం మీడియాకు వెల్లడించారు. పట్టణంలో తాగునీటి వసతుల మెరుగుదల, మురుగునీటి శుద్ధి, వైద్య సదుపాయాల పరిశీలనతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె పాల్గొననున్నట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10.30 గంటలకు వాల్మీకి సర్కిల్ ఎదురుగా ఉన్న కోట ప్రాంతంలో తాగునీటి నిరంతర సరఫరా కోసం ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ ఏర్పాటు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన పైలాన్‌ను ఆవిష్కరించి భూమిపూజ కార్యక్రమంలో వసుంధరాదేవి పాల్గొననున్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషితో అమృత్ పథకం కింద సుమారు రూ.230 కోట్ల నిధులు మంజూరైనట్లు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆధునీకరించిన డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించనున్నారు.

## భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు అలవర్చుకోవాలి

**–ఎల్ఆర్‌జీ విద్యాలయం హెచ్ఎం సుధా ఆనంద్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను అలవర్చుకోవాలని కిరికెర ఎల్ఆర్‌జీ విద్యాలయం ప్రధానోపాధ్యాయురాలు సుధా ఆనంద్ సూచించారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని మూడు రోజుల క్రితం ఇస్కాన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎల్ఆర్‌జీ విద్యాలయం విద్యార్థులు పాల్గొని ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధులు అందించిన మెమొంటోలు, ప్రశంసాపత్రాలను విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం సుధా ఆనంద్ అందజేశారు. వ్యాస రచన, చిత్రలేఖనం--రంగులు అద్దడం, ఫ్యాన్సీ డ్రెస్ తదితర పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా సుధా ఆనంద్ మాట్లాడుతూ, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ప్రతిభ వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు చూపిన ఉత్సాహం అభినందనీయమని, భవిష్యత్తులోనూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థికి ఇస్కాన్ తరపున మెమొంటో, ప్రశంసాపత్రం అందించడం వారిలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల దిశగా కూటమి ప్రభుత్వం

**– అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందాలి**

**– బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె



పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన--అర్బన్ 2.0 ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2024 నుంచి 2029 వరకు ఐదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో కోటి కుటుంబాల గృహ అవసరాలను తీర్చే లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి ఆర్థిక సహాయం, సరసమైన గృహాల కల్పన, గృహ రుణాలపై వడ్డీ సబ్సిడీ వంటి ప్రయోజనాలను పథకం ద్వారా అందిస్తున్నారని చెప్పారు. కడప జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయం అందించాలని సూచించారు. పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూరడం దేశ ప్రగతికి నిదర్శనమని, ప్రధాని సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ సంకల్పానికి ఈ పథకం చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి సమయంలో విలేకరులను అరెస్టు దుర్మార్గం

**ఐ న్యూస్ రిపోర్టర్ల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి**

**తాసిల్దార్ శేషారెడ్డికి వినతి**

ప్రజా భూమి శింగనమల



నంద్యాల జిల్లాలో ఐ న్యూస్ రిపోర్టర్‌ను అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడాన్ని శింగనమల మండల జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ వార్తలు అందించే జర్నలిస్టుల పట్ల అర్ధరాత్రి సమయంలో ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదని వారు పేర్కొన్నారు. ఈ ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ శింగనమల మండల జర్నలిస్టుల తరఫున మంగళవారం శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పి. శేషారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో ఐ న్యూస్ రిపోర్టర్‌ను అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేసిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. జర్నలిస్టులు తమ విధుల్లో భాగంగా ప్రజల సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తుంటారని తెలిపారు. అలాంటి జర్నలిస్టులపై చర్యలు తీసుకునే సమయంలో చట్టపరమైన నిబంధనలు, జర్నలిస్టుల హక్కులను గౌరవించాలని కోరారు. వార్తా సేకరణలో భాగంగా పనిచేస్తున్న విలేకరులపై ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అర్ధరాత్రి సమయంలో జరిగిన అరెస్టు ఘటనపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛను అణచివేస్తే రాష్ట్రవ్యాప్త ఉద్యమం

**–నిరసనలో ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఏ రాజకీయ పార్టీకి అయినా అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు. నేడు అధికారంలో ఉన్న పార్టీ రేపు ప్రతిపక్షంలో ఉండొచ్చని, ప్రజాస్వామ్యంలో అధికార మార్పు సహజమేనన్నారు. మీడియా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యతను నిర్వర్తిస్తుందని, ఆ క్రమంలో అధికార పార్టీ నాయకులు, వారి కుటుంబ సభ్యులు పాత్రికేయులను బెదిరించడం, అధికార వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడటం సరికాదన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. నంద్యాలలో ఐ న్యూస్ ఛానల్‌కు చెందిన ఇద్దరు జర్నలిస్టులను పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేసిన ఘటనను నిరసిస్తూ మంగళవారం హిందూపురం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏపిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధుల పనితీరును ప్రశ్నించడం మీడియా బాధ్యతల్లో భాగమన్నారు. అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా వార్తలు రాయాలని, ప్రభుత్వాన్ని లేదా ప్రజాప్రతినిధులను విమర్శించే కథనాలను నిలిపివేయాలని పాత్రికేయులపై ఒత్తిడి తీసుకురావడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఒక వార్త నచ్చకపోతే చట్టపరమైన మార్గాల్లో స్పందించాలి తప్ప, జర్నలిస్టులను బెదిరించడం, వారిపై పోలీసు కేసులు పెట్టించడం, అరెస్టులు చేయించడం వంటి చర్యలకు పాల్పడటం సరికాదని స్పష్టం చేశారు. అధికార యంత్రాంగం అధికార పార్టీ నేతలకు సలాం కొట్టకుండా రాజ్యాంగం, చట్టాలకు లోబడి నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు ప్రజలకు, రాజ్యాంగానికి జవాబుదారీగా ఉండాలి తప్ప రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకూడదన్నారు. అధికారంలో ఉన్నవారు తమ పదవులు, అధికారం శాశ్వతమని భావించరాదని హితవు పలికారు. జర్నలిస్టులపై జరుగుతున్న వేధింపులు, బెదిరింపులు, అరెస్టులను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఒకరిపై దాడి జరిగితే మొత్తం జర్నలిస్టు సమాజం అండగా నిలుస్తుందని తెలిపారు. నంద్యాల ఘటనలో అరెస్టయిన ఐ న్యూస్ జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని, మీడియా స్వేచ్ఛను కాపాడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా గొంతును నొక్కేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, జర్నలిస్టు సంఘాలను కలుపుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ నాయకులు షబ్బీర్, చంద్రశేఖర్‌రెడ్డి, గంగప్ప, రమేష్, గిరి, గిరీష్‌కుమార్, గోపాల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మగట్ట మండలంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ విస్తృత పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం





గుమ్మగట్ట మండలంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ విస్తృ తం గా ప ర్యటించారు. మంగళ వారం గుమ్మగట్ట మండ లంలోని తాళ్లకెర గ్రా మం లో 6వదశ కింద చేపట్టిన రీసర్వే పనులను జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. రీసర్వే పనులను వేగవం తంగా చేపట్టాలని, గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారు లను ఆదేశించారు. అనంతరం మండలంలోని భైరవా నితిప్ప ప్రాజెక్టును జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. బిటి ప్రాజెక్టు గురించి పూర్తి వివరాలను అధికారులతో జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తదనం తరం గుమ్మగట్ట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పురోగతి, రీసర్వే పనులు, మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం, తదిదర అంశాలపై తహసిల్దార్, అధికారులతో సమీక్ష చేసి వేగవంతంగా దరఖాస్తులను పరిష్కారం చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 54 మంది సివిల్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించిన జిల్లా ఎస్పీ



ప్రజా భూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయంలో పదోన్నతులు పొందిన తమకు పదోన్నతి కల్పిం చి, వృత్తిపరంగా ముందడుగు వేసే అవకాశం కల్పించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని, అదనపు ఎస్పీ ఎం. నాగభూషణంను పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లు మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందజేసి తమ సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న 2007, 2009 బ్యాచ్‌లకు చెందిన 54 మంది సివిల్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కల్పించారు. మరింత బాధ్యతతో పనిచేయాలి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ పోలీసు కానిస్టేబుళ్లుగా బందో బస్తు, స్టేషన్ నిర్వహణ, కోర్టు డ్యూటీలు, శాంతిభద్రతల పరిరక్షణలో క్రియాశీలకంగా వ్యవహరించారని కొనియాడారు. హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందినందున ఇకపై కేసులు నమోదుతో పాటు దర్యాప్తు చేసే అధికారాలు వస్తాయని, ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వ హించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సూరి, లక్ష్మినారాయణలు పాల్గొ ని పెద్ద ఎత్తున్న పదోన్నతులు కల్పించిన జిల్లా ఎస్పీ కి, అదనపు ఎస్పీ కి జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. వీరితో పాటు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఏ.ఆర్ నుండీ సివిల్ కు కన్వర్షన్ అయిన కానిస్టేబుళ్లు కూడా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తరిమెలలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం..!

## పూడిక తొలగింపు తో ప్రజలకు తప్పిన తిప్పలు

ప్రజాభూమి శింగనమల



చెత్త మట్టితో పూడికను తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శి

శింగనమల మండలం తరిమెల గ్రామంలో గత కొన్ని నెలలుగా పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా వేధిస్తున్న విషయం తెలిసిందే. డ్రైనేజీ కాలువలు మట్టి, చెత్తతో కూరుకుపో వడంతో మురుగునీరు సక్రమంగా ప్రవహించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు నెలల క్రితం మురుగు నీటి కథనానికి వార్త ప్రచురణ చేయడంతో పంచాయతీ అధికారులు స్పందించారు ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు కూడా ఈ సమస్యతో అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది.ప్ర జలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన పంచాయతీ అధికారులు స్పందించి, ఈరోజు డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించే చర్యలు చేపట్టారు. పూడిక తొలగింపుతో మురుగునీటి ప్రవాహానికి మార్గం ఏర్పడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.గ్రామంలో పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించి, డ్రైనేజీ సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు పంచాయతీ అధికారులను కోరుతున్నారు.


పూడిక తొలగించిన తర్వాత ఫైల్ ఫోటో




పంచాయతీ కార్మికులు మట్టిని తొలగిస్తున్న దృశ్యం



# ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు ముక్కర హరినాథ్‌కు సన్మానం

ప్రజాభూమి శింగనమల

మండల పరిధి పెరవలి గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు పొందిన ముక్కర హరినాథ్‌ను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుడు ముక్కర హరి నా థ్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు అం దుకోవడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్ద, మండల కన్వీనర్ మారుతి నాయుడు, కాటమయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ వరదరాజులు, సురేష్, సర్పంచ్ రాజు, సాదిక్ వలి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని ముక్కర హరినాథ్‌ను అభినందించారు.

# రహమత్‌పురం, సూరప్ప కట్టలో 64 పశువుల రక్షణ

**-నలుగురిపై కేసు.. 12 కేసుల నిందితుడి అరెస్టు -టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం వెల్లడి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని రహ మత్ పురం, సూరప్పకట్ట ప్రాం తాల్లో పశువుల కొట్టాలపై తనిఖీలు నిర్వహించి వధ కు తర లించేందుకు ఉంచి నట్లు గుర్తిం చిన 64 పశు వు లను రక్షించి నట్లు టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురిపై కేసు నమోదు చేయగా, గతంలో 12 క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్న ఫరూక్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ అబ్దుల్ కరీం కేసు వివరాలను వెల్లడించారు. సెప్టెంబరు 5న మున్సిపల్ సిబ్బంది, టూ టౌన్ పోలీసు సిబ్బంది సంయుక్తంగా రహమత్‌పురం–సూ రప్పకట్ట ప్రాంతంలోని పశువుల కొట్టాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 9 ఆవులు, 55 లేగ దూడలు కలిపి మొత్తం 64 పశువులను గుర్తించి రక్షించినట్లు చెప్పారు. రక్షించిన పశువులను అనంతరం సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ వ్యవహారంపై చేపట్టిన దర్యాప్తులో లభించిన ఆధారాల మేరకు కిరణ్ (ఏ1), కె.ఎస్. తబ్రేజ్ (ఏ2), నయాస్ (ఏ3), ఫరూక్ (ఏ4)లను నిందితులుగా గుర్తించి హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 101/2026 నమోదు చేసినట్లు వెల్లడించారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 325 రెడ్‌విత్ 3, 5, జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టంలోని సెక్షన్ 11(ఏ), 20, ఆంధ్రప్రదేశ్ గోవధ నిరోధక చట్టంలోని సెక్షన్ 5, 6 రెడ్‌విత్ 10 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఏ4 నిందితుడైన ఫరూక్‌కు గతంలోనే 12 క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు సీఐ అబ్దుల్ కరీం వెల్లడించారు. ప్రస్తుత కేసులో అతడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. కేసులో మిగిలిన నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తు పూర్తయిన అనంతరం చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ లు బాలాజీ నాయక్, ప్రసన్న, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి పురపాలకాలు సై..

**❖ సిద్ధమైన ఓటర్ల జాబితాలు ❖ 2011 జనాభా లెక్కల ఆధారంగా వార్డుల పునర్విభజన ❖ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపునకు శ్రీకారం ❖ ఆరు పురపాలకాల్లో ఎన్నికల ఏర్పాట్లు ముమ్మరం**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని ఆరు పురపాలక సంఘాల్లో ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. ఓటర్ల జాబితాల సిద్ధం, వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లకు అవస రమైన సామాజిక వర్గాల ఓటర్ల గుర్తింపు ప్రక్రియ ఒకదాని తర్వాత ఒకటి కొనసాగుతున్నాయి. దీంతో పట్టణాల్లో రాజకీయ సందడి మొదలై, ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఎంపికపై అప్పుడే కసరత్తు మొదలైంది.పురపాలక ఎన్నికల సమరానికి రంగం సిద్ధమవుతోంది. ఉమ్మడి అనంత పురం జిల్లా పరిధి లోని ఆరు పురపాలక సంఘాల్లో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు వేగం పుంజు కున్నాయి. ఓటర్ల జాబితాల రూపకల్పన, వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లకు అవసరమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియను అధికారులు చేపట్టడంతో పట్టణాల్లో ఎన్నికల సందడి మొదలైంది. దీంతో ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు సైతం వార్డుల వారీగా ఓటర్ల బలా బలాలు, సామాజిక సమీకరణా లపై లెక్కలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, హిందూ పురం, మడకశిర, పెనుకొండ పురపాలక సంఘాల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధమవుతు న్నారు. ఆయా పురపాలక సంఘాలకు సంబం ధించిన ఫొటో ఓటర్ల జాబితాల పరిశీలన, ప్రచురణ ప్రక్రి య పూర్తయినట్లు తెలుస్తోంది. దీంతో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మరో కీలక ఘట్టమైన రిజర్వేష న్లఖ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. 38 నుంచి 52కు హిందూపురం వార్డులు శ్రీ సత్యసాయి జిల్లాలోనే అతిపెద్ద పురపాలక సంఘమైన హిందూ పురంలో వార్డుల సంఖ్య భారీగా పెరిగింది. గతంలో 38 వార్డులు ఉండగా పునర్విభజన అనంతరం 52 వార్డులకు చేరింది. ప్రస్తుతం హిందూపురం పురపాలక సంఘంలో మొత్తం 1,31,427 మంది ఓటర్లు ఉన్నారు. వార్డుల పెం పుతో ఎన్నికల బరిలో పోటీ చేసే ఆశావహులఖ సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. కొత్త వార్డుల పరిధి, ఓటర్ల సంఖ్య, సామాజిక వర్గాల వారీగా బలాబలాలపై ఇప్పటికే రాజకీయ పార్టీల్లో చర్చలు మొదల య్యాయి. ఆరు పురపాలకాల్లో పెరిగిన వార్డులు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో ఎన్నికలకు సన్నద్ధమవుతున్న గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, హిందూపురం, మడకశిర, పెనుకొండ పురపాలక సంఘాల్లో వార్డుల సంఖ్య పెరిగింది. గుంతకల్లులో గతంలో 37 వార్డులుఖ ఉండగా ప్రస్తుతం 48కు చేరాయి. గుత్తిలో 25 నుంచి 32కు, కళ్యాణ దుర్గంలో 24 నుంచి 32కు పెరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో హిందూపురంలో 38 నుంచి 52కు, మడక శిరలో 20 నుంచి 23కు, పెనుకొండలో 20 నుంచి 23కు వార్డుల సంఖ్య పెరిగింది. ఈ ఆరు పురపాలక సంఘాల్లో కలిపి 210 వార్డులు ఉండగా, మొత్తం 2,60,577 మంది ఓటర్లు ఉన్నారు. వార్డుల సంఖ్య పెరగడంతో కొత్త రాజకీయ సమీకరణాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా హిందూపురంలో 14 కొత్త వార్డులు ఏర్పడటం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

**ఓటర్ల జాబితాలు సిద్ధం:** హిందూపురం పురపాలక సంఘంలోని 52 వార్డులకు సంబంధించిన ఫొటో ఓటర్ల జాబితాల పరిశీలన పూర్తయింది. అదేవిధంగా గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, మడకశిర, పెనుకొండ పురపాలక సంఘాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు కూడా సిద్ధమయ్యాయి. జాబితాలు అందుబాటు లోకి రావడంతో రాజకీయ పార్టీలు వార్డుల వారీగా ఓటర్ల సంఖ్య, సామాజిక వర్గాల బలాబలాలపై లెక్కలు వేస్తున్నాయి. రిజర్వేషన్లకు సామాజిక వర్గాల గుర్తింపు ఎన్నికల్లో కీలకమైన రిజర్వేషన్ల ప్రక్రియకు అధికారులు శ్రీకారం చుట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. నేటి నుంచి ఈ నెల 12వ తేదీ వరకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆయా కేటగిరీలకు చెందిన ఓటర్ల వివరాలను సేకరించనున్నారు. 13న గుర్తించిన వివరాలతో జాబితా రూపొందించి, 14న ముసాయిదా జాబితాను ప్రకటిస్తారు. ముసాయిదా జాబితాపై 15 నుంచి 17వ తేదీ వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. 18న వాటి పరిశీలనకు అధికారులను నియమిస్తారు. 19, 20 తేదీల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి అభ్యంతరాలను పరిష్కరిస్తారు. 21న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా కేటగిరీల వారీగా గుర్తించిన ఓటర్ల జాబితాలను పురపాలక శాఖ ఉన్నతాధికారులకు అందజేయనున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ.. ఆశావహుల్లో టెన్షన్...!** పురపాలక ఎన్నికలకు ఏర్పాట్లు వేగం పుంజుకోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, హిందూపురం, మడకశిర, పెనుకొండ పురపాలక సంఘాల్లో ఎన్నికల ప్రక్రియకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల జాబితాలు సిద్ధం కాగా, వార్డుల పునర్విభజన ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం కావడంతో ఏ వార్డు ఏ కేటగిరికి దక్కుతుందన్న దానిపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్లు ఖరారైతేనే ఏ వార్డులో ఎవరు పోటీ చేయాలన్నది తేలనుంది. దీంతో ఇప్పటికే ప్రచారం, ప్రజా సంబంధాలు మొదలుపెట్టిన ఆశావహులు రిజర్వేషన్ల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తమకు అనుకూలమైన వార్డు రిజర్వు కాకపోతే ప్రత్యామ్నాయ వార్డును ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. దీంతో రిజర్వేషన్ల ప్రక్రియ పురపాలక ఎన్నికల ఆశావహుల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టంగా మారింది. పెరుగుతున్న రాజకీయ వేడిఓటర్ల జాబితాలు సిద్ధం కావడం, వార్డుల పునర్విభజన ప్రక్రియ తుది దశకు చేరడం, రిజర్వే షన్లకు సంబంధించిన ఓటర్ల గుర్తింపు ప్రారంభం కావడంతో పట్టణాల్లో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. కొత్తగా ఏర్పడిన వార్డుల్లో గెలుపు అవకాశాలు, సామాజిక సమీకరణాలు, స్థానిక నాయకుల బలాబలాలపై ప్రధాన రాజకీయ పార్టీల నేతలు చర్చలు సాగిస్తున్నారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత ఆశావహుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటంతో పురపాలక ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారనుంది.

# మాతృ మరణాల తగ్గింపులో స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర

**మాతృ మరణాలు నివారించేందుకు ప్రోటోకాల్స్ తప్పనిసరిగా పాటించాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**






ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

మాతృ మరణాలు తగ్గింపులో స్వస్తి, ఫాగ్సి, ఆదను లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకరించడం వల్ల కాన్పు సందర్భంగా జరిగే మాతృ మరణాలు బాగా తగ్గిపోయాయని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు క్షేమకర కాన్పులు చేయడంపై శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రిలో ఎన్ని వసతులు ఉన్నా మాతృ సంరక్షణకు అవసరమైన సాంకేతి కత లేకపోతే పరిపూర్ణత రాదని చెప్పారు. మాతృ మరణాలు ఎక్కువగా కాన్పు సందర్భంలో జరు గు తున్నాయని, వాటిని నివారించేందుకు ప్రోటో కాల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామస్థాయిలో కూడా ఆరోగ్య సిబ్బందికి మాతృ ఆరోగ్య సంరక్షణకు అవసరమైన శిక్షణ, సాంకే తిక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం కంటే ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు మానవతా దృక్పథంతో, సేవాభావంతో అంది స్తున్నట్లు చెప్పారు. స్వస్తి తమ శిక్షణ సేవలు ప్రైవేట్ రంగానికి, ఆర్డిటి లాంటి స్వచ్ఛంద సం స్థలకు కూడా అందించాలన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా వైద్యాధికారి డా కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిక్షణ పొందిన వైద్యులు తమ ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, పారామెడికల్ సిబ్బందికి శిక్షణ అందించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్వస్తి సాంకేతిక నిపుణులు డా.నాగేంద్ర, ట్రైనింగ్ టీం లీడర్ డా.స్టెఫీ, జిల్లా సమన్వయకర్త విజయ్ కుమార్, ఫ్యాగ్సి సంస్థ శిక్షకులు డాక్టర్ సుచిత్ర, డాక్టర్ హర్షిత, జిల్లా మాస్ మీడియా అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కూడేరు మండలంలో చెరువులను తక్షణం హంద్రీ-నీవా నీటితో నింపాలి!

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



ఉరవకొండ మాజీ శాసనసభ్యులు వై విశ్వేశ్వర్ రెడ్డి అనంతపురం నగరంలోని మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ ను కలిసి మెమొరండం ఇవ్వ డం జరిగింది. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూడేరు మండలంలో చెరువులను తక్షణం హంద్రీ- నీవా నీటితో నింపాలి! దేశంలో అత్యల్ప వర్షపాతం, అంటే 500 మిల్లీమీటర్లు పడే జిల్లాగా అనంతపురం జిల్లా ప్రసిద్ధికెక్కితే, అదే జిల్లాలో మరింత తక్కువ వర్షం అనగా 350 మిల్లీ మీటర్లు మాత్రమే కురిసే మండలంగా ఉరవకొండ నియోజకవర్గం పరిధియందు గల కూడేరు మండలం ప్రసిద్ధికెక్కిందన్నారు. ఈ సంవత్సరం సూపర్ ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో 52 శాతం తక్కువ వర్షపాతం అంటే కేవలం 250 మిల్లీమీ టర్లు మాత్రమే జిల్లాలో కురిస్తే, ఆ దామాషా ప్రకారం కూడేరు మండలంలో కేవలం 150 మిల్లీమీ టర్లు మాత్రమే వర్షం పడింది. దీనిని బట్టి అక్కడ నీటి తీవ్రత ఎంత భయంకరంగా ఉంటుందో ఊహించ వచ్చు. కూడేరు మండల పరిధియందు గల రైతుల పరిస్థితి అగమ్య గోచరం సెప్టెంబర్ నెల వచ్చినా వర్షపు జాడలేదు. హంద్రీ-నీవా రెండవ దశ కింద ఈ మండలం ఉన్నప్పటికీ కాల్వకు లైనింగ్ చేయడం ద్వారా భూగర్భ జలాలు ఇంకిపోయి, అటు మెట్టపొలా ల్లో పంటలు లేక, ఇటు బోర్లు ఎండి పోయి, పండ్ల తోటలను ఎలా కాపాడుకోవాలో అర్థం గాక రైతులు తల పట్టుకుంటున్నారు. హార్టికల్చర్ హబ్ గా మారుతున్న ఈ మండలంలో పరిస్థితి దారు ణంగా ఉంది, కన్న బిడ్డలా పెంచుకున్న పండ్ల తోటలను కాపాడుకోవడానికి రైతులు ట్యాంక ర్లతో నీళ్లు తెప్పించుకుంటున్నారు.ఒక్కో ట్యాంక ర్‌కు ₹600 ఖర్చు చేస్తున్నారు. ఒక్కసారి కాదు, ఒక్కరోజు కాదు పంట చేతికొచ్చే వరకు ఈ ఖర్చు భరించడం రైతులకు సాధ్యం కాదు, మరో వైపు మనుషులకు, పశువులకు కూడా తాగునీటి కష్టా లు తీవ్రమైనాయి అని అన్నారు.

శ్రీశైలం ప్రాజె క్టులో ప్రతిరోజు సుమారు నాలుగు టిఎంసి లు కిందికి వదిలేస్తుంటే వాటిని ఆపలేరు, హెచ్ ఎల్ సి ఎగువ భాగం కర్ణాటక ప్రాంతంలో 90 రోజు లు ఆరుతడి పంటలు నీళ్లు ఇస్తే ఇక్కడ కనీసం చెరువులకు కూడా నీళ్లు ఇవ్వరు. జీవో నెంబర్ 3 ప్రకారం ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఇస్తున్నట్లు ముచ్చుమర్రి నుంచి కేసీ కెనాల్ ఆయకట్టుకు ఈ సంవత్సరం కూడా యధావి ధిగా నీళ్లు ఇస్తున్న కారణంగా తుంగభద్ర నది నుండి కేసీ కెనాల్ ఆయకట్టుకు ఇస్తున్న నీటిలో కనీసం 5 టీఎంసీలు అనంతపురం జిల్లాకు మళ్లించ వచ్చు. తుంగభద్ర లో నేడు 96 టిఎంసి లు నిల్వ ఉన్న కారణంగా తుంగభద్ర బోర్డు నిర్ణయించిన 16 టీఎంసీలకు మించి మరో ఐదు టీఎంసీలు రావడానికి అవకాశం ఉన్నది.ఈ జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకోదు కానీ వాటి దుష్ఫలి తాలను మాత్రం ఇక్కడిరైతులు భరిం చాలి. పంట ఎండిపోతే అది రైతు తప్పు కాదు. నీరు అందించలేని ప్రభుత్వం వైఫల్యం. కావున వెంటనే కూడేరు మండలంలో గల ముద్దలా పురం, కరుట్లపల్లి, ఇప్పేరు, అరవకూరు చెరువు లకు అలాగే బెలుగుప్ప మండలం సీర్పి చెరువుకు నీటిని విడుదల చేసి, తద్వారా భూగర్భ జలాలను పెంపు చేసిఎండిపోతున్న పండ్ల తోటలను కాపాడాలి. అలాగే ప్రజలు, పశువులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలి, లేకుంటే రైతుల మరణ మృదంగమే అని అన్నారు. ఈ కార్య క్రమంలో వైఎస్సార్ సీపీ రాయలసీమ అధికార ప్రతినిధి కె.వి.రమణ, వైఎస్ఆర్సిపి ఉరవకొండ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారవేత్తలకు స్థిర ఆదాయ మార్గాలు చూపాలి: డీపీఎం ధనుంజయ



ప్రజాభూమి, లింగాల

మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించి వారికి స్థిరమైన ఆదాయాన్ని అందించే జీవనోపాధి అవకాశాలను కల్పించడంలో విత్త సఖీలు కీలక పాత్ర పోషించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ధనుంజయ సూచించారు.పులివెందుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విత్త సఖీల శిక్షణ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి విత్త సఖీకి కేటాయించిన 50 మంది మహిళా వ్యాపారవేత్తల కు ఆన్ లైన్ లో బిజినెస్ ప్లాన్ రూపొందించి, వారి సామర్థ్యానికి అనుగుణంగా వ్యాపార అవకాశాలను గుర్తించాలన్నారు.వేముల వెలుగు డీఆర్డీఏ ఏపీఎం ఆంజనే యులు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. డీపీఆర్ లో ఆదాయ-వ్యయాలు, ఆస్తులు, బాధ్యతల వివరాలను ఆన్ లైన్ యాప్ లో నమోదు చేసి బ్యాంకులకు సమర్పించడం ద్వారా రుణ సదుపాయం పొందేలా మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.ఐటీ యాంకర్ పర్సన్ నాగేంద్ర రెడ్డి లోకోస్ యాప్ లో లాగిన్, రోల్ అసైన్ మెంట్, బిజినెస్ ప్లాన్ సమర్పణపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. బ్లాక్ మేనేజర్ వెంకటస్వామి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో దయంజీలు గంగరాజు, సుబ్బారెడ్డి, నాగార్జున, మండల సమాఖ్య ప్రతినిధులు, పులివెందుల డివిజన్ విత్త సఖీలు పాల్గొన్నారు.

## పూల పాపమ్మ జ్ఞాపకార్థం దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



దివంగత పూల పాపమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం పూల రమేష్ బాబు ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.పులివెందుల శ్రీరామహాల్ రోడ్ సుంకులమ్మ గుడి సమీపంలోని రమేష్ బాబు స్వగృహంలో నిర్వహించిన సంస్మరణ సభకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, కడియాల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై పాపమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం 30 మం ది దివ్యాంగుల కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ప్రముఖ నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి అన్నదాన కార్యక్రమా న్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గురుప్రసాద్ మాట్లాడుతూ, పూల కుటుంబం అమ్మ సేవా సమితి ద్వారా దశాబ్దాలుగా మజ్జిగ చలివేంద్రాలు, రక్తదాన అవగాహన, దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమ న్నారు.కార్యక్రమంలో వికలాంగుల నెట్వర్క్ రాష్ట్రఅధ్యక్షుడు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, పూల సాగర్ బాబు, పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి దాతల విరాళాలు

- దాతలకు ప్రత్యేక దర్శనం, తీర్థప్రసాదాల అందజేత





ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పలువురు భక్తులు విరాళాలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు. కడప వాస్తవ్యులు ఇసుకపల్లి రామిరెడ్డి రూ.1,00,116, వేంపల్లి వాస్తవ్యులు డి. నందకుమార్ రెడ్డి రూ.25,000, ఎర్రగుంట్ల వాస్తవ్యులు వై. చంద్రశేఖర్ రెడ్డి రూ.15,000, కడప జిల్లా వాస్తవ్యులు సి. సురేష్‌కుమార్ రూ.10,116, ప్రొద్దుటూరు వాస్తవ్యులు డి. విజయమ్మ రూ.10,016 చొప్పున నగదు రూపంలో విరాళాలు అందజేశారు. విరాళాలు అందజేసిన దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సి. విశ్వనాథ్, ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం



సిద్ధవటం, ప్రజాభూమి:

రీసర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సిద్ధవటం తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. మండ లంలోని మూలపల్లి గ్రామం లో మంగళవారం 4వ విడత రీసర్వేపై రైతులకు అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాల నలో 1905లో సర్వే జరిగిందని, అనంతరం సమగ్ర సర్వేలు లేకపోవడంతో భూ సమస్యలు పెరిగాయన్నారు. భూమి విస్తీర్ణంపై స్పష్టత లేకుండానే గతంలో రిజిస్ట్రేషన్లు జరగడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయన్నారు. సుమారు 120 ఏళ్ల తర్వాత భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. మూలపల్లి గ్రామం 4వ విడత రీసర్వేకు ఎంపికైందని, అక్టోబర్ నుంచి సర్వే ప్రారంభమవుతుందని చెప్పారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూములకు సంబంధించిన సమగ్ర వివరాలతో బార్‌కోడ్ కలిగిన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తామని, తద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొ న్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, మండల సర్వేయర్ జ్యోషిరాజు, వీఆర్వో గౌస్‌బాషా, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంటను నమోదు చేయించుకోవాలి



సిద్ధవటం, ప్రజాభూమి:

రైతులు సాగు చేస్తున్న ప్రతి పంటను తప్పనిసరిగా నమోదు చేయించుకుని ఫార్మర్ ఐడీ పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్‌రెడ్డి సూచించారు. మంగళవారం టక్కోలు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో ఆయన రైతులకు అవగాహన కల్పించారు. పంటల నమోదు లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉండదని తెలిపారు. రైతులందరి పంటల నమోదును పూర్తి చేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు. అనంతరం వరి పొలాలను పరిశీలించగా అక్కడక్కడ జింక్ లోపం గుర్తించినట్లు తెలిపారు. నివారణకు లీటర్ నీటికి 2 గ్రాముల చొప్పున చిలేటెడ్ జింక్‌ను కలిపి పంటపై పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభాకర్‌రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో బజాజ్ కొత్త బైకుల లాంచింగ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా బద్వేల్ నియోజక వర్గంలోని పోరుమామిళ్ల పట్టణంలో బజాజ్ షోరూమ్‌లో కొత్త బైకుల లాంచింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బజాజ్ షోరూమ్ యజమాని రవీంద్రబాబు ఆహ్వానం మేరకు రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్లోకి కొత్తగా వచ్చిన పల్సర్ 125, పల్సర్ 150, పల్సర్ యన్, పల్సర్ యన్ యస్ యస్ మోడళ్లను ఎంపీటీసీ కల్వకూరి రమణ చేతుల మీదుగా లాంచ్ చేశారు. అనంతరం షోరూమ్‌లో కేక్ కట్ చేసి, కొత్త బైకులను మార్కెట్లోకి తీసుకువచ్చిన షోరూమ్ యజమాని రవీంద్రబాబుతో పాటు సిబ్బందికి ఎంపీటీసీ రమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్త బైకులను పరిశీలించిన ఎంపీటీసీ రమణ, వాటి డిజైన్, లుక్, ఫీచర్లను అడిగి తెలుసుకున్నారు. యువతను ఆకట్టుకునే విధంగా బజాజ్ సంస్థ కొత్త మోడళ్లను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీ యమని తెలిపారు.అదే సమయంలో యువతకు ఎంపీటీసీ రమణ కీలక సూచనలు చేశారు. కొత్త బైక్ కొనుగోలు చేయాలనే ఉత్సాహం యువతలో సహజంగానే ఉంటుందని, అయితే అదే ఉత్సాహంతో వాహనాలను వేగంగా నడపకుండా రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, వాహనాన్ని నియంత్రిత వేగంతో నడపడం వంటి జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. బైక్‌పై ప్రయాణించే సమయంలో తమ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనాలు నడిపి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎంపీటీసీ కల్వకూరి రమణ సూచించారు.ఈ లాంచింగ్ కార్యక్రమంలో షోరూమ్ స్టాఫ్‌తో పాటు కల్లూరు జయరాం రెడ్డి, చెరుకూరి కేశవ, నాయబ్, కరిముల్లా మురళి, అన్వర్, కిషోర్, చిన్న, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ల ఆన్ లైన్ ప్రక్రియను పర్యవేక్షించిన కమిషనర్ తనూజ

ప్రజాభూమి, పులివెందుల

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని అన్ని స్వర్ణ వార్డు కార్యాలయాల్లో పెన్షన్ల ఆన్ లైన్ నమోదు కార్యక్రమం జరుగుతోంది.ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం.ఎస్. తనూజ పలు సచివాలయాలను సందర్శించి ఆన్ లైన్ ప్రక్రియను పర్యవేక్షించారు. పెన్షన్ కోసం వచ్చిన అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు, వినతులు స్వీకరించారు.స్వర్ణ వార్డు సిబ్బందితో మాట్లాడి ఆన్ లైన్ ప్రక్రియలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ నమోదు చేయాలని, ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా చూడాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## స్నేహిత అమృత హస్తం ఆధ్వర్యంలో ఓజోన్ డే సందర్భంగా క్విజ్ పోటీలు

ప్రజాభూమి, పులివెందుల



పర్యావరణ పరిరక్షణపై యువతలో అవగాహన పెంపొందించేందుకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఓజోన్ డే సందర్భంగా ప్రత్యేక క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు రాజు తెలిపారు.సెప్టెంబర్ 16న నిర్వహించే ఓజోన్ డే సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్, ఎల్ నినో ప్రభా వం, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ప్రజా జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంచడమే లక్ష్యమన్నారు. జేఎన్టీయూ పులివెందుల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఉద్యానవ న కళాశాల విద్యార్థులకు వేర్వేరు తేదీల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఓజోన్ పొర ప్రాముఖ్యత, వాతావరణ మార్పులు, ఎల్ నినో ప్రభావాలు, వరద నివారణ చర్యలు, భూకంపాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విపత్తుల నిర్వహణ అంశాలపై ప్రశ్నలు ఉంటాయన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేస్తామని, పర్యావరణాన్ని కాపాడుదాం.. భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందిద్దాం అనే నినాదంతో విద్యార్థులు, అధ్యాపకులు సహకరించాలని కోరారు.

## స్నేహిత అమృత హస్తం నూతన భవనానికి విరాళం



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల జగనన్న కాలనీ 100 అడుగుల రోడ్డులో నిర్మాణంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి దాతలు ముందుకు వస్తు న్నా రు. స్వర్గీయ రామిరెడ్డి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి కాంతమ్మ రూ.10 వేలు విరాళం అందజే శారు. అలాగే కదిరి పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పల్లేటి వెంకట యజ్ఞేష్ రెడ్డి రూ.5 వేలు విరాళం ఇచ్చారు. ఈ మొత్తాన్ని యజ్ఞేష్ రెడ్డి తల్లి శ్రీదేవి చేతుల మీదుగా సేవాసమితి అధ్యక్షుడు రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, నూతన భవనంలో నేత్ర సేకరణ కేంద్రం, రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు, విద్యార్థులకు ఉచిత కోచింగ్, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దాతల సహకారంతో త్వరలో భవనాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

## ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

### నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఎస్ఐ హారిక

సిద్ధవటం, ప్రజాభూమి:



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని సిద్ధవటం ఎస్ఐ హారిక కోరారు. మంగళవారం సిద్ధవటం పోలీస్‌స్టేష న్‌లో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల నేప థ్యంలో గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికా కుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో చిన్నపాటి వివాదాలు సైతం పెద్ద సమస్యలకు దారితీయకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని కోరారు. గ్రామాల్లో గొడవలు, ఘర్షణలకు తావులేకుండా పరస్పర సహకారంతో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని తెలిపారు. అదేవిధంగా మహిళలపై జరిగే నేరాల నియంత్రణ, మహిళల భద్రత, వేధింపుల నివారణ, చట్టపరమైన రక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఐ హారిక పేర్కొన్నారు. ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి పోలీసు లకు సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెన్షన్ల దరఖాస్తు సమయాన్ని పెంచాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ విజ్ఞప్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెన్షన్లపై సమయాన్ని నెల వరకు పొడిగించి లబ్ధిదా రులకు వెసులుబాటు కల్పించాలని కాం గ్రె స్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా పోరుమామిళ్లలో అయన మాగతంలో వైకాపా ప్రభుత్వం వారి హయాంలో చివరి రెండు సంవత్సరాలు ఒక కొత్త పెన్షన్ కూడా ఇవ్వకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన ఇంతవరకు ఒక్క కొత్త పెన్షన్ ధరఖాస్తు స్వీకరించకుండా ఇప్పుడు పెన్షన్ల దరఖాస్తులు స్వీకరించే దానికి ప్రకటన జారీ చేసి సమయాన్ని కేవలం 10 రోజులు మాత్రమే ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందని, "ముఖానికి చిక్కం కట్టి ఆహారం వేసిన" చందంగా కూటమి ప్రభుత్వం వ్యవహార శైలి ఉందని అన్వర్ మండిపడ్డారు. దానితోపాటు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఉన్నాయని హడావుడిగా ఈ ప్రక్రియను ప్రారంభించి చాలా తక్కువ సమయం ఇవ్వడం వృద్ధులపై, వికలాంగులపై ఏ మేరకు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన దుయ్య బట్టారు. దీనితోపాటు బీసీలకు కూడా 50 సంవత్సరాలకే పెన్షన్లు ఇస్తామని చెప్పి వాటిని కూడా విస్మరించి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని ఇప్పుడు అతి తక్కువ సమయం ఇచ్చి ప్రజలను ఇంకా ఇబ్బంది పెడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన 10 రోజుల వ్యవ ధిలో మూడు రోజులు కార్యాలయాల సెలవులే ఉన్నాయని అందులో లబ్ధిదారుల కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కూడా సమర్పించాలని ప్రభుత్వం నిబంధన పెట్టడం ఈ ధ్రువీకరణ పత్రాల కోసమే దాదాపు పది నుంచి 15 రోజులు వరకు సమయం పడడం, అందులో లబ్ధిదారులంతా 60 శాతం మంది నిరక్షరాక్షలు కావడంవల్ల వారు ఆఫీసుల చుట్టూ తిరగలేక నానా పాట్లు పడే సందర్భం కూడా లేకపోలేదు ఇదే కాక ప్రభుత్వ కార్యాలయాలు కూడా పని భారం ఎక్కువై సిబ్బంది కూడా సరిగా పనిచేయలేరు కాబట్టి ఈ సమస్యలన్నింటి దృష్టిలో పెట్టుకొని నెల వరకు సమయాన్ని పొడిగించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సర్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి



### మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

సర్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 ఓటర్ లిస్టులో మ్యాపింగ్ అయి నాను నోటీసులు జారీ చేయడం విచారణకు రాకపోతే ఓట్లు తొలగిస్తామంటూ బెదిరింపులు రేషన్ లైజే ష న్ పేరుతో అడ్డగోలు పోలింగ్ బూతులు మార్పిడి ఫామ్ 8. ఓటర్ల కుటుంబాలు చెల్లాచెదురు అధి కార పార్టీకి అను కూ లంగా పోలింగు. బూతులు మార్చేస్తున్నారని ఆరోపణలు వ స్తున్నాయి. అధికార పార్టీ కనుసనల్లో యంత్రాంగం. సర్. చేస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. సర్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే. ఓటర్ల లిస్టు ప్రకటించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు జరిపించాలని. అంతవరకు ఎలక్షన్లు నిర్వహించకూడదని. గతంలో ఎన్నడు కూడా ఇటువంటి సమస్యలు తలె త్తలేదని. లేకుంటే రాష్ట్రంలో ఈసీ తీరుపై అనుమానాలు ప్రజల్లో పెరుగుతాయని నాగార్జున రెడ్డి ఆరో పించారు.

## చాగలేరు ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాదం

- రూ.2.40 లక్షల ఆస్తి నష్టం

ప్రజాభూమి, వేముల



వేముల మండలం చాగలేరు ఎస్సీ కాలనీలో మంగళవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది.కాలనీకి చెందిన చాగలేటి రవిశంకర్ కు చెందిన కిరాణా దుకాణం, వ్యవసాయ సామాగ్రి గుడిసె పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చి మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు.ఉల్లి సాగు కోసం తెచ్చుకున్న యూరియా, సతవ మూటలు, స్టార్టర్ పెట్టెలు, పీవీసీ పైపులు, కిరాణా సరుకులు, రూ.40 వేల వివో ఫోన్ తో సహా సుమారు రూ.2.40 లక్షల ఆస్తి కాలిపోయిందని బాధితుడు తెలిపాడు.ఈ ప్రమాదంలో తొమ్మిది కుక్క పిల్లలు సజీవ దహనం కావడం బాధాకరమని రవిశంకర్ కన్నీటి పర్యంత మయ్యారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్లకు దరఖాస్తుల వెల్లువ


### గ్రామ సచివాలయాల వద్ద అర్హులైన వారి బారులు.. ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

సిద్ధవటం, ప్రజాభూమి:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పించన్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించడంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. మండలంలోని 18 గ్రామ సచివాలయాల వద్ద వృద్ధులు, వితంతు వులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు తదితర అర్హులైన వారు పెద్ద సంఖ్యలో చేరుకుని పించన్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన గడువు మేరకు అర్హత కలిగిన వారు అవసరమైన ధ్రువపత్రాలతో సచివాలయాలకు చేరుకుని క్యూలైన్లలో ఓపిగ్గా వేచి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సచివాలయ సిబ్బంది పర్యవే క్షిస్తూ, అర్హులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివరాలు నమోదు చేస్తున్నారు.



పించన్ల ద్వా రా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభి స్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాన్ని కొనియాడుతున్నారు.

# ముందడుగు వేస్తేనే...

ప్లాస్టిక్‌కు దూరంగా.. పరిశుభ్రతకు చేరువగా
పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకర సమాజ నిర్మాణం
స్వచ్ఛతా ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ: స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణంతోనే స్వర్ణాంధ్ర లక్ష్యం సాకారమవుతుందని.. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో మంగళవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ప్రజలు, అధికారులు, సిబ్బందితో కలిసి నడిచారు. స్వచ్ఛతా ర్యాలీలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలి.. చెత్తను సక్రమంగా నిర్వహించాలి అంటూ సందేశాలు ఇచ్చే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్




మాట్లాడుతూ గ్రామంలో ఉత్పత్తి అయ్యే చెత్తను సక్రమంగా వేరుచేసి నిర్వహించడం ద్వారా చెత్త నుంచి సంపదను సృష్టించవచ్చని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, అక్కడ మొక్కలు నాటారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, పునర్వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు.

ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ మరింత సమర్థవంతంగా మారుతుందని చెప్పారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జ్యూట్, క్లాత్ బ్యాగులు వంటి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించి, గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.

పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన గ్రామాలను నిర్మించగలమని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిశుభ్రత నుంచి గ్రామ పరిశుభ్రత.. గ్రామ పరిశుభ్రత నుంచి ఆరోగ్యకరమైన సమాజం.. ఆరోగ్యకరమైన సమాజం నుంచి స్వర్ణాంధ్ర దిశగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, ఎంపీడీవో శకుంతుల, డీఎల్‌పీవో రాఘవన్, డిప్యూటీ ఎంపీడీవో మనోజ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వేడుకగా శ్రీ రామ షిరిడి సాయి మందిరం 18వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీరామ షిరిడి సాయి మందిరం 18వ వార్షికోత్సవ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించారు. సాయి మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్ర మాలలో భాగంగా షిరిడి సాయిబాబా వారికి అభిషేకాలు, హారతులు తదితర పూజా కార్యక్రమాలను వీనుల విందుగా నిర్వహించారు. చల్లపల్లి సిఐ కే ఈశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ పామర్తి గౌతమ్ కుమార్, చల్లపల్లి ఎస్సై దుర్గాంజనేయులు తదితరులు శ్రీ సాయిబాబా వారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు.వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని ఏర్పాటు చేసిన అన్న సమారాధనను సీఐ ఈశ్వరరావు ప్రారంభించారు.వార్షికోత్సవ కార్యక్రమాల వివరాలను కూరపాటి కోటేశ్వరరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, యడ్ల శేషు, యడ్లపల్లి రాజేశ్వరరావు ( రాజా ), కొసరాజు కోమలి, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, ఆది రాంబాబు, దివి మోహనబాబు, తుంగల బుజ్జి, గౌరం హర్షవర్ధన్, మోర్ల చిదంబరరావు, వాకా స్వామి, యన్నం నరేంద్ర లతో పాటు పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నీళ్లు ఇవ్వడం లేదు

వ్యవసాయం ఇబ్బందిగా ఉంది,
నీళ్లు ఇవ్వమని అడుగుతున్నా ఇవ్వడం లేదు



❖ అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పులిచింతల నుంచి 3 వేలు లేదా 4 వేలు క్యూసెక్కులు నీళ్లు ఇస్తే కృష్ణాడెల్టాకు ఇబ్బంది లేకుండా పోతుంది
❖ కానీ 2027 జూన్ వరకు నీళ్ళు ఇవ్వలేమని చెబుతున్నారు ❖ నీళ్ళు ఇవ్వమని అడుగుతుంటే ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ రకరకాలుగా మాట్లాడుతున్నాడు ❖ కూటమి ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మంత్రి నిమ్మల రామానాయుడు కి నీళ్ళు ఇవ్వమని లెటర్ రాయడం విడ్డూరంగా ఉంది

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ


సింహాద్రి రమేష్ బాబు అవనిగడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు సాగునీరుని పూర్తిస్థాయిలో అందించకపోవడం మరియు ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని తప్పుపట్టారు..రైతాంగానికి ఇబ్బందులు లేకుండా ఆఖరి బొట్టు వరకు నీళ్ళు ఇచ్చి గత వైసీపీ ప్రభుత్వం ఆదుకుంది..29 టిఎంసిలు నీళ్లు ఉండగా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారు.రైతులకు నీళ్లు అవసరమని అడుగుతుంటే ఏవేవో కబుర్లు చెబుతున్నారు.చంద్ర బాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన నీటి కొరత ఏర్పడుతుందిఉన్న నీటిని సక్రమంగా వినియోగించుకోకుండా ఆఖరికి సముద్రంలోకి వదిలే పరిస్థితులకు సిద్ధమవుతున్నారు..రైతులకు సరిపడా నీళ్లు ఇవ్వకుండా కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు.

వ్యవసా యాన్ని నష్టపరిచే విధంగా కూటమి ప్రభుత్వం నడుస్తుంది వ్యవసాయానికి నీళ్లు ఇచ్చి కూట మి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యు లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ సింహాద్రి రమేష్ బా బు ఈ సమావేశంలో అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ (లచ్చి),వైసీపీ కృష్ణా జిల్లా పంచా యతీ రాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు,అవనిగడ్డ మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,ఎంపీటీసీ తోట గణేష్,వైసీపీ రైతు విభాగం కృష్ణా జిల్లా కార్యదర్శి సామర్ల రాముడు,కోడూరు మండల వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ వంకాయల రామకృష్ణ,వైసీపీ మాచ వరం గ్రామ యూత్ కన్వీనర్ ముత్తిరెడ్డి శివ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గరికిపాటి కృష్ణారావు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాల సేకరణ
జనసేన పార్టీ పార్లమెంట్ సహాయ బృందం సభ్యుడు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, పులివెందుల




స్థానిక పట్టణంలోని జనసేన గ్యారేజ్‌లో స్థానిక ఎన్నికల కోఆర్డినేటర్ జనసేన పార్టీ కడప పార్లమెంట్ సహాయ బృందం సభ్యుడు దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులతో చర్చించారు. ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేయనున్న అభ్యర్థుల వివరాలను సేకరించినట్లు దాసరి రవిశంకర్ తెలిపారు.

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను గుర్తించి, వారితో సమన్వయంతో ముందుకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు జగదీష్, భరత్ రెడ్డి, ఉమర్, ప్రసాద్, బాబావల్లి, హితేష్, ఫరూక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## యువతను వ్యసనాలకు దూరం చేసి సన్మార్గంలో నడిపించాలి

సి వై ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా గుణిపూడి రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా వంశీ కిరణ్

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు కౌన్సిలింగ్ నిర్వహించి, చెడు వ్యసనాలకు లోనవుతున్న వారిని సన్మా ర్గంలో నడిపించాలనే ఉద్దేశంతో సి వై ఎఫ్ ఇంటర్నేషనల్ సంస్థ పనిచేస్తుందని సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు రెవ. బి. హెచ్. వి . మూర్తి రాజు తెలిపారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని సురేష్ లైవ్ వీడియోస్ కార్యాలయంలో నిర్వహించిన సి వై ఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గుణిపూడి రవీంద్రబాబును తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, సూడదాసి వంశీ కిరణ్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు.ఈ సందర్భంగా మూర్తి రాజు మాట్లాడుతూ యువత కుటుంబానికి, దేశానికి వెన్నెముక లాంటి వారని, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటిస్తూ యువత సమస్యలను తెలుసుకుని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని నూతన జిల్లా కార్యవర్గానికి పిలుపునిచ్చారు.అనంతరం నూతన జిల్లా కార్య వర్గం ఆధ్వర్యంలో ఇటీవల శ్రీలంకలో 7వ ప్రెసిడెంట్ చేతుల మీదుగా గ్లోబల్ బ్రాండ్ అవార్డు అందు కున్న సి వై ఎఫ్ డైరెక్టర్ మూర్తి రాజు ను ఘనంగా సన్మానించారు.జాతీయ జిల్లా కార్యదర్శి జాన్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాసా సన్నీ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సునీల్, నాని బాబు, పారిశ్రామికవేత్తలు సురేష్, మాచా బుజ్జిబాబు, ఉషారాణి, బ్రదర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## దర్యాప్తు ముమ్మరం.. నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు


ఏ ఎస్ పి మహంతి కిషోర్ కుమార్.
సిఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బంధాలు ఏర్పాటు

ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు



గొల్లపాలెం గ్రామంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏటీఎం లో జరిగిన చోరీ కేసులో పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ఇందులో బాగంగా మంగళవారం కాకినాడ జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహంతి కిషోర్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని చోరి జరిగిన విధి విదానాలు పరిశీలించి తగిన సలహాలు, సూచనలు చేసారు. అలాగే బ్యాంకు ఇన్చార్జి గొల్లపల్లి పకీర్రావు ని కిషోర్ కుమార్ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో కాకినాడ రూరల్ సిఐ చైతన్య క్రిష్ణ ఆధ్వర్యంలో 4 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు ముమ్మరం చేస్తు న్నట్లు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా కాకినాడ- కోటిపల్లి ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఏటీఎం పగలగొట్టి నాలుగు లక్షల 35 వేల 500 రూపా యలు గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన విషయం పాఠకులకు తెలిసిందే.

ఈవిచారణ కార్యక్రమంలో గొల్లపాలెం, కోరంగి, కరప, తిమ్మాపురం, ఎస్సైలు ఆర్ వి ఎన్ మూర్తి, సత్యనారాయణ రెడ్డి, సునీత, గణేష్, క్రైమ్ ఎస్సై త్రినాధ్ తదితరులు ఉన్నారు.



## గత పదమూడు సంవత్సరాల నుంచి ప్రమాదకరంగా ఉన్న సమస్యకు పరిష్కారం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ



విజయవాడ పశ్చిమనియోజకవర్గంలో 53వ డివిజన్ పరిధిలో కాటుపల్లి వారి వీధిలో గత పదమూడు సంవత్సరాల నుంచి ప్రమాదకర స్థితిలో ఇంటిపై వాలి ఉన్నటువంటి కరెంట్ స్తంభం విషయం శాసనసభ్యులు సుజనాచౌదరి దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి విజయవాడ టౌన్ ఈఈ కొండల రావు మాట్లాడి ఉచితంగా స్తంభం మార్పు చెయ్యడం జరిగింది. దశాబ్ద కాలంగా స్థానిక ప్రజల ఇబ్బందిని శాసనసభ్యులు సుజనాచౌదరి దృష్టికి తీసుకెళ్ళిన తక్షణం సమస్య పరిష్కారానికి కృషి చేసిన శాసనసభ్యులు సుజనాచౌదరి. కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్.టౌన్ ఈఈ కొండలరావు కొత్తపేట ఏఈ ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని బిజెపి యువ నాయకులు పోతిన అవినాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతిన అచ్యుతరావు, 47వ డివిజన్ తెలుగుదేశం నాయకులు నాగోతి రామారావు, పోతినేడి లోకేష్, 53వ డివిజన్ జనసేన అధ్యక్షులు పులిచేరి రమేష్, సుజనా మిత్ర పొట్నూరి పూర్ణిమ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ లో జాతీయ స్థాయిలో ఏలూరు నగరపాలక సంస్థ కు గుర్తింపు

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు

జిల్లా. వాయు కాలుష్య నియంత్రణలో ఏలూరు నగరం జాతీయ స్థాయి గుర్తింపును పొందింది. ఏలూరు నగరంలో వాయు కాలుష్యం 69 యూజీ/ ఎం 3 నుండి 61 యూజీ/ ఎం 3 తగ్గింపునకు అధికారులు చేసిన కృషి సత్ఫలితాలను ఇచ్చింది. నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 2025-26 సంవత్సరానికిగాను నిర్వహించిన "స్వచ్ఛ వాయు సర్వేక్షణ్" లో ఏలూరు నగరం అద్భుత ఫలితం సాధించింది. వాయు కాలుష్యాన్ని నియంత్రించడంలో ఏలూరు నగరపాలక సంస్థ అధికారులు చేసిన కృషికి జాతీయస్థాయి గుర్తింపు లభించింది. వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు ఏలూరు నగరంలో ఎండ్-టు-ఎండ్ పేవింగ్ రోడ్లు ఏర్పాటు, ఫౌంటెన్లు & పార్కుల అభివృద్ధి, సమీకృత ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ ( ఎంసీఏ పి నిధులు), ఘన వ్యర్థాల నిర్వహణ & సి & డి వేస్ట్ మేనేజ్‌మెంట్, పెద్దఎత్తున మొక్కల పెంపకం, వంట చెరుకు వినియోగం స్థానంల ఎల్పిజి ప్రోత్సాహం, వంటి చర్యలతో నగరంలో వాయుకాలుష్యం నియంత్రించగలిగారు. చేసేపనిపట్ల చిత్తశుద్ధి, అంకితభావం ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించగలం అని ఏలూరు నగరపాలక సంస్థ అధికారులు నిరూపించారు. అధికారులు చేపట్టిన చర్యలతో దేశవ్యాప్తంగా కేటగిరీ-3 (3 లక్షల కంటే తక్కువ జనాభా) విభాగంలో 4వ ర్యాంక్ సాధించి గతంలో ఉన్న 31 వ ర్యాంకు నుండి 4వ ర్యాంకు చేరుకుంది. "స్వచ్ఛ వాయు సర్వేక్షణ్" లో ఏలూరు నగరం కేటగిరి-3 లో జాతీయస్థాయిలో 4వ ర్యాంకు సాదించడంపట్ల అందుకు కృషిచేసిన అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఏలూరు నగరాన్ని మరింత సంపూర్ణ పారిశుధ్య నగరంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

## వి ఎస్ వి ఆర్ ఎం పాఠశాల లో అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం

ప్రజా భూమి ప్రతి నిధి పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ లో రూరల్ లయన్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రూరల్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కే అజయ్ కుమార్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 8వ తేదీన అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. యునెస్కో 1966లో ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. "అక్షరాస్యతే అభివృద్ధికి పునాది" అనే లక్ష్యంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాము.అక్షరాస్యత లేకపోతే ఏ దేశమూ అభివృద్ధి చెందదు. ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం నేర్చుకోవాలి. ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వెనుకబడిన వర్గాల వారికి విద్య అందేలా చూడటం మనందరి బాధ్యత.ఈ సందర్భంగా మా పాఠశాల పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పలకలు. స్లేట్ పెన్సిల్స్ . పెన్నులు పెన్సిల్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుకు ఇచ్చి ఉన్నారు. అలాగే వడలవాని పేట మున్సిపల్ ప్రైమరీ స్కూల్ విద్యా సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో కారుమూరి రామలింగేశ్వరరావు. డాక్టర్ సంగినీడి వెంకట రంగారావు శ్రీధర్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని నందిని కి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. మధుసూదన్ రెడ్డి. జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 13

బుధవారం 9 సెప్టెంబరు 2026


## ప్రశాంతత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరపాలి

**డీఎస్పీ నరసింహమూర్తి**

**ప్రజా భూమి ప్రతినిధి-తొట్టంబేడు**

డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో తొట్టంబేడు మండల పరిధిలో వినాయక చవితి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులతో తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంతోషంగా నిర్వహించేందుకు నిర్వాహకులు మరియు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పోలీసుల సూచనలు మరియు నిబంధనలను పాటిస్తూ ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**సమావేశంలో ముఖ్యంగా క్రింది అంశాలపై అవగాహన కల్పించారు:**

1. మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలి. 2. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగను నిర్వహించాలి. 3. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

4. ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి. 5. వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి. 6. విగ్రహాల నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలు మరియు భద్రతా నిబంధనలు పాటించాలి. 7. మతసామరస్యాన్ని కాపాడుతూ పండుగను సోదరభావంతో నిర్వహించాలి. 8. మద్యం, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. 9. డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగం నిషేధించబడినందున వాటిని ఉపయోగించకూడదు. 10. జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. 11. చిన్నపాటి ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. 12. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. 13. పోలీస్ శాఖ సూచించిన సమయాలు, నిబంధనలు మరియు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి. వినాయక చవితి పండుగను శాంతియుతంగా, సురక్షితంగా మరియు సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని డీఎస్పీ సార్ సూచించారు.



## శ్రీవారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం






**ప్రజా భూమి ప్రతినిధి-తిరుమల**

తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది ఆలయ శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 15 నుండి 23వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు, ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆగమానుసారంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ప్రసాదాల పోటు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పుతోపాటు పూజాసామగ్రిని శుద్ధి చేసినట్టు తెలిపారు. కాగా, ఆలయంలో ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు శుద్ధి కార్యక్రమా న్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పివేశారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలి గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం స్వామి వారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో పలువురు బోర్డు సభ్యులు, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో భాస్కర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## హర్యానా మాదిరిగా పాత్రికేయులకు ఏపీలో వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలి

- **ఎమ్మెల్సీలకు ఇచ్చినట్లే ఐదేళ్లు సేవలందించిన పాత్రికేయులకు పింఛన్లు మంజూరు చేయాలి**
- **పలువురు పాత్రికేయుల డిమాండ్**

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**


హర్యానా, తమిళనాడు తదితర పొరుగు రాష్ట్రాల్లో నెలకు రూ.15000 చొప్పున పింఛన్ ఇస్తున్న మాదిరిగా ఏపీ లోని 60 ఏళ్లు దాటిన రిటైర్డ్ పాత్రికేయులు అందరికీ కూడా పింఛన్ సౌకర్యం కల్పించాలని జిల్లాకు చెందిన పలువురు సీనియర్ పాత్రికేయులు డిమాండ్ చేస్తున్నారు. తమిళనాడులో అయితే నెలవారీ పింఛన్ రూ.15 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా రిటైర్డ్ జర్నలిస్టులకు వారు మరణించినప్పుడు వారి కుటుంబాలు రోడ్డున పడకుండా రూ. 10 లక్షలు డెత్ బెనిఫిట్స్ గా ఇస్తూ, మళ్ళీ జర్నలిస్టులకు ఇచ్చే పింఛన్లు లో సగం పింఛన్ సౌకర్యం కూడా భార్యకు ఇస్తున్నారని తెలిపారు. పాత్రికేయులు తమ జీవితాంతం పాత్రికేయ వృత్తి ద్వారా ప్రజలకే సేవలందిస్తూ రిటైర్ అయిన తర్వాత చేతిలో చిల్లిగవ్వలేక, పింఛన్ సౌకర్యం లేక షుగర్,బిపి గుండె జబ్బులు తో బాధపడుతూ దుర్భర జీవితం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరైతే ప్రమాదకర వ్యాధులతో మృతి చెందడం జరుగుతుందని అంటున్నారు. ఆ వయసులో ఇల్లు నిర్మించుకోవడానికి, పిల్లల పెళ్లిళ్లు చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేక ఈ వృత్తిని, యూనియన్పెద్దలనునమ్ముకున్నందుకు చేసుకున్న పాపంగా మానసిక వేదన అనుభవిస్తూ జీవితం వెలగకుతున్నారని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఐదేళ్ల నామినేటెడ్ ఎమ్మెల్సీలకు దక్కే గౌరవం దక్కట్లేదని ఆవేదన:**

అధికార పార్టీలు తమ పార్టీ వ్యక్తులను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసుకుని రెండు లక్షల రూపాయలు పైబడి ఐదేళ్లపాటు ప్రభుత్వం సొమ్ము అనగా ప్రజాధనం ను జీతభత్యాలుగా ఇచ్చి ఐదు సంవత్సరాల అనంతరం నెలకు రూ. 50 వేలకు పైబడి పింఛన్ సౌకర్యం కల్పిస్తున్నారని అది 60 సంవత్సరాల వయసు నిబంధన లేకుండానే పింఛన్ ఇవ్వడం జరుగుతోందని అలాంటిది పాత్రికేయులు ఐదేళ్ల నుంచి నుండి 20 సంవత్సరాలు పైబడి పాత్రికే వృత్తి ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్న పింఛన్ సౌకర్యం లేకపోవడం దురదృష్టకరమని పలువురు పాత్రికేయులు విమర్శిస్తున్నారు.

**ఐదేళ్లు సేవలందించిన పాత్రికేయులకు రూ. 10 వేలు పింఛన్ ఇవ్వాలి**

పాత్రికేయులకు కనీసం ఎమ్మెల్సీలు మాదిరిగా ఐదు సంవత్సరాలు సేవలందించిన 60 ఏళ్లు దాటిన పాత్రికేయులకు రూ. 10000/- నెలకు పింఛన్ గా ఇవ్వాలని, 10



సంవత్సరాలు పాటు సేవలందించిన వారికి నెల కు రూ.15000/- అదేవిధంగా 15 సంవత్సరాలు ఆపైన సేవలందించిన పాత్రికేయులకు నెలకు రూ. 20,000/- అలాగే 20 సంవత్సరాలు, ఆపైన సేవలందించిన సీనియర్ పాత్రికేయులకు నెలకు రూ. 25000/- చొప్పున పింఛన్గా అందించాలని సీనియర్ మరియు రిటైర్డ్ జర్నలిస్టులు ఏపీ రాష్ట్ర కూటమి ప్రభుత్వంను కోరుతున్నారు.

**పింఛన్ కోసం నోరుమెదపని పెద్దలు దిగిపోవాలి**

: హర్యానా, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల్లో అక్కడ యూనియన్ పెద్దలు నిస్వార్థంగా అక్కడ జర్నలిస్టులకు పింఛన్లు, డెత్ బెనిఫిట్ లు అందిస్తున్నారు.. ఈ తరుణంలో ఏపీలో మాత్రం కొందరు యూనియన్ పెద్దలు జర్నలిస్టుల సంఘాలను ఆయా సంఘ పెద్దలమని చెప్పి తమ స్వప్రయోజనాల కోసంవినియోగించుకుంటున్నారని ఆరోపణలు సీనియర్ మరియు రిటైర్డ్ జర్నలిస్టుల నుంచి వినిపిస్తున్నాయి. పొరుగు రాష్ట్రాల్లో పాత్రికేయుల పింఛన్ ఇప్పిస్తూ రాజమార్గం చూపించినప్పటికీ ఏపీలో సీఎం చంద్రబాబుకు అయినా లేదంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కైనా, లేదంటే మంత్రి లోకేష్ దృష్టికైనా ఈ విషయం తీసుకెళ్లడానికి కూడా నామ్మోసీ ఫీల్ అయితే గౌరవంగా దిగిపోవాలని కోరుతున్నారు. అంతేగాని యూనియన్ను అడ్డం పెట్టుకొని స్వార్థం గా సొంత లాభం పొందే వారు రిటైర్డ్ జర్నలిస్టులు, వారి కుటుంబాల ఉసురు పోసుకో వద్దని కోరుతున్నారు. ఛైర్మన్ పదవులు అనుభవించేవారు కూడా జర్నలిస్టుల కారణంగా వారి పేరుపై ఛైర్మన్ పదవి పొంది,అనుభవించి జర్నలిస్టుల పింఛన్ విషయం ఏమాత్రం ప్రస్తావించకుండా అధికార పార్టీకి కొమ్ముకాస్తూ కాలం గడిపేసి దిగిపోతున్నారని మరికొందరు విమర్శిస్తున్నారు. రిటైర్ అయిపోయిన తర్వాత జర్నలిస్టులకు కనీసం పింఛన్లు కూడా ఇప్పించలేని యూనియన్లు గాని, ప్రెస్ అకాడమీ గానీ ఉంచడం కంటే రద్దు చేయడం మంచిది అని మరికొందరు వ్యాఖ్యానించడం విశేషం. కావున ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన విశ్రాంత జర్నలిస్టుల పింఛన్ ను, డెత్ బెనిఫిట్స్ సౌకర్యం ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఏపీ రాష్ట్రంలో కూడా ఇప్పించడానికి కూటమి ప్రభుత్వాన్ని కలిసి యూనియన్ పెద్దలు కృషి చేయాలని, లేదంటే స్వచ్ఛందంగా దిగిపోయి ఇలా కృషి చేయడానికి ముందుకు వచ్చేవారికి అప్పగించాలని కోరుతున్నారు.

## టీకాలతో ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షణ



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి, ఈదర, సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, డాక్టర్ జ్ఞాన సందీప్, డాక్టర్ నరేంద్ర కృష్ణ, డాక్టర్ మంజుల దేవి ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. బిడ్డలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించడం ద్వారా ఎనిమిది ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తప్పనిసరిగా పాటించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఆశా కార్యకర్త ప్రతిరోజూ స్మార్ట్‌ఫోన్‌లోని ఈ-ఆశా యాప్‌లో లాగిన్ అయి అందించిన సేవల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, అర్హులైన దంపతులు, ఐఎఫ్ఏ సిరప్, విటమిన్-ఎకు సంబంధించిన వివరాలను ప్రతిరోజూ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే హెచ్‌బీఎన్‌సీ, హెచ్‌బీవైసీ కిట్లను వెంట తీసుకుని ప్రతిరోజూ గృహ సందర్శనలు నిర్వహించి, తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కె. నరేంద్ర కృష్ణ, డాక్టర్ కె. జ్ఞాన సందీప్‌తో పాటు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## బస్టాండ్‌కు బస్సులు రాక ప్రయాణికుల అవస్థలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



నూజివీడు నుంచి సెక్రటేరియట్‌కు వెళ్లే బస్సులతో పాటు ఎర్రగొండపాలెం, శ్రీశైలం, తిరుపతి తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సులు తిరుగు ప్రయాణంలో ఆగిరిపల్లి బస్టాండ్ లోకి రాకుండా హౌస్‌కట్స్ మీదుగా వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సెక్రటేరియట్ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలకు ఎంతో ఉపయోగక రంగా ఉన్న నూజివీడు-సెక్రటేరియట్ బస్సు బస్టాండ్‌లోకి రాకపోవడంపై ప్రయాణికులు ప్రశ్నిస్తే సమయం సరిపోవడం లేదని, ట్రాఫిక్ కారణంగా ఆలస్యం అవుతోందని బస్సు సిబ్బంది చెబుతున్నారని వారు వాపోతున్నారు. బస్టాండ్‌కు వచ్చే బస్సులు సైతం లోపలికి రాకుండా ప్రధాన రహదారిపైనే నిలిపివేయడంతో ప్రయాణికులు బస్సులు ఎక్కే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ప్రమాదకర పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం నేపథ్యంలో బస్సుల్లో రద్దీ పెరిగి నిలబడేందుకు కూడా ఇబ్బందికరంగా మారిన పరిస్థితుల్లో, ఆగిరిపల్లి స్టాప్ ఉన్న బస్సులు బస్టాండ్‌కు రాకపో వడంతో ప్రయాణికుల అవస్థలు మరింత పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆగిరిపల్లి స్టాప్ ఉన్న ప్రతి బస్సు తప్పనిసరిగా బస్టాండ్‌లోకి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లేలా చర్యలు తీసు కోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై ఏలూరు జిల్లా డిప్యూటీ రవాణా అధికారి శబ్బంను సంప్రదించగా ఆగిరిపల్లి స్టాప్ ఉన్న ప్రతి బస్సు బస్టాండ్ కి వచ్చి వెళ్లేలా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

## వీల్‌చైర్ అందజేసిన మంత్రి పార్థసారథి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామానికి చెందిన పుసునూరు కృష్ణకు మంత్రి కొలుసు పార్థసారథి తన సొంత నిధులతో వీల్‌చైర్ అందజేశారు. కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతూ నడవలేని పరిస్థితిలో ఉన్న కృష్ణ వీల్‌చైర్ అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి వీల్‌చైర్‌ను సమకూర్చి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ కుటుంబ సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పామర్తి నరసింహారావు, మాదల సత్యకుమార్, ఉలాస నాగరాజు, సీతయ్య, గునిశెట్టి సత్యనారాయణ, సయ్యద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ లేదు...ఇప్పుడు మెగా డీఎస్సీ పై వైసిపి లెక్చర్

**బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్**

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, డీఎస్సీ నిర్వహణపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు అమరావతి నుండి పాత్రికేయులకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా 16,400 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ నారా లోకేష్ బాబు బ్రాండ్ అని, ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ప్రతిభకు పెద్దపీట వేశామని బొజ్జల సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాతో పాటు అన్ని కేటగిరీల్లోనూ అర్హత, ప్రతిభ ఆధారంగానే పోస్టులు భర్తీ చేశామని చెప్పారు. ఎక్కడా అక్రమాలకు అవకాశం లేకపోవడంతో వైసీపీ నేతలు స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయంటూ దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

**ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టూ భర్తీ చేయలేదు**

2019కు ముందు రాష్ట్రంలో 23 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పిన జగన్ రెడ్డి.. తన ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టును కూడా ఎందుకు భర్తీ చేయలేదని బొజ్జల సుధీర్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే 16,400 పోస్టులు భర్తీ చేసిందని, డిసెంబర్‌లో మరో డీఎస్సీ, వచ్చే ఏడాది మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులను తాను తన స్వగృహంలో వ్యక్తిగతంగా కలిసి అభినందించానని, వైసీపీని అభిమానించే కుటుంబాలకు చెందిన వారికి కూడా మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు వచ్చాయని చెప్పారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై వైసీపీ నేతలు అనవసర ఆరోపణలు చేయడం వల్ల వారు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని అన్నారు.

**గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై విమర్శలు**

వైసీపీ హయాంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణ ఎంత వివాదాస్పదంగా మారిందో ప్రజలందరికీ తెలుసని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఆర్డీఓ, డీఎస్పీ వంటి కీలక పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసే పరీక్షల



జవాబు పత్రాల మూల్యాంకనంపై అప్పట్లో తీవ్ర ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. ఓఎంఆర్ షీట్లపై వైట్నర్ ఉపయోగించిన అంశంపై కూడా విచారణ జరిగిందని, ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీపై వైసీపీ నేతలు మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. డీఎస్సీ ప్రక్రియపై విద్యాశాఖ కమిషనర్, శాప్ ఛైర్మన్ ఆధారాలతో సమాధానం ఇచ్చినా వైసీపీ నేతలు రాజకీయ ఆరోపణలు కొనసాగిస్తున్నారని అన్నారు.

**స్కాముల్లో జగన్ రెడ్డి టీమే నేషనల్ ఫస్ట్**

స్కాముల్లో పోటీ పెడితే జగన్ రెడ్డి బృందమే దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందని బొజ్జల సుధీర్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ రెడ్డితో పాటు ఆయనకు అండగా ఉన్న నాయకులు కూడా జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలుస్తారని ఎద్దేవా చేశారు. టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఒక బ్రాండ్‌గా నిలిచాయని, ఇప్పటి వరకు 14 డీఎస్సీలు నిర్వహించి 1,96,610 మందికి ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు.

**ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తవుతుండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగ, ఉపాధి రంగాలతో పాటు ఇరిగేషన్, వ్యవసాయ రంగాలు కూడా గాడిలో పడుతున్నాయని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు ఒక్కొక్కటిగా పూర్తవుతూ ప్రజలకు నీరు అందుతున్న పరిస్థితిని చూసి వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 ద్వారా నల్లమలసాగర్‌కు కృష్ణా జలాలు చేరుతున్నాయని, పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టును టీడీపీ ప్రభుత్వం చేపట్టినప్పుడు వైసీపీ నేతలు విమర్శలు చేశారని, నేడు అదే ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు చేరుతున్నాయని పేర్కొన్నారు. అమరావతి రాజధాని, క్వాంటమ్ వ్యాలీ, విశాఖ డేటా సెంటర్, పోలవరం వంటి ప్రాజెక్టులు ముందుకు సాగుతుండటం వైసీపీ నేతలకు కంటగింపుగా మారిందని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు.

**చంద్రబాబు పాలనకు, గత పాలనకు తేడా**

గత ఐదేళ్లలో జగన్ రెడ్డి నియంతృత్వ ధోరణితో పాలన సాగించారని బొజ్జల సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలకు కూడా ముఖ్యమంత్రిని కలిసే అవకాశం ఉండేది కాదని విమర్శించారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు నిత్యం సమావేశాలు, సమీక్షలతో బిజీగా ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు అవసరమైనప్పుడు ఆయనను కలిసే అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్న సమయంలో వాటిని అడ్డుకునేందుకు వైసీపీ నేతలు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు మంచి జరగాలని కోరుకునే బదులు ప్రభుత్వం విఫలం కావాలని కోరుకోవడం దురదృష్టకరమన్నారు.

**టీచర్ పోస్టుల భర్తీ, ఇరిగేషన్ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు**

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన వైసీపీ.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 16,400 కుటుంబాల మనోభావాలను దెబ్బతీసేలా వైసీపీ నేతలు మాట్లాడటం బాధాకరమన్నారు. కష్టపడి చదివి మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన యువతను అభినందించాల్సింది పోయి వారిపై అనుమానాలు రేకెత్తించడం సరికాదని బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు.